# సమాచార యోగి
మాసపత్రిక

# SAMACHARA YOGI
Telugu Monthly

https://www.samacharayogi.in

సంపుటి : 3 సంచిక : 1 జనవరి : 2026 వెల : రూ.25/-

Volume:3 Issue : 1 January : 2026 Cost : Rs. 25/-

ఎడిటర్ :
డా॥ పోలోజు కృష్ణమాచారి

సబ్ఎడిటర్ : విష్ణుమూర్తి

స్టాఫ్ రిపోర్టర్స్ :
ఇ. కిరణ్ కుమార్
పి. సుధీర్ కుమార్

డి.టి.పి. : అప్పం శ్రీనివాస్



అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ :

H.No. 6-3-1373, B-1373
NGO's Colony, Vanasthalipuram
Hyderabad - 500070
Cell : 9390222472



Edited,Printed, Published and Owned by:
**POLOJU KRISHNAMACHARY,**
Printed At : MANI RAGHAVA PRINTERS,
#A-20, VAMBAY COLONY,
HYDERGUDA, RAJENDRAGANAR,
RANGAREDDY TELANGANA,
PUBLISHED FROM: B-1373, NGOS
COLONY, VANASTHALIPURAM,
HAYATH NAGAR MAN DAL,
DISTRICT, RANGA REDDY
TELANGANA - 500070.
EDITOR : **POLOJU KRISHNAMACHARY,**
Ce11:9390222472,
pkrishnamachary1979@gmail.com
RNI TEL TEL NO.2024/89286


## లోపలి పేజీలలో..




యూరియాపై ఆందోళన వద్దు యాసంగికి సరిపడా నిల్వలు ఉన్నాయి రైతులకు మంత్రి తుమ్మల భరోసా | 3





కొత్త పోలీస్ కమిషనరేట్ గా ఫ్యూచర్ సిటీ హైదరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ, సైబరాబాద్ | 8





నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి | 17





యువశక్తే మన దేశానికి బలం... దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు : ప్రధాని మోడీ | 18

## ఎడిటోరియల్

# న్యాయాన్ని మేల్కొల్పిన జన చైతన్యం

కొత్త సంవత్సరం ప్రవేశిస్తున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తున్న వాతావరణం ఏమంత ఆహ్లాదకరంగా లేదు. కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు పెరుగుతాయి కానీ ఆ జబ్బులకు, కాలుష్యానికీ ప్రత్యక్ష సంబంధం లేదని ఇటీవల ముగిసిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్ర పర్యావరణ శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ ప్రకటించారు. మరి రోజురోజుకూ క్షీణిస్తున్న వాతావరణ కాలుష్యానికి జవాబుదారీ ఎవరు? తీవ్ర చలిగాడ్పులను సైతం లెక్కచేయకుండా జంతర్ మంతర్, ఇండియాగేట్ వద్ద ప్రజలు నిరసనలు వ్యక్తం చేయడం అంతకంతకూ పెరుగుతోంది. తొలుత– పెరిగిన స్కూలు ఫీజులపై ప్రజలు నిరసన తెలిపారు. ఆ తర్వాత, శునకాలను వీధుల నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ రోడ్లకెక్కారు. పెరిగిపోతున్న కాలుష్యంపై కూడా ఆందోళనలు తీవ్రమయ్యాయి. జీతాలు, సౌకర్యాల కోసం మునిసిపల్ కార్మికులు 33 రోజుల పాటు సమ్మె చేశారు. బంగ్లాదేశ్‌లో దీప్ చంద్రదాస్ అనే హిందూ కార్మికుడిని చిత్రవధ చేసి చంపినందుకు ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ వద్ద ప్రజలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఆరావళి పర్వత ప్రాంతాల నిర్వచనాన్ని – వందమీటర్ల ఎత్తుకు కుదిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు ఢిల్లీతో సహా ఉత్తర భారతమంతటా తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. వీటన్నిటికీ మించి ‘ఉన్నావ్ అత్యాచార కేసు’లో శిక్షపడ్డ బీజేపీ నేత కుల్దీప్‌సింగ్ సెంగార్‌ను విడుదల చేసినందుకు యువతీ యువకులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. 2014 ఎన్నికలకు ముందు దేశ రాజధానిలో ఇటువంటి నిరసన వాతావరణమే కనపడేది. 2024 ఎన్నికల్లో నరేంద్రమోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే వాతావరణం కనిపిస్తోంది!

మన దేశంలో ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగాలు, న్యాయవ్యవస్థలు పనిచేస్తున్న తీరును అధ్యయనం చేసేందుకు ఉన్నావ్ అత్యాచార కేసు తోడ్పడుతుంది. యూపీలోని ఉన్నావ్ జిల్లాలో మఖీ గ్రామానికి చెందిన ఒక యువతి 2017 జూన్‌లో తనపై అప్పటి ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్ సెంగార్, ఆయన అనుయాయులు సామూహిక అత్యాచారం చేశారని తొలుత స్థానిక పోలీసులకు, తర్వాత లక్నో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు అరణ్య రోదనే అయింది. పోలీసులు, అధికారులు, గూండాలు బెదిరిస్తున్నా వినకుండా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఆ అమ్మాయి ఫిర్యాదు చేసింది. సీఎం కార్యాలయం ఆ ఫిర్యాదును మళ్లీ స్థానిక అధికారులకే పంపింది. ఘటన జరిగిన ఎన్నో నెలలకు పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా, అందులో ఎమ్మెల్యే పేరు చేర్చలేదు. బాధితురాలి తండ్రిని పోలీసులు కస్టడీలో కొట్టి చంపారు. బాధితురాలు కోర్టుకు వెళుతుండగా ఆమె ప్రయాణిస్తున్న కారును ఒక ట్రక్కు ఢీ కొట్టింది. ఘటనలో బాధితురాలు ప్రాణాలతో బయటపడగా, ఆమె పిన్ని మరణించారు. క్రింది కోర్టులో, హై కోర్టులో, సుప్రీంకోర్టులో ఆ యువతి న్యాయపోరాటం చేసింది. ముఖ్యమంత్రి కార్యాలయం ముందు ఆత్మాహుతికి ప్రయత్నించింది. ప్రజల ఆందోళన ఫలితంగా ఈ కేసును సీబీఐకి నివేదించడం అనివార్యమయింది. సుప్రీంకోర్టు ఈ కేసును యూపీ నుంచి తప్పించి ఢిల్లీకి మార్చిన తర్వాతే కేసు ముందుకు కదిలింది. కుల్దీప్‌సింగ్‌కు శిక్షపడింది. జైలులో మగ్గుతున్న కుల్దీప్‌సింగ్‌ను ఆ తర్వాత కూడా ఏదోరకంగా బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఢిల్లీ హై కోర్టులో ఆయన తరఫున సీనియర్ న్యాయవాదులతో సహా 20 మంది న్యాయవాదులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే Public Servent కాదని, అందువల్ల ఆయనకు పోక్సో చట్టం వర్తించదనే కారణంతో కుల్దీప్‌సింగ్‌కు ఢిల్లీ ఉన్నత న్యాయస్థానం గతవారం బెయిల్ ఇచ్చింది.

దేశ రాజకీయాల్లో కుల్దీప్‌సింగ్ సెంగార్ లాంటి వారే అధికంగా ఆధిపత్యం చెలాయిస్తున్నారు. గ్రామప్రధాన్ నుంచి ఎదుగుతూ ఆరుసార్లకు పైగా ఎమ్మెల్యే అయిన సెంగార్‌కు సిద్ధాంతాలు అంటూ ఏమీ లేవు. తొలుత యువజన కాంగ్రెస్‌లో ఉన్నాడు. పార్టీ ఏఐసీసీ సభ్యత్వం ఇవ్వలేదన్న కోపంతో బీఎస్పీలో చేరాడు. తర్వాత ఎస్పీకి మారాడు. చివరకు బీజేపీ ఆయనను అక్కున చేర్చుకుని టికెట్ ఇచ్చింది. ఉన్నావ్‌లో మైనింగ్ మాఫియాతో పాటు అనేక అక్రమాలకు పాల్పడే సెంగార్, ఆయన బంధువులు, అనుయాయులను కాదనే ధైర్యం ఏ పార్టీకీ లేదు. ఉన్నావ్ లోక్‌సభ నుంచి ఎవరు గెలవాలన్నా సెంగార్ మద్దతు తప్పనిసరి మరి.

“నా కుటుంబాన్ని మొత్తం తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. మాకు సుప్రీంకోర్టు ఇచ్చిన భద్రతను తొలగించారు. మళ్లీ మేము వీధుల్లోకి న్యాయం కోసం రావాల్సి వచ్చింది” అని హై కోర్టు తీర్పు తర్వాత బాధితురాలి తల్లి మీడియాకు రోదిస్తూ చెప్పారు. ఆమెను, ఆమె కుమార్తెను నిరసనకారులతో పాటు పోలీసులు అక్కడి నుంచి వెళ్లగొట్టారు. బాధితురాలు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియాగాంధీకి మొరపెట్టుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాను కలుసుకునే ప్రయత్నం చేశారు. దేశ రాజధానిలో మహిళా, విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. దీనితో కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏమి ఆలోచించారో కానీ– రాత్రికి రాత్రే, సెలవుల్లో ఉన్న సుప్రీంకోర్టు తలుపును సీబీఐ తట్టింది. హై కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

**- ఎడిటర్**

# యూరియాపై ఆందోళన వద్దు

- యాసంగికి సరిపడా నిల్వలు ఉన్నాయి
- రైతులకు మంత్రి తుమ్మల భరోసా
- ఇబ్బంది లేకుండా ఎరువులు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశం
- ఫర్టిలైజర్ యాప్ అమలుపై వీడియో కాన్ఫరెన్స్



యూరియాపై ఆందోళన చెందవద్దని, యాసంగి సీజన్ కు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. యూరియా సరఫరా, ఫర్టిలైజర్ యాప్ అమలుపై సీఎస్, స్పెషల్ సీఎస్లలతో కలిసి జిల్లా కలెక్టర్లతో మంత్రి డిసెంబర్ 29న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. యూరియా పంపిణీలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వద్ద సరిపడా నిల్వలు ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. రైతుల సౌకర్యార్థం వ్యవసాయ కమిషనరేట్లో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5779 ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ యాసంగి సీజన్కు రాష్ట్రానికి కేంద్రం మొత్తం 10.40 లక్షల టన్నుల యూరియాను కేటాయించిందని తెలిపారు. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు రావాల్సిన 5.60 లక్షల టన్నుల యూరియా కు 5.70 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నాయని వివరించారు. నిరుడు ఇదే టైంకు 2.81 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఈ సీజన్లో రోజుకు సగటున 8,692 టన్నుల చొప్పున మొత్తం 3.72 లక్షల టన్నుల యూరియాను రైతులు కొనుగోలు చేశారని తెలిపారు. ఐదు జిల్లాల్లో యూరియా యాప్ విజయవంతం వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ యాప్ను ఆదిలాబాద్, మహబూబ్నగర్, జనగామ, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో ఈ నెల 20 నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ఐదు జిల్లాల్లో ఇప్పటివరకు 82,059 మంది రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకొని 2,01,789 బస్తాలను కొనుగోలు చేశారని చెప్పారు. యాప్ అమలుపై జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నా రు. యాప్ పై రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్లు తెలిపారు. యాప్ అమలులో లేని జిల్లాల్లో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మంత్రి ఆదేశించారు.

సహకార రంగంలో దేశానికి తెలంగాణ మార్గదర్శి : సహకార సంఘాలతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు సాధ్యమయ్యాయని, దేశ సహకార రంగంలో తెలంగాణ మార్గదర్శిగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రంలో రైతు రాజ్యం కొనసాగుతోందని చెప్పారు. సోమవారం నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కో-ఆపరేటివ్ కాంక్లేవ్ కి మంత్రి తుమ్మల ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు.

# నేతలు పరస్పరం దిగజారి మాట్లాడుతున్నారు

- విమర్శల్లో వాడుతున్న భాష అభ్యంతరకరం
- అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
- మేం మర్యాదపూర్వకంగా నడుచుకుంటున్నాం
- బీఆర్ఎస్ కూడా మారాలి: మంత్రి శ్రీధర్‌బాబు
- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి: హరీశ్
- ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలి
- జాబ్ క్యాలెండర్, రాజీవ్ యువశక్తిపై స్పష్టత ఇవ్వాలి.. జీరో అవర్‌లో ప్రస్తావన



హైదరాబాద్, : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా ఎమ్మెల్యేలు, పార్టీల నేతలు.. తమ ప్రత్యర్థి పార్టీల నేతలపై ఉపయోగిస్తున్న భాషపై సోమవారం శాసనసభలో వాడీవేడిగా చర్చ జరిగింది. చట్టసభలో, బయట నేతలు పరస్పరం ఏకవచనంతో సంబోధిస్తూ.. మర్యాదలేని భాషలో విమర్శలు చేసుకుంటున్నారని బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. జీరో అవర్ సందర్భంగా గౌరవ మర్యాదలు, సభా సంప్రదాయాలను ఆయన ప్రస్తావించారు. ఎవరైనా సరే ఎదుటివారిని గౌరవిస్తూ.. విమర్శలు, ప్రతివిమర్శలు చే యాలని, దిగజారుడు భాషలో మాట్లడటం సరికాదని అన్నారు. “శాసనసభకు కొత్తగా వచ్చిన సభ్యులు 57 మంది ఉన్నారు. మిమ్మల్ని చూసి మేము నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. బూతులు మాట్లాడటమే రాజకీయ లక్షణం అనుకుంటే.. అది అవలక్షణమని గుర్తించాలి. కేసీఆర్ నుంచి రేవంత్‌రెడ్డి దాకా, మంత్రులు, ఎమ్మెల్యేలు సమాజానికి మంచి సందేశాన్నివ్వాలి” అని వెంకటరమణారెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం వరల్డ్ క్లాస్ అంటున్నారని, మాటలు మాత్రం థర్డ్ క్లాస్‌లా ఉంటున్నాయని పేర్కొన్నారు. దీనిపై శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. అభ్యంతరకర భాషలో ఎవరు మాట్లాడినా త ప్పేనని, సభలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలని అన్నారు. సభ హుందాతనాన్ని కాపాడే ప్రయత్నంలో తాము చాలా మర్యాదగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. వారు (బీఆర్ఎస్) కూడా మారాలని, వారి నాయకులను సరైన దారిలో పెట్టాలని సూచించారు. దీంతో హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రె?సకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలి..**

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి కోరారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలన్నారు. టీచర్లు తాము బోధిస్తున్న సబ్జెక్టులో కాకుండా.. ఇతర సబ్జెక్టుల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణులు కావాలనే నిబంధన పెట్టారని తెలిపారు. సంబంధం లేని సబ్జెక్టుల్లో పరీక్షలు రాసి.. ఉత్తీర్ణులు కాకపోతే

ఉద్యోగాల నుంచి తీసేయాలనే నిబంధన విధించ డం సరికాదన్నారు. కాగా, బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం 90 శాతం దాకా పూర్తయిందని, మిగిలిన 10 శాతాన్ని వెంటనే పూర్తి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. లేదంటే ఇప్పటిదాకా వెచ్చించిన రూ.1600 కోట్లు వృథాగా పోతాయన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ.. తన నియోజకవర్గమంతా కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో ఉందని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే.. అటవీ శాఖ అధికారులు కట్టుకోనివ్వడం లేదని తెలిపారు. రైతులు పండించిన పంటను తరలించేందుకు సీసీ రోడ్లు వేయనివ్వడం లేదన్నారు. దీంతో అటవీ శాఖతో రోజూ కొట్లాడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. కాగా, సింగరేణిలో బొగ్గు తీసిన తర్వాత మిగిలే ఓపెన్ కాస్టులను గీత కార్మికులకు ఇవ్వాలని, వాటిలో ఈత, తాటి వనాలు పెంచుకునే అవకాశం ఇవ్వాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ కోరారు. 50 ఏళ్లు నిండిన విశ్వ బ్రాహ్మణులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.

**తిరుమలలో తెలంగాణ భవనాలు కట్టాలి..** రాష్ట్ర విభజన తర్వాత తిరుమల తిరుపతి దేవస్థానానికి తెలంగాణ నుంచి వెళ్లే భక్తులకు దర్శనం, వసతి సౌకర్యానికి ఇబ్బందులు వస్తున్నాయని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా శబరిమలలో అయ్యప్ప భక్తుల కోసం ఐదెకరాల స్థలాన్ని ఇవ్వడానికి ఆ రాష ?ట్రప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. తక్షణమే శబరిమలతోపాటు తిరుమలలో వసతి గృహం కట్టించాలని కోరారు. కాగా, భీమ్‌గల్‌లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వే ముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. బిల్లులు పెడింగ్‌లో ఉండటంతో కాంట్రాక్టర్ పని చేయడం లేదని, పెండింగ్‌లో ఉన్న 20 శాతం పనులను పూర్తిచేయాలని అన్నారు. దాంతోపాటు భీమ్‌గల్‌లో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టాలన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. యూరియా కోసం యాప్ ఏర్పాటు వద్దన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌ల కింద కాలువల్లో పూడిక తీయించాలని కోరారు. కాగా, హైదరాబాద్‌లో చెత్త సమస్య తీవ్రంగా ఉందని యాకుత్‌పుర ఎమ్మెల్యే మెరాజ్ హుస్సేన్ తెలిపారు. ఫిబ్రవరి 8 నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానున్నందున ముందుగానే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల సమస్యను పరిష్కరించాలి..** కోల్‌బెల్ట్‌లో గనులన్నీ సింగరేణికి దక్కేలా చూడాలని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. డిపెండెంట్ ఉద్యోగాలపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, మారుపేర్లతో నియమితులైన వారి సమస్యను పరిష్కరించాలని, సొంత ఇంటి కోసం సాయం అందించాలని అన్నారు. జెన్ కో నుంచి సింగరేణికి రావాల్సిన రూ.43 వేల కోట్లను ఇప్పించాలన్నారు. కాగా, ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ గా మార్చాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, చేర్యాల(జనగామ)ను రెవెన్యూ డివిజన్ చేయాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు.

**మేడిగడ్డను కూల్చినట్లే చెక్‌డ్యామ్‌ను కూల్చుతున్నారు: కౌశిక్‌రెడ్డి** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని జిలెటిన్ స్టిక్కులు పెట్టి కూల్చేశారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. మానకొండూరు నియోజకవర్గంలోని కల్వల ప్రాజెక్టును పూర్తిచేస్తే ఆరేడు వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని, నియోజకవర్గంలో రాఘవ కన్‌స్ట్రక్షన్ ్స నిర్మించిన చెక్‌డ్యామ్‌ను బాంబు పెట్టి పేల్చేశారని అన్నారు. మేడిగ్గడను బాంబు పెట్టి పేల్చివేసినట్లే.. తనుగుల చెక్‌డ్యామ్‌ను కూడా కూలగొట్టారని వ్యాఖ్యానించారు. దీనిపై అధికార పక్ష సభ్యులు నిరసన తెలపడంతో ఇరుపక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.

**జీరో అవర్ అరణ్య రోదనగా మారింది: హరీశ్‌రావు** అసెంబ్లీలో జీరో అవర్ అరణ్య రోదనగా మారుతోందని బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాతపూర్వకంగా సమాధానాలు పంపించేదని తెలిపారు. ఉద్యోగులకు ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని, పీఆర్సీ, ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని కోరారు. పదవీ విరమణ అనంతరం వారు దాచుకున్న నగదు అందక రాష్ట్రంలో 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం పాత పింఛను పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పోలీసు శాఖలో సరెండర్ లీవులు, టీఏ, డీఏలు కూడా ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో లక్ష మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ.. హరీశ్‌రావు వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. గత పాలకులు ఉద్యోగులకు 20వ తేదీ వరకు కూడా జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉండేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీన వేతనాలు ఇస్తున్నామని తెలిపారు. ఉద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలనూ అమలు చేస్తామని చెప్పారు.

**ఫాలింగ్‌లో అసెంబ్లీ పని దినాలు: హరీశ్** తెలంగాణ రైజింగ్ అంటూ బోర్డులు పెట్టుకొని గొప్పగా ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా సమస్యలు చర్చించాల్సిన అసెంబ్లీ పనిదినాల విషయంలో మాత్రం

ఫాలింగ్‌లో ఉందని హరీశ్‌రావు అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ.. రెండేళ్లలో ఆరు రోజులు మాత్రమే ప్రశ్నోత్తరాలు పెట్టారని, ఈ ఏడాది 15 రోజులు మాత్రమే సభ నడిపారని తెలిపారు. ప్రస్తుత సమావేశాలు 15 రోజులు నడపాలని స్పీకర్‌ను కోరితే.. వారం రోజులు జరుపుతామన్నారని చెప్పారు. కోర్టుల్లో కేసులు వేసి పాలమూరు ప్రాజెక్టు ద్రోహం చేసింది కాంగ్రెస్ వాళ్లేనని ఆరోపించారు.

**గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి..**

గల్ఫ్ కార్మికులు సుమారు పది లక్షల మంది ఉన్నారని, వారి కోసం వచ్చే బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. ఇప్పటికే గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని, వారికి సహాయం చేసేందుకు ప్రత్యేక సలహా మండలిని ఏర్పాటు చేశామని చెప్పారు. కాగా, మైనింగ్ పాలసీలో మార్పులు చేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోరారు. తాండూరులో మాత్రమే లభ్యమయ్యే రాళ్లకు మార్కెట్ కల్పించి.. కార్మికులకు ఉపాధి అవకాశాలు దక్కేలా చూడాలన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందించేలా 50 పడకలు, 30 పడకల ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని కోరారు. కాగా, నాలాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని బీతా ఇంద్రారెడ్డి అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సూచించారు. జాబ్ క్యాలెండర్, రాజీవ్ యువశక్తిపై స్పష్టత ఇవ్వాలని, ఉపకార వేతనాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# గవర్నర్ కు సీఎం, మంత్రులు న్యూఇయర్ విషెస్

## లోక్‌భవన్ లో ఓపెన్ హౌస్

## భారీగా తరలివచ్చిన ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు




నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శుభాకాంక్షలు తెలియ జేశారు. జనవరి 1న లోక్ భవన్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సీఎం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు బొకే అందజేసి కొత్త ఏడాది శుభాకాంక్షలు చెప్పారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ కాసేపు మాట్లాడుకున్నారు. అలాగే, మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి దంపతులు, జూపల్లి కృష్ణా రావుతో పాటు సీఎస్, డీజీపీ, సీపీలు, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ లు వివిధ శాఖల ఉన్నతాధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్లో ఓపెన్ హౌస్ నిర్వహించగా ప్రజలు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా తరలివచ్చి, గవర్నర్ కు విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు డిజిటల్ అసిస్టివ్ డివైజ్లను పంపిణీ చేశారు. వెనుకబడిన వర్గాల స్టూడెంట్ లకు స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశా రు. దివ్యాంగులకు, స్టూడెంట్స్కు స్కాలర్‌షిప్లకోసం సాయం అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (తెలంగాణ బ్రాంచ్), మన అమెరికా తెలుగు అసోసియేషన్, సంకల్ప్ ఫౌండేషన్లకు గవర్నర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. లోక భవన్ నుంచి బాసర ఆర్జీయూకేటీలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ ఎంట్రప్రెన్యువర్ షిప్ డెవలప్మెంట్ (ఐఐఈడీ) సెల్ను వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ గోవర్దన్, ఫ్యాకల్టీ, సెల్ నిర్వహకుల తో గవర్నర్ మాట్లాడారు. ఈసెల్ ఏర్పాటుకు గవర్నర్ తన సొంత నిధుల నుంచి ఫండ్స్ మంజూరు చేశారు. ఇన్నోవేటర్లు, ఎంట్రప్రెన్యూర్షో రూరల్ యువతలో టెక్నికల్ స్కిల్స్ పెంచడం కోసం ఆర్జీయూకేటీలో ఈ సెల్ను ఏర్పాటు చేసినట్లు గవర్నర్ తెలిపారు.

# దీదీ రాజకీయ స్వార్థం వల్లే బెంగాల్లో చొరబాట్లు

- **మమతా బెనర్జీపై అమిత్ షా ఆరోపణ**
- **రాష్ట్ర జనాభా స్వరూపం ప్రమాదకరంగా మారుతున్నది**
- **మేం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఇల్లీగల్ ఇమిగ్రెంట్లను ఏరిపారేస్తం**
- **సరిహద్దుల్లో అత్యంత శక్తివంతమైన 'నేషనల్ గ్రిడ్' ఏర్పాటు చేస్తం**
- **బెంగాల్ లో మహిళలకు భద్రత లేదని హోంమంత్రి కామెంట్**



రాజకీయ ప్రయోజనాల కోసం బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. దీనివల్ల రాష్ట్ర జనాభా స్వరూపం ప్రమాదకరంగా మారుతున్నదని, ఉగ్ర నెట్వర్కు విస్తరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబర్ 31న కోల్కతాలో అమిత్ షా మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓటు బ్యాంకు కోసమే మమతా బెనర్జీ అక్రమ వలసలకు మద్దతుగా నిలుస్తున్నారని విమర్శించారు. మమతా బెనర్జీ 15 ఏండ్ల పాలనలో రాష్ట్రం అవినీతి, భయం, చొరబాట్లతో నిండిపో యిందని ఆరోపించారు. సరిహద్దుల్లో ఫెన్సింగ్ వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వడంలేదని, అందుకే ఈ సమస్య ఇంకా కొనసాగుతోందని అన్నారు. అస్సాం, రాజస్తాన్ లాంటి రాష్ట్రాల్లో లేని సమస్య బెంగాల్ లోనే ఎందుకు ఉందని ప్రశ్నించారు. రాష్ట్ర భద్రతకు ఈ అంశాలు తీవ్ర ముప్పుగా పరిణమించాయని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తుకు అత్యంత కీలకమ ని వ్యాఖ్యానించారు. కేవలం దేశభక్తి గల బీజేపీ ప్రభుత్వం మాత్రమే సరిహద్దులను కాపాడి, చొరబాటు దారులను బయటకు తరిమి కొడుతుందని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తో మతువా కమ్యూనిటీకి ఎలాంటి అన్యాయం జరగ దని చెప్పారు.

**బెంగాల్లో అధికారంలోకి వస్తం..** బెంగాల్లో లో మహిళలకు భద్రత లేదని, ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్, సందేశ్‌ఖాలీ ఘటనలే దీనికి సాక్ష్యమని అమిత్ షా పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అవినీతికి మారుపేరుగా మారిందని, ఆ పార్టీ నేతల ఇళ్లలో దొరికిన నగదును లెక్కించడానికి యంత్రాలు కూడా మొరాయిస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమైందని, 7 వేలకు పైగా పరిశ్రమలు ఇక్కడి నుంచి పారిపోయాయని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు ఓడిపోయిన తర్వాత హింస, ప్రతీకార రాజకీయాలు ముగుస్తాయని అనుకున్నారని, కానీ టీఎంసీ పాలనలో 300 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు హత్యకు గుర య్యారని తెలిపారు. 3 వేల మందికి పైగా బీజేపీ కార్యకర్తలు ఇప్పటికీ వారి ఇళ్లకు తిరిగి రాలేక పోయారని, టీఎంసీ జెండాను మోస్తేనే వారిని అక్కడికి అనుమతించాలని వారిపై ఒత్తిడితెస్తు న్నారని ఆరోపించారు. ఏప్రిల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ రెండొంతుల మెజారిటీతో అధికారంలోకి వస్తుందని, ఏప్రిల్ 15 తర్వాత కొత్తప్రభుత్వం ఏర్పడుతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. చొరబాట్ల ను అడ్డుకోవడానికి సరిహద్దుల్లో అత్యంత శక్తివంతమైన 'నేషనల్ గ్రిడ్'ను ఏర్పాటు చేస్తామని, కనీసం ఒక పక్షి కూడా సరి హద్దు దాటలేనంత కట్టుదిట్టం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని చొరబాటు దారులను ఒక్కొక్కరిని గుర్తించి.. దేశం వెలుపలికి తరిమికొ డతామని హెచ్చరించారు. బెంగాల్ కోల్పోయిన వైభవాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్లాం టి మహనీయులు కలలుగన్న బెంగాలు నిర్మిస్తామని, రాష్ట్ర సంస్కృతిని, పునరుజ్జీవనాన్ని కాపాడటానికి కృషి చేస్తామని తెలిపారు.

# కొత్త పోలీస్ కమిషనరేట్ గా ఫ్యూచర్ సిటీ

## హైదరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ, సైబరాబాద్
## మెగా హైదరాబాద్ పునర్వ్యవస్థీకరణ



ఇటీవల ఓఆర్ఆర్ వరకూ మెగా హైదరాబాద్ను ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకు న్నది. రాష్ట్ర అభివృద్ధి, విజన్ 2047 లక్ష్యాలకు తగ్గట్టుగా మెగా హైదరాబాద్ను 4 పోలీస్కమి షనరేట్లు (హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజి గిరి, ఫ్యూచర్ సిటీ)గా పునర్వ్యవస్థీకరించింది.

ఇందుకు సంబంధించి నూతన పోలీస్ కమిష నర్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు డిసెంబర్ 29న ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకూ రాచకొండ సీపీగా ఉన్న జి. సుధీర్ బాబు ను కొత్తగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ నియమించారు. సైబరాబాద్ సీపీగా ఉన్న అవినాశ్ మహంతిని కొత్తగా ఏర్పాటుచేసిన మల్కాజిగిరి కమిషనరే టకు బదిలీ చేశారు. రాచకొండను పునర్ వ్యవ స్థీకరించి ఏర్పాటు చేసిన ఈ మల్కాజిగిరి కొత్తసీపీగా మహంతికి అవకాశమిచ్చారు. ఐజీపీ (ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్)గా ఉన్న ఎం. రమేశ్ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్గా నియ మించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇంతకాలం డీసీపీగా ఉన్న అక్షాంశ్యాదవ్ను బదిలీ చేసి, కమిషనరేట్ నుంచి విడదీసి ప్రత్యేక జిల్లా యూనిట్గా మార్చిన యాదాద్రిభువనగిరి జిల్లాకు ఎస్పీగా నియమించారు

హైదరాబాద్ కమిషనరేట్ : అసెంబ్లీ, సెక్రటేరియట్, బేగంపేట, శంషాబాద్ ఎయిర్ పోర్టు, బుద్వేల్ హైకోర్టులాంటి అత్యంత కీలక ప్రాంతాలు దీని పరిధిలోకి వచ్చాయి.

**సైబరాబాద్ కమిషనరేట్ :** ఐటీ కారిడార్లు అయిన గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్ రామ్ గూడ, మాదాపూర్, రాయదుర్గంతో పాటు పారిశ్రామిక ప్రాంతాలైన పఠాన్ చెరు, జీనోమ్ వ్యాలీ, ఆర్సీ పురం, అమీన్ పూర్ ప్రాంతాలు ఉంటాయి.

**మల్కాజిగిరి కమిషనరేట్:** గతంలో ఉన్న రాచకొండ కమిషనరేట్ను పునర్ వ్యవస్థీ కరించి 'మల్కాజిగిరి'గా మార్చారు. కీసర, శామీర్పేట, కుత్బుల్లాపూర్, కొంపల్లి తదితర ప్రాంతాలు దీని పరిధిలోకి వస్తాయి.

ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల కోసం కొత్తగా దీన్ని ఏర్పాటు చేశారు. చేవెళ్ల, మొయినాబాద్, శంకర్ పల్లి, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాలు దీని పరిధిలోకి వెళ్లాయి.

**భువనగిరి మినహాయింపు :** ఇప్పటి వరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న భువనగిరి జోన్ను కమిషనరే ట్ వ్యవస్థ నుంచి మినహా యించారు. దీనిని ప్రత్యేక పోలీస్ యూనిట్గా (జిల్లా) మార్చి, దానికి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) స్థాయి అధికారిని నియమించారు.

# కృత్రిమ మేధకు కేంద్రం.. హైదరాబాద్

- ఉద్యోగార్థులు వ్యూహాత్మకంగా ఏఐని అనుకరించాలి..
- 2030 నాటికి దేశంలో 2,550 జీసీసీలు..
- డిజిటల్ సేవల మార్కెట్ కేంద్రంగా భారత్'పై ఐఎల్వో నివేదిక

కృత్రిమ మేధ(ఏఐ) కార్యకలాపాల ఉత్పత్తులు, రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా నిలుస్తోందని ప్రపంచ కార్మిక సంస్థ(ఐఎల్వో) వెల్లడించింది. ఏఐతో ఎంట్రీలెవల్ ఉద్యోగాలకు కొంత ముప్పు ఉన్నప్పటికీ... దీన్ని అధిగమించేందుకు సంస్థలు, కార్మికులు, ఉద్యోగార్థులు వ్యూహాత్మకంగా ఈ టెక్నాలజీని అనుకరించాలని సూచించింది. ఉద్యోగావకాశాలను పెంచేందుకు, విదేశీ పెట్టుబడులకు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీల) ఏర్పాటుకు పారిశ్రామిక క్లస్టర్లను ప్రోత్సహించాలని పేర్కొంది. ఈ మేరకు డిజిటల్ సేవల మార్కెట్ కేంద్రంగా భారత్' అనే అంశంపై నివేదిక విడుదల చేసింది. నివేదికలోని ముఖ్యాంశాలివీ...

దేశంలో ప్రస్తుతం 1,700 జీసీసీ లుండగా.. 2030 నాటికి ఆ సంఖ్య 2,550కి పెరుగుతుంది. హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, ముంబయి నగరాలు జీసీసీలకు ప్రధాన కేంద్రాలుగా నిలుస్తాయి.దేశంలో అత్యధిక నైపుణ్యాలు కలిగిన కార్మిక బలగం, డిజిటల్ మౌలిక నదుపాయాలు, కేంద్ర, రాష్ట్రాల పెట్టుబడి రాయితీలు, ఇన్నోవేషన్లకు ప్రోత్సాహకాలతో జీసీసీలు టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్లుగా మారుతున్నాయి.



# నా రాజీనామాకు కారణం వాళ్లే !

## దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశం

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపు కేసులు, డిస్ క్వాలిఫికేషన్ పిటిషన్లు ఎదుర్కొంటున్న సమయంలో తాను కాంగ్రెస్ లోనే ఉన్నానని సెన్సేషనల్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కావాలంటే తాను రాజీనామా చేసి, ఉపఎన్నికలకు వెళ్లి భారీ మెజారిటీతో మళ్ళీ గెలుస్తానని ధీమా కూడా వ్యక్తం చేశారు. అయితే తన ఈ నిర్ణయం వెనుక గల కారణాలను దానం మీడియాతో పంచుకున్నారు. రాజీనామా చేయడానికి, అవసరమైతే ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి తనకున్న ధైర్యం పార్టీ కార్యకర్తల నుంచే వచ్చిందని అన్నారు. "రాజీనామా చేయడానికి నా ధైర్యం కార్యకర్తలే, ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా కార్యకర్తలే" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై డిస్ క్వాలిఫికేషన్ పిటిషన్లు. పెండింగ్ లో ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను రాజీనామాకు సిద్ధమని దానం నాగేందర్ ఇప్పటికే ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలో చర్చనీయాంశంగా మారాయి.



# రెండవ సారి పెరిగిన రైల్వే చార్జీలు

- రూ.600 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని అంచనా
- దూర ప్రయాణాలు చేసే వారిపైనే భారం: ఆఫీసర్లు
- నెలవారీ పాస్లు, ప్యాసింజర్ ట్రైన్ల ధరలు ఎప్పట్లాగే ఉన్నాయని వెల్లడి




దేశవ్యాప్తంగా 8 జోన్ల పరిధిలో రైల్వే శాఖ పెంచిన చార్జీలు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో డిసెంబర్ 27 నుంచి అమల్లోకి వచ్చాయి . తెలంగాణ నుంచి ముఖ్యంగా హైదరాబాద్ టు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు వంటి దూర ప్రయాణాలు చేసే రైల్వే ప్రయాణికులపై ఈ భారం పడనున్నదని, సాధారణ ప్రయాణికులపై పెరుగుదల ప్రభావం ఏమీ ఉండదని రైల్వే అధికారులు చెప్తున్నారు. జనరల్ క్లాస్లో ప్రయా ణించే వారు ముఖ్యంగా 215 కి.మీలోపు జర్నీ చేసే వారి విషయంలో మార్పు లేదని, ఆపై వెళ్లేవారికి స్వల్ప మార్పులు ఉంటాయని స్పష్టం చేశారు. 215 కి.మీ. పైబడి ప్రతి కి.మీ.పై ఒక పైసా పెంచామని, నాన్ ఏసీ, ఏసీ క్లాస్ టికెట్లపై ప్రతి కి.మీ.కు 2 పైసలు, 500కి.మీ.దాటితే కి.మీ.కు 10 రూపాయలు పెంచామని తెలిపారు. నెలవారీ పాస్లపైనే కాకుండా జిల్లాల వారీగా నడిచే ప్యాసింజర్ రైళ్లు, ఎంఎంటీఎస్ రైళ్ల చార్జీలను పెంచలేదని వివరించారు.

**ఆరు నెలల్లో ఇది రెండోసారి** : గత ఆరు నెలల్లో రైల్వే శాఖ చార్జీలను పెంచడం ఇది రెండోసారి. ఈ ఏడాది జూలైలో ఒకసారి చార్జీలను పెంచి రూ.700 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకున్న రైల్వే.. ఈసారి రూ.600 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని భావిస్తోంది. దేశవ్యాప్తంగా రైల్వే నెట్వర్క్ లన్ని విస్తరిస్తున్నామని, దీంతో పెరుగుతున్న మ్యాన్ పవర్ వల్ల రైల్వే పై భారం పడుతోందని, అందుకే చార్జీలు పెంచామని అధికారులు ప్రకటించారు.

# యజమానులకు ఆఖరి చాన్స్.. ఆ వాహనాలను తొలగిస్తాం



హైదరాబాద్ : నగరంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, బస్తీల్లో రోడ్లపై నిలిపి ఉంచిన పాడైన నిరుపయోగ, శిథిల వాహనాలను యజమానులు తొలగించాలని, లేని పక్షంలో తాము తొలగిస్తామని కమిషనర్ ఆర్వీ కర్ణన్ (Commissioner RV Karnan) తెలిపారు. డంప్‌యార్డులు, ఖాళీ ప్రదేశాల్లో ఏళ్ల తరబడి భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు (లెగసీ వేస్ట్), రోడ్లపై పడేసిన పాత సోఫాలు, పరుపులు, ఇతర వస్తువులు (బల్క్ గార్బేజ్) కూడా తొలగిస్తామని పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త, నిర్మాణ రంగ వ్యర్థాలు వేసినందుకు 2025లో 10,752 మందికి రూ.2.34 కోట్ల జరిమానా విధించామని పేర్కొన్నారు. చెత్తకు సంబంధించి పౌరులు జీహెచ్ఎంసీ కాల్ సెంటర్ నంబర్ 040- 2111 1111, వాట్సాప్ నంబర్ 81259 66586కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

# అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ప్రకటించిన కేసీఆర్




హైదరాబాద్, : తెలంగాణ అసెంబ్లీలో (Telangana Assembly) బీఆర్ఎస్ పార్టీ (ఆఖ) అధికార నాయకత్వంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గులాబీ పార్టీ అధ్యక్షుడు, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (KCR) ముఖ్య నాయకులను డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లుగా ప్రకటించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్‌గా హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను ప్రకటించారు. వీరు అసెంబ్లీలో పార్టీ ప్రతినిధుల సహకారం, సభలో పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఉప నేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించనున్నారు. శాసనమండలిలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, సభ్యులను సభలో సక్రమంగా వ్యవహరించేలా చూసుకోవడం వీరి బాధ్యతగా నిర్ణయించారు. పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. విప్ బాధ్యతలు సభలో సభ్యుల హాజరు, అధికార పార్టీ నేతల ప్రతిస్పందనలను సమీక్షించడం, పార్టీ విధానాలను అమలు చేయడం వంటి కీలక అంశాలను కవర్ చేయనున్నారు. కేసీఆర్ తన అసెంబ్లీ నాయకత్వానికి మద్దతుగా మధుసూదనాచారీని బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా కొనసాగించారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తొలి ప్రతినిధిగా మధుసూదనాచారీని కొనసాగించడం ద్వారా పార్టీ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాల అమల్లో కీలకంగా మారనుంది.

కేసీఆర్ ప్రకటన బీఆర్ఎస్‌లో సభ్యుల కృషిని ప్రోత్సహించడమే కాకుండా, అసెంబ్లీలో పార్టీ స్థిరత్వాన్ని సుస్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ మార్పుల ద్వారా సభలో సమన్వయంగా పనిచేయడం, విధానాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్, ఉప నేతలు, విప్‌లు అందరికీ మార్గదర్శకత్వం అందించడం ద్వారా బీఆర్ఎస్ తెలంగాణ అసెంబ్లీలో మరింత ప్రభావవంతంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. కేసీఆర్ ప్రకటించిన కొత్త నాయకత్వ నిర్మాణం బీఆర్ఎస్ శక్తిని మరింత పెంచుతూ, అసెంబ్లీలో పార్టీ స్థానాన్ని బలంగా వినిపించేందుకు దోహదపడనుందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. బీఆర్ఎస్‌లో సభ్యుల కోసం సమర్థమైన నేతృత్వం, విధాన అమలు, సభలో సమన్వయం వంటి అంశాలు ఈ మార్పుల ద్వారా మరింత కీలకంగా మారుతాయని గులాబీ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు.

# పంపిణీపై.. మంత్రి పొంగులేటి కీలక ప్రకటన..




తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు భరోసా పెరిగిందని... ప్రతి నియోజకవర్గానికి ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల సొంతింటి కల నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచామని వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సామాన్యుడికి నిజమైన భద్రత దొరుకుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఖమ్మం జిల్లాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడ్డ పేదలకు ఇప్పుడు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా సొంతింటి కల కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్రంలో గూడు లేని పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి మంత్రి కొన్ని ముఖ్యమైన విషయాలను వెల్లడించారు. ఇప్పటికే మొదటి విడత కింద అర్హులకు ఇళ్ల మంజూరు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. కాగా.. రాబోయే ఏప్రిల్ నెలలో ప్రతి నియోజకవర్గానికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించబోతోందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ... పేదల ఆత్మగౌరవం కోసం నిర్మించే ఇళ్ల విషయంలో వెనకడుగు వేయబోమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు చేరేలా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.కేవలం ఇళ్లు మాత్రమే కాకుండా.. పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం బహుముఖ వ్యూహంతో ముందుకు సాగుతోందని మంత్రి వివరించారు. నిరుపేదలు నాణ్యమైన ఆహారాన్ని భుజించాలనే లక్ష్యంతో రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇది కోట్లాది మంది సామాన్యులకు మేలు చేస్తోందని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# 300 వార్డులు.. 12 జోన్లు, 60 సర్కిళ్లు

## జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ ఫైనల్ నోటిఫికేషన్ రిలీజ్

## ఏర్పాటు కానున్న కొత్త జోనల్, సర్కిల్ కార్యాలయాలు




జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. తాజాగా 27 పట్టణ, స్థానిక సంస్థలను విలీనం చేసిన నేపథ్యంలో జీహెచ్ఎంసీని 300 వార్డులుగా విభజించింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు, 30 సర్కిళ్లను 60కి పెంచి పునర్వ్యవస్థీకరిం చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ జీవో విడుదల చేసింది. జీహెచ్ఎంసీ డీలిమిటే షన్కు సంబంధించి డిసెంబర్ 9న ప్రాథమిక నోటిఫికే షన్ రిలీజ్ కాగా 10 రోజుల పాటు అభ్యంతరాలు స్వీకరించారు. 6 వేలకు పైగా అభ్యంతరాలు రాగా సహేతుకమైన వాటిని పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ రిలీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. సరిహద్దుల వివరాలు అన్ని సర్కిల్, జోనల్, ప్రధాన కార్యాలయ భవనాల నోటీసు బోర్డులపై ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ వివరాలు జీహెచ్ఎంసీ వెబ్సైట్ www.ghmc.gov.in లోనూ అందు బాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సర్కిల్ ఆఫీస్లలో కొత్త జోన్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. వార్డు ఆఫీసు లలో నూతన సర్కిల్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. త్వరలోనే కొత్తగా ఏర్పాటు కానున్న జోనల్, సర్కిల్ కార్యాలయాల నుంచి పరిపాలన సాగించనున్నారు. కొత్త జోన్లుగా శంషాబాద్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్, మల్కాజ్గిరి, ఉప్పల్, గోల్కొండ ఏర్పడ్డాయి.

**జోన్లకు కమిషనర్ల నియామకం** : జీహెచ్ఎంసీని 12 జోన్లు, 60 సర్కిల్స్ విభజించిన సర్కారు ఆయా జోన్లకు కమిషనర్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. శేరిలింగం పల్లి జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్ రావు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్గా సందీప్ సుల్తానియా, చార్మినా ర్ జోనల్ కమిషనర్ గా ఎస్.శ్రీనివాస్ రెడ్డి, గోల్కొండ జోనల్ కమిషనర్ గా జి.ముకుంద్ రెడ్డి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గా ప్రియాంక అల, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా అనురాగ్ జయంతి, సికిం ద్రాబాద్ జోనల్ కమిష నర్ ఎన్.రవికిరణ్, శంషాబా ద్ జోనల్ కమిషనర్గా కె.చంద్రకళ, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ గా హేమంత్ కేశవ్ పాటిల్, మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ గా సంచిత్ గంగ్వార్, ఉప్పల్ జోనల్ కమిషనర్గా రాధిక గుప్తా నియమితులయ్యారు.

12 జోన్లు ఇవే..

మల్కాజ్ గిరి,ఉప్పల్,

ఎల్బీనగర్,శంషాబాద్, రాజేంద్రనగర్,చార్మినార్,

గోల్కొండ,ఖైరతాబాద్,

సికింద్రాబాద్,శేరిలింగంపల్లి,

కూకట్పల్లి,కుత్బుల్లాపూర్.

# వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వానిది కీలక పాత్ర

## సిజెఐ సూర్యకాంత్ మిశ్రా



ప్రస్తుత సమాజంలో వివాదాల పరిష్కారంలో మధ్యవర్తి త్వం కీలక పాత్ర పోషిస్తోందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మిశ్రా అన్నారు. 'మధ్యవర్తిత్వం' అనే అంశంపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దక్షిణ గోవాలోని ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్లో డిసెంబర్ 26న జాతీయ సదస్సు, సింపోజియం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో సిజెఐ మాట్లాడారు. వ్యాజ్యాల విచారణ అనేది మరణానంతరం చేపట్టే శవ పరీక్ష లాంటిదయితే.. మధ్యవర్తిత్వం అనేది ప్రాణాలను కాపాడే శస్త్ర చికిత్స వంటిదని ఆయన అభివర్ణించారు. న్యాయస్థానాలు విచారణకు మాత్రమే పరిమితం కాకుండా సమస్యలకు సమగ్ర పరిష్కారం చూపే విధంగా బహురూప న్యాయ పరిష్కార వేదికలు (మల్టీ డోర్ కోర్టు హౌస్) గా మారాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయని, వాటిని మధ్యవర్తిత్వం ద్వారా తగ్గించవచ్చన్నారు. ఇది చట్టం బలహీనత కాదని, అత్యున్నత పరిణామం అని అన్నారు. న్యాయం కోసం వచ్చే వ్యక్తికి వారి ఫిర్యాదు నిర్దిష్టత ఆధారంగా పరిష్కార మార్గా లుండాలన్నారు. అందుకు మధ్యవర్తిత్వం (మీడియేషన్), ఆర్బిట్రేషన్, వ్యాజ్యం అనే ద్వారాలు ఉండాలని వివరించారు. ఈ న్యాయ ప్రక్రియలన్నిటిలోనూ విజయవంతమవ్వాలంటే మధ్యవర్తికి ప్రాంతీయ భాషలతోపాటు వాటి మాండలికాలు, ఆ ప్రాంత సంస్కృతి కూడా తెలిసుండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం 39 వేల మంది మధ్యవర్తులు ఉన్నారన్నారు. కాని 2.5 లక్షల మంది అవసరమని తెలిపారు. దీనికోసం 'దేశం కోసం మధ్యవర్తిత్వం' అనే ప్రచార కార్యక్రమాన్ని ఈ ఏడాది జులైలో ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ అహ్సానుద్దీన్ అమనుల్లా, జస్టిస్ ఎన్ కోటీశ్వర సింగ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యలో సంస్కరణలు

## డిగ్రీ, పీజి కోర్సుల సిలబస్ సమీక్షించాలి: కె.కేశవరావు

హైదరాబాద్, : ఉన్నత విద్యారంగంలో సమూల మార్పులు చేపట్టాలని, ఉపాధి కల్పనే లక్ష్యంగా కోర్సులు ఉండాలని తెలంగాణ విద్యావిధానం కోసం ఏర్పాటైన కమిటీ చైర్మన్ కె.కేశవరావు సూచించారు. డిగ్రీ, పీజీతోపాటు అన్ని స్థాయిల్లో కోర్సులను సమీక్షించాలని, నైపుణ్య శిక్షణకు అధిక ప్రాధాన్యమివ్వాలని అభిప్రాయపడ్డారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. టెక్నాలజీలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలని సూచించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ.. ఈనెల 5లోపు ఉన్నత విద్యలో అన్ని కోర్సుల సిలబస్పై నివేదిక ఇవ్వాలని సమావేశంలో పాల్గొన్న అధికారులను ఆదేశించారు. అన్ని కోర్సుల్లో ఇంటర్న్షి?పను తప్పనిసరి చేయాలని, చదువులో అత్యంత ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు అదే తరగతిలో పాఠాలు బోధించే అవకాశం కల్పించాలన్నారు. ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ డిఫెన్స్, ఏరోస్పేస్ వంటి రంగాల్లో భారీ ఉపాధి అవకాశాలను యువత చేజిక్కించుకునేలా కార్యచరణ అమలు చేయనున్నామన్నారు.

# ఓటర్ల జాబితాలో ఉండాల్సింది కేవలం భారతీయులే!": సీఈసీ జ్ఞానేష్ కుమార్



ఓటర్ల జాబితాలో ఉండాల్సింది కేవలం భారత పౌరులే.. మతంతో సంబంధం లేదు, వారు భారతీయులై ఉండాలి. విదేశీయులకు మన ఓటర్ల జాబితాలో చోటు లేదు!" – ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC) జ్ఞానేష్ కుమార్. దేశంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన ఆవశ్యకతను నొక్కి చెబుతూ, త్వరలో తెలంగాణలో కూడా 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (SIR) చేపడతామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన తెలంగాణ బూత్ స్థాయి అధికారుల (BLO) సమావేశంలో పాల్గొన్న సీఈసీ జ్ఞానేష్ కుమార్, ఓటర్ల జాబితా ప్రక్షాళనపై కీలక దిశానిర్దేశం చేశారు.

ప్రజాస్వామ్యానికి ప్రక్షాళన అవసరం: "ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యవసరం. దీనిని ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత మనపై ఉంది అని ఆయన అన్నారు.

**బీఎల్ఓలే వెన్నెముక** : ఈ బృహత్తర యజ్ఞంలో బూత్ స్థాయి అధికారులదే కీలక పాత్ర. మీ నిజాయితీ, శ్రద్ధపైనే ఈ ప్రక్రియ విజయం ఆధారపడి ఉంది," అని వారికి పిలుపునిచ్చారు.

**బిహార్' ఆదర్శం..** తెలంగాణతో దేశానికి మార్గదర్శనం: ఇటీవల బిహార్‌లో విజయవంతంగా పూర్తిచేసిన SIR ప్రక్రియను సీఈసీ ప్రశంసించారు.

**65 లక్షల ఓట్ల తొలగింపు :** బిహార్‌లో చేపట్టిన SIR ప్రక్రియలో ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా, ఎంతో పారదర్శకంగా పూర్తిచేశాం. ఈ ప్రక్షాళనలో 22 లక్షల మంది మరణించిన వారి పేర్లు, 36 లక్షల మంది శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు, 7 లక్షల నకిలీ ఓట్లను తొలగించాం అని ఆయన వెల్లడించారు.

**తెలంగాణపై ఆశ** : బిహార్ బీఎల్ఓలు దేశానికి దారి చూపారు. ఇప్పుడు, SIR మూడో దశలో భాగంగా, తెలంగాణ బీఎల్ఓలు ఈ ప్రక్రియను ఎలా నిర్వహించాలో దేశం మొత్తానికి చేసి చూపించాలి అని ఆయన ఆకాంక్షించారు.

**పట్టణ ఓటర్లపై అసంతృప్తి :** ఈ సందర్భంగా, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటంపై సీఈసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ఓటర్లు ఉత్సాహంగా, గంటల తరబడి క్యూలలో నిలబడి ఓటు వేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతులు ఓటు వేయడానికి ముందుకు రాకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అని ఆయన అన్నారు. ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో %ఐ।ష్ట్ర% ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే తెలంగాణలో కూడా ప్రారంభమవుతుందని సీఈసీ స్పష్టం చేయడంతో, రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రక్షాళనపై ఉత్కంఠ నెలకొంది.

# భారత్ కు భయపడి బంకర్లో దాసుకోమన్నరు: పాక్ ప్రెసిడెంట్ సంచలన వ్యాఖ్యలు




పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత భీకర దాడులకు భయపడి తనను బంకర్లోకి వెళ్లాలని అధికారులు సూచించారని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకు తాను ఒప్పుకోలేదని జర్దారీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్లో భాగంగా భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ దాడులు చేసి మన సత్తా ఏంటో చూపింది. ఇండియా భీకరంగా దాడులు చేయడంతో పాకిస్తాన్ అగ్ర నాయకత్వం భయంతో వణికిపోయింది.ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ తో పాటు పలువురు ప్రాణ భయంతో బంకర్లలో తలదాచుకున్నారు. ఈ క్రమంలోనే ఆ దేశ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని కూడా బంకర్లోకి వెళ్లాలని అధికారులు సూచించారు. కానీ ఆయన అందుకు ఒప్పులేదు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే అంగీకరించారు. శనివారం (డిసెంబర్ 27) ఒక బహిరంగ కార్యక్రమంలో ఆసిఫ్ అలీ జర్దారీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆత్మ రక్షణ కోసం బంకర్లోకి వెళ్లాలని నా సైనిక కార్యదర్శి సూచించారు.

కానీ బంకర్లోకి వెళ్లేందుకు తాను ఒప్పుకోలేదన్నారు. ధైర్యం గల నాయకులు బంకర్లలో చనిపోరని.. యుద్ధభూమిలోనే చనిపోతారని ఆయన అన్నారు.జర్దారీ అంగీకారంతో ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ అగ్ర నాయకత్వం ఏ విధంగా భయంతో వణికిపోయిందో స్పష్టం చేస్తోంది. జర్దారీ కంటే ముందు పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు.ఆపరేషన్ సిందూర్లో భాగంగా ఇండియా చేసిన దాడుల్లో తమకు నష్టం వాటిల్లినట్లు ఆయన అంగీకరించారు. భారత కిపణి
దాడుల్లో నూర్ ఖాన్ ఎయిర్ బేస్
ధ్వంసమైనట్లు ఆయన బహిరంగంగా ఒప్పుకున్నారు. గతంలో ఎన్నడూ లేని
విధంగా పాక్ నేతలు ఇండియా దాడులను బహిరంగంగా అంగీకరించడం
గమనార్హం.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### మాడుగులపల్లి మండల కేంద్రంలో కేజీబీవీ నూతన భవనాలు ప్రారంభించిన మంత్రి



ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర సర్కార్ చిత్త శుద్ధితో పని చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 27 న నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు రూ.6.74 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక ల పాఠశాల, కళాశాల భవనాలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.64.50 లక్షలతో నిర్మించనున్న ప్రహరీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మాడుగుల పల్లి కేజీబీవీ నుంచి గతంలో మంచి ర్యాంకు సాధించిన స్టూడెంట్లు విశాఖపట్నంకు ఫ్లైట్ లో పంపించామన్నారు. ఈ సంవత్సరం ఎంసెట్ లో మంచి ర్యాంకు తెచ్చుకు న్న వారి చదువు ఖర్చులు తానే భరిస్తానని మంత్రి తెలిపారు. ఈ స్కూల్ అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డితో ప్రారంభిస్తాం..** నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడా ప్రైమరీ స్కూల్ను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.3 కోట్ల వ్యయంతో అధునాతన సౌకర్యాలతో నిర్మించామ న్నారు. సంక్రాంతి లోపు సీఎం రేవంత్ రెడ్డితో దాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నా రు. నల్గొండ జిల్లా కేంద్రంలో రూ. 200 కోట్లతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రేసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. కేజీబీవీ స్కూల్కు డ్యూయల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరగా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇప్పిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో రూ. 14 కోట్లతో తహసీల్దార్, ఎంఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మా ట్లాడుతూ.. గత సంవత్సరం బాగా చదివి మంచి జీపీఏ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖ పట్నం పంపించామన్నారు. ఈ సారి కూడా బాగా చదివి మంచిమార్కులు తెచ్చుకోవాలని విద్యార్థుల కు సూచించారు. కార్యక్రమంలో మాడుగులపల్లి సర్పంచ్ నరేశ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్ చార్జి డీఆర్ వై. అశోక్ రెడ్డి, డీఈవో భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యువశక్తే మన దేశానికి బలం

- **దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదు : ప్రధాని మోడీ**
- **ఆపరేషన్ సిందూర్ ప్రతి భారతీయుడికి గర్వకారణం**
- **మహా కుంభమేళాను చూసి ఆశ్చర్యపోయిన ప్రపంచం**
- **అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారు**
- **క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించింది**
- **దేశంలో చీతాల సంఖ్య 30కి పైగా పెరగడం సంతోషకరమైన విషయం**
- **మన్ కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ**
- **2025వ సంవత్సరంలో భారతదేశ విజయాల్ని గుర్తు చేసుకున్న ప్రధాని**



ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 27 న నిర్వహించిన ఈ ఏడాది చివరి మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని, నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిం దని ఆయన పేర్కొన్నారు. దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్ష యానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు. యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రి కల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రధాని చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ సూచించారు. క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు. నూతన సంకల్పం, లక్ష్యాలతో 2026లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. దేశ భద్రత గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. “ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి దీటుగా మే 7న పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో కచ్చితమైన దాడులు చేసింది. మే 10న పాకిస్థాన్‌తో సైనిక ఘర్షణ ముగిసింది. ఆ సమయంలో దేశంలోని నలుమూలల నుంచి 'మా భారతి' పట్ల ప్రేమ, భక్తి వెల్లువెత్తింది. ప్రజలు తమదైన రీతిలో సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు.భారత్ తన భద్రత విషయంలో రాజీపడదని ప్రపంచానికి చాటిచెప్పాం” అని మోదీ వివరించారు. అలాగే “ఈ ఏడాది ప్రారంభంలో ప్రయాగ్ రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా ఒక అద్భుతం. అక్కడికి తరలివచ్చిన కోట్లాదిమంది భక్తులను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. మన విశ్వాసం, సంస్కృతి, వారసత్వానికి ఇది నిదర్శనం. అలాగే సంవత్సరం చివరలో అయోధ్య రామాలయంలో జరిగిన 'ధ్వజారోహణ' కార్యక్రమం ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపింది. 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు చూపించిన ఉత్సాహం అద్భుతం” అని ఆయన కొనియాడారు.అంతే కాకుండా 2025లో క్రీడల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ గుర్తుచేశారు.మన పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్‌ను గెలిచి చరిత్ర సృష్టించింది. మన అమ్మాయిలు మహిళల బ్లైండ్ టీ20 వరల్డ్ కప్‌లోనూ విజయం సాధించారు. ఆసియా కప్ టి20లో మన జెండా రెపరెపలాడిరది. పారా అథ్లెట్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండిరచారు” అని చెప్పారు.

విజ్ఞాన శాస్త్రం, టెక్నాలజీలో భారత్ దూసుకుపోతోందని ప్రధాని అన్నారు. "అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న మొదటి భారతీయుడిగా ఆయన నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను మన యువత అందిపుచ్చుకుంటోంది" అని ప్రధాని మెచ్చుకున్నారు. దేశ ప్రజలు 'స్వదేశీ' ఉత్పత్తుల పట్ల గొప్ప ఉత్సాహాన్ని చూపించారని మోదీ చెప్పారు. "భారతీయుల చెమట, మన మట్టి వాసన ఉన్న వస్తువులనే ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. యువశక్తే భారత ప్రధాన బలం స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు చాలా బాగున్నాయి. ప్రపంచం భారత్ వైపు ఎంతో ఆశతో చూస్తోందంటే దానికి కారణం మన యువతే" అని మోదీ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలోనూ మనం ముందున్నామని ప్రధాని తెలిపారు. "దేశంలో చీతాల సంఖ్య 2025 నాటికి 30కి పైగా పెరగడం సంతోషకరమైన విషయం. ఈ ఏడాది కొన్ని చోట్ల ప్రకృతి వైపరీత్యాలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా మనం ధైర్యంగా నిలబడ్డాం. 2025 మనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇప్పుడు నూతన సంకల్పం, కొత్త లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్నాం అని ప్రధాని మోదీ అన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వలేం..

- **అర్బన్ లిమిట్స్ లో ఇచ్చేందుకు వెసులుబాటు లేదు**
- **బీపీఎల్ కింద కావాలంటే పరిశీలిస్తాం**
- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టీకరణ**



జర్నలిస్టు లోకానికి పిడుగులాంటి వార్త ఇది. 'మీకు ఇండ్ల స్థలాలు ఇచ్చేదే లేదు' అని సాక్షాత్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుండబద్దలు కొట్టినట్టు చెప్పేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీలో కోత విధించవద్దని, వివక్షకు కారణమవుతున్న జీవో 252ను సవరించాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే –టీజే ఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొందరు జర్నలిస్టులు డిసెంబర్ 27 న ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను కలిసి వినతిపత్రం అందజేశారు. జీవోను సవరించాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనికి డిప్యూటీ సీఎం స్పందిస్తూ.. 'ఇండ్లస్థలాల అంశంలో సమా లోచన అవసరం. జర్నలిస్టులకు అర్బన్ లిమిట్లోని 5 కిలోమీటర్ల పరిధిలో ఇండ్లస్థలాలు ఇచ్చేందుకు వెసులుబాటు లేదు. బీపీఎల్ (బిలో పావర్టీ లైన్) కోటా కింద కావాలనుకుంటే.. ప్రభుత్వం పరి శీలిస్తుంది. కోర్టు పరిధిలో ఉన్న అంశా ద్వారా లను క్రోడీక రిస్తాం. సొసైటీ ఇవ్వాలనే ప్రతిపాదనపై న్యాయనిపు ణులతో మరింత సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉన్నది' అని చెప్పారు. ఈ సమాధానంపై యూని యన్ నాయకులు అక్కడికక్కడే ఆయన ఎదుటే తీవ్ర అభ్యంతరం తెలిపారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జీవో 252తో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే.. తక్షణ చర్యలు తీసుకుంటాం. అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్య క్ష, కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజనీ కాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేశ్ బాబు ఉన్నారు.

# పథకాలను అడిగితే బూతులు తిడుతున్న సీఎం

- **రేవంత్ ఫ్రస్టేషన్ చూస్తే రేపో మాపో కరుస్తడేమో అని అనిపిస్తుంది..**
- **రైతుబంధు పాలనపోయి రేవంత్ రాబందు పాలన వచ్చింది**
- **బంగారంలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్‌రెడ్డి నాశనం చేస్తున్నాడు**
- **నీకు దమ్ముంటే రైతులకు యూరియా దొరికేలా చేస్తానని శపథం చెయ్**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా**




రైతులు యూరియా బస్తాల కోసం కాళ్ల మీద పడి గోసపడు తున్నారనీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు పాలనపోయి రేవంత్ రాబందు పాలన వచ్చిందని అన్నారు. రైతులు చలిలో చెప్పులు క్యూలైన్‌లో పెట్టి నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ప్రేమ లేదని అన్నారు. కేసీఆర్ హయాంలో యూరియా ఎన్ని బస్తాలు కావాలంటే అన్ని ఇచ్చామని తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని సర్పంచ్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అలవిగాని, అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ కంటే అన్ని ఎక్కువిస్తామని ప్రజలను ఆశపెట్టారని చెప్పారు. రెండేళ్లు పూర్తయినా ఏమైనయ్ పథకాలను అడిగితే రేవంత్ రెడ్డి బూతులు తిడుతున్నాడని మండిపడ్డారు. మహాలక్ష్మీ పథకం ఏమైందంటే గుడ్లపీకి గోటీలాడతానంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేశారని గుర్తుచేశారు. రెండేళ్లలో 10 శాతం పనులు పూర్తి చేయలేకపోయారని తెలిపారు. తట్టెడు మట్టి కూడా తీయకుండా నికృష్టపు మాటలు మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు పాలమూరు అంటేనే వలసల జిల్లాగా మార్చారని మండిపడ్డారు. ప్రాజెక్టులను పండబెట్టి పాలమూరు జిల్లాను ఎండబెట్టారని చెప్పారు. కేసీఆర్ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. వైకుంఠధామాలు కట్టామని.. డంప్ యార్డులు కట్టామని చెప్పారు. దేశంలోనే ఉత్తమ పంచాయతీ అవార్డులు 30 శాతం మనకే వచ్చేవి అని అన్నారు. ప్రతి గ్రామాన్ని దేశానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దింది కేసీఆర్ అని కొనియాడారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి పడకేసిందని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో ట్రాక్టర్లలో డీజిల్ లేదు.. వీధి లైట్లు లేవని అన్నారు. నేను ఆంధ్రాలో చదివితే నీకు నొప్పయితే.. నీ అల్లుడిది భీమవరం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి భీమవరం బుల్లెబ్బాయ్ పేరు సరిపోతుందని తెలి పారు. మా నాయన కేసీఆర్ 1984లోనే ఎమ్మెల్యే అని గుర్తుచేశారు. ఎంఎస్ బయోటెక్నాలజీ, ఎంబీ ఏ చదివానని పేర్కొన్నారు. మన ఇంట్లో మనం పనిచేసుకుంటే తప్పా అని ప్రశ్నించారు. రేవంత్ ఎక్కడికి పోయినా ఆవు కథ లెక్క కేసీఆర్ మీద ఏడుస్తున్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ ఫ్రస్టేషన్ చూస్తుంటే రేపోమాపో కరుస్తాడేమో అని అనిపిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే యూరియా బస్తాలు దొరికేలా చేస్తానని శపథం చెయ్ అని సవాలు విసిరారు. రూ. 4వేలు పెన్షన్ ఇస్తా అని శపథం చెయ్ అని అన్నారు. బంగారంలాంటి రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నాశనం చేస్తున్నాడని మండిపడ్డారు. గతంలో ఎట్లుండే నాగర్‌కర్నూలు ఇప్పుడు ఎలా తయారైందని ప్రశ్నించారు.

**సర్పంచ్ ఎన్నికల్లో వంగబెట్టి గుద్దితే రేవంత్‌కి సోయొచ్చింది** : సర్పంచ్ ఎన్నికల్లో వంగబెట్టి గుద్దితే సీఎం రేవంత్ రెడ్డికి సోయొచ్చిందని కేటీఆర్ అన్నారు. ప్రతి ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే వాళ్లకు బుద్ధివస్తుందని తెలిపారు. జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలు సెమీ ఫైనల్ అని.. అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అని చెప్పారు. కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడమే మన లక్ష్యమని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎవరైనా

కారు గుర్తు మీద మాత్రమే ఓటు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు భయపడవద్దని సూచించారు.అధికార పార్టీ ఎమ్మెల్యేలు మిమ్మల్ని ఏం చేయలేరని తెలిపారు. దేశంలో మీకు రక్షణగా ఉండేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమని సర్పంచ్‌లకు కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులు మిమ్మల్ని ఏం చేయలేవని స్పష్టం చేశారు.

రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎట్లనో.. గ్రామానికి సర్పంచ్ అట్లనే అని కేటీఆర్ తెలిపారు. ఫైనాన్స్ కమిషన్ నిధులు సీదా గ్రామ పంచాయతీలకు వస్తాయని అన్నారు. ఐదంచెల ప్రభుత్వంలో అందరూ కలిసి మెలిసి పనిచేయాలని సూచించారు.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ విధులు అందరూ తెలుసుకోవాలన్నారు.

ఎక్కడ కాంగ్రెస్ ఉంటుందో.. అక్కడ ప్రోగ్రెస్ ఉండదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇంకా రెండేళ్లే కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. ఆ తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే పల్లెలు మళ్లీ పచ్చబడతాయని.. గ్రామాలకు లక్ష్మీ కళ వస్తుందని అన్నారు.కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపైనా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో ఎకరం రూ.150 కోట్లకు చేరిందని కేటీఆర్ అన్నారు. ఆ భూములపై రేవంత్ రెడ్డి కన్ను పడిరదని తెలిపారు. హైదరాబాద్‌లో 9300 ఎకరాలపై రేవంత్ కన్నుపడిరదని అన్నారు. సాధారణంగా ప్రభుత్వాలు పరిశ్రమలకు భూములు ఇస్తాయని చెప్పారు.రాష్ట్రానికి మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే తక్కువ ధరకు భూములు ఇస్తామని వివరించారు.

అలా పరిశ్రమలకు ఇచ్చిన భూముల్లో ఏదైనా కట్టుకోవచ్చని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. రూపాయికి 30 పైసలు కడితే ఏదైనా కట్టుకోవచ్చా అని నిలదీశారు.

రూ.5 లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రేవంత్ రెడ్డి హిల్ట్ పాలసీ తెచ్చిండని విమర్శించారు. లగచర్లలో గిరిజనుల భూములు గుంజుకుంటుంటే అడ్డుకున్నది బీఆర్ఎస్ పార్టీ అని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ఎంత దోపిడీ చేసినా బీజేపీ మాట్లాడదని అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో కార్యకర్తలు గట్టిగా కొట్లాడి మరీ సత్తా చాటారని కేటీఆర్ అన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో పరిషత్ ఎన్నికలు వస్తాయని తెలిపారు. త్వరలో కేసీఆర్ బహిరంగ సభతో పాలమూరు ప్రజలను కలుస్తారని పేర్కొన్నారు.

# కొత్త ఏడాదిలో తెలంగాణ రైజింగ్

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష.... ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



హైదరాబాద్, : 2026లో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ –2047 లక్ష్య సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని తెలిపారు.

కాగా, బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీనియర్ ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు.

**జానారెడ్డికి సీఎం రేవంత్ పరామర్శ** :కాంగ్రెస్ నేత జానారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న జానారెడ్డి.. హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం జానారెడ్డి నివాసానికి వెళ్లిన సీఎం.. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు తెలిసింది.

# మన దేశ రక్షణకు కాంగ్రెస్ భావజాలమే మార్గం

- **మత విద్వేషం తో రాజకీయాలు సమాజానికి నష్టం**
- **ఉపాధిహామీ చట్టాన్ని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్ర**
- **జనవరి 26న కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలి : డిప్యూటీ సీఎం భట్టి**






దేశ రక్షణకు కాంగ్రెస్ భావా జాలం ఒక్కటే మార్గమని, కాంగ్రెస్ భావా జాలం బతికి ఉంటేనే దేశ రక్షణ సాధ్యమ వుతుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లాకాంగ్రెస్ కార్యాలయంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో భట్టి మాట్లాడారు. ఈ దేశ సంపద, వనరులు దోపిడీకి గురవు తుంటే స్వాతంత్ర్యం తీసుకువచ్చి ప్రజలు స్వేచ్ఛగా బతికేందుకు రవి అస్తమించిన బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలిచిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మకమైన రోజు డిసెంబర్ 28 అని అన్నారు. ఈ దేశంలో కొన్ని శతాబ్దాలుగా మతాలు, కులాలు ఎలాంటి బేధం లేకుండా కలిసి జీవనం సాగిస్తున్నా యని, కొందరు రాజకీయ లబ్ధి కోసం కులాలు మతాల మధ్య విబేధాలు సృష్టిస్తున్నా యన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచి, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ దేశ సంపద వనరులు కార్పోరేట్ వ్యవస్థలకు వ్యక్తులకు పంచడానికి కాదన్నారు. గొప్ప ఆశయంతో ఉపాధి హామీ పథకానికి లక్షకోట్ల బడ్జెట్ ను కాంగ్రెస్ ప్రభుత్వంలో కేటాయిస్తే ఆ పథకాన్ని కనుమరుగు చేసే కుట్ర జరుగుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీని ప్రపంచమంతా జాతిపితగా కొలుస్తుంటే స్వాతంత్ర్యం వచ్చి ఆరు నెలలు తిరగక ముందే ఆర్ఎస్ఎస్ భావా జాలం కలిగిన వ్యక్తులు ఆయనను భౌతికంగా నిర్మూలించారు కాని ఆయన ఆలోచనను నిర్మూలించ లేరని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు కేంద్రప్రభుత్వం చేస్తు న్న కుట్రను ఎండగట్టేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, దేశప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఇచ్చిన పిలుపుమేరకు పేదల కోస కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పోరాటం ఉధృతం చేస్తుందన్నారు. ఈ దేశానికి, రాష్ట్రానికి సమాజంలోని అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలు చేశాయో వివరించేందుకు జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున కాంగ్రెస్ జెండా పండుగ నిర్వహించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆరోజు ప్రతి ఇంటిపైన కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని,

కాంగ్రెస్ పార్టీ భావా జాలాన్ని వివరిస్తూ కరపత్రాలు పంచాలని, కండువాలు ధరించాలని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనీసం గుండు సూది కూడా ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఆ పరిస్థితి నుంచి బయటికి వచ్చి హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే పరిస్థితి ఈరోజు వచ్చింది అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని డిప్యూటీసీఎం అన్నారు. నవోదయ విద్యాలయాలు, సైంటిఫిక్ టెంపర్ మెంట్ ఈదేశంలో నిలబడేందుకు సైన్స్, టెక్నాలజీ ముందుభాగంలో ఉండాలని నెహ్రూ కాలం నుంచి రాజీవ్ గాంధీ వరకు అనేక వ్యవస్థలను ఈ దేశంలో ఏర్పాటు చేశారు అంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందన్నారు.

అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాలతో పోటీపడి ఎందుకు ఐఐటీలు, ఐఐఎంలు కాంగ్రెస్ పాలనలోనే స్థాపించబడ్డాయి, అమెరికాలోని ప్రముఖ టెక్ కంపెనీల సీఈఓలుగా భారతీయులు రాణిస్తు న్నారు అంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన ఐఐఎం వంటి మేనేజ్మెంట్ సంస్థలే కారణమని తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు ప్రతి పౌరునికి ఆహారం అందించే నైతిక హక్కు వంటి చట్టాలు కాంగ్రెస్ పాలనలో వచ్చాయన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలబడడానికి అవసరమైన రాజ్యాంగాన్నీ అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే, పాకిస్తాన్ మయన్మార్ వంటి దేశాల్లో పరిపాలనను ఆర్మీ చేతిలోకి తీసుకోవడం, ప్రధానులు హత్యకు గురి కావడం వంటి సంఘటనలు జరుగుతుంటే మన దేశంలో మాత్రం ఎన్నికల తర్వాత ఎవరు గెలిస్తే వారు ఎటువంటి వివాదం లేకుండా అధికారం మార్పిడి జరుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలిపారు. ఓటుహక్కును రక్షించుకోవడం మనందరి బాధ్యత భారతజాతి ఔన్నత్యం కోసం కాంగ్రెస్ జెండా రెపరెప లాడాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలని పిలుపునిచ్చారు. ఈదేశ సమగ్ర, సమైక్యత కోసం గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారని భట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనసభ మాజీ సభ్యులు కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ సంఘటన ఇన్‌ఛార్జి సుభాష్ ఎక్కర, చోటాబాబా, వద్దే బోయిన నరసింహారావు, యడ్లపల్లి సంతోష్, అంజనీ కుమార్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సౌజన్య, సీతారాములు, బందయ్య, శేఖర్‌గౌడ్, వీరభద్రం, బాలగంగాధర్ తికల్, వెంకటేశ్వరరావు, మలీదు వెంకటేశ్వరరావు, సైదులు నాయక్, రాపర్తి శరత్, వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్లు నాగేశ్వరరావు, రంగా జనార్ధన్, గంగరాజు యాదవ్, సీతారా ములు, అనిల్, ప్రవీణ్ కుమార్, రవి కుమార్, వెంకటేశ్వరరావు, జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్మీ సిబ్బందికి సోషల్ మీడియా ఆంక్షలు




సోషల్ మీడియా యాప్స్ వినియోగంపై సిబ్బందికి ఇండియన్ ఆర్మీ కీలక సూచనలు చేసింది. సోషల్ మీడియా యాప్స్లో ఎలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు తెలుపకూడదని ఆర్మీ స్పష్టం చేసింది. భద్రత, సున్నితమైన సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పర్యవేక్షణ ప్రయోజనాల కోసం మాత్రమే ఇన్స్టా, ఎక్స్ యాక్సెస్ ఉంటుందని ఆర్మీ అధికారులు స్పష్టం చేశారు. యాప్లో పోస్టింగ్స్, లైక్స్, కామెంట్స్ చేయడంపై పూర్తిగా నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. కమ్యూనికేషన్ కోసం సిబ్బంది సురక్షితమైన యాప్స్ని వినియోగించాలని ఆర్మీ ఉన్నతాధికారులు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది ఆర్మీ.. జాతీయ భద్రత కోసం ఈ మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సిందే నంటూ సిబ్బందిని ఆదేశించింది

# సిటీలో క్రైమ్ రేట్ డౌన్

- 15 శాతం మేర తగ్గిన నేరాలు
- మహిళలు, పిల్లలపై పెరిగిన క్రైం
- సిటీలో తగ్గిన రోడ్డు ప్రమాదాలు
- మైనర్ బైక్ రైడింగ్ పై సీరియస్
- వాహనాలిచ్చిన పేరెంట్స్ పై 5,818 చార్జిషీట్లు
- హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్
- వార్షిక నేర నివేదిక విడుదల




హైదరాబాద్ నగరంలో 2025లో ఈ రోజు వరకు 15 శాతం మేర నేరాలు తగ్గాయి. కానీ, మహిళలు, పిల్లలపై మాత్రం క్రైం రేటు పెరిగింది. ఈ మేరకు డిసెంబర్ 27న హైదరాబాద్ నగర నేర వార్షిక నివేదికను సీపీ వీసీ సజ్జనార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. సిటీలో 405 లైంగిక దాడులు, 119 కిడ్నాప్ కేసులు నమోద య్యాయని చెప్పారు.

తెలంగాణలోకి ఇతర రాష్ట్రాల నుంచి గ్యాంగ్లు రావాలంటే భయపడుతున్నాయన్నారు. నగరంలో ఎక్కడ దొంగతనం జరిగినా పట్టుకుంటారనే భయం దొంగల్లో ఏర్పడిం దన్నారు. 566 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశామన్నారు. సోషల్ మీడియాలో సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ విభాగం చాలా సమర్థంగా పనిచేస్తోందన్నారు. నగర పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, మైనర్ బైక్ రైడింగ్లపై సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నామని, పిల్లలకు వాహనాలిచ్చిన పేరెంట్స్ పై 5,818 చార్జిషీట్లు దాఖలు చేశామన్నారు.

**తక్షణ ఎఫ్ఐఆర్ వల్లే నేరాల నియంత్రణ** : వార్షిక నివేదిక ప్రకారం నగరంలో మొత్తం నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024లో 35.944 కేసులు నమోదైతే, 2025లో అవి 30,690కి తగ్గాయి. ఈ పరి ణామంతో సుమారు 15 శాతం శాతం క్రైమ్ రేటు తగ్గినట్లుగా నివేదిక సూచిస్తోంది. ముఖ్యంగా క్రైమ్ రేటు తగ్గుదలకు ప్రధాన కారణం పోలీసు శాఖ చేపట్టిన కఠిన చర్యలు, తక్షణ ఎఫ్ఐఆర్ నమోదు విధానం. అధునాతన సాంకేతికత, ప్రజల సహకారమేనని సీపీ సజ్జనార్ అన్నారు. గతంలో బీఎన్ఎస్, ఎస్ఎల్ఎల్ కేసులో 28.005 నుంచి 24,027కు అంటే 14 శాతానికి తగ్గాయి.అదేవిధంగా శారీరక నేరాలు 8,447 నుంచి 7,064కు అంటే 16 శాతం, సీరియస్ ఫిజికల్ క్రైమ్స్ 700 నుంచి 672కు అంటే 4 శాతం, కామన్ ఫిజికల్ అఫెన్సెస్ 7,747 నుంచి 6,392 అంటే 17 శాతం, ఆస్తి సంబంధిత నేరాలు 5,328 నుంచి 3,817 అంటే 28 శాతం, సీరియస్ ప్రాపర్టీ క్రైమ్స్ 315 నుంచి 217 తగ్గి 31 శాతంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఇక నగర పరిధిలో సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం, పిల్లలపై నేరాలు (పోక్సో కేసులు) 449 నుంచి 568 అంటే 27 శాతం మేర కేసులు తగ్గినట్లుగా సజ్జనార్ వెల్లడించారు

# భర్త మర్మాంగం కోసేసిన భార్య

## వివాహేతర సంబంధమే కారణం... తమిళనాడులో దారుణం



తమిళనాడులో దారుణం చోటు చేసుకుంది. భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే కోపంతో భార్య భర్త మర్మాంగాన్ని కోసేసింది. ఈ ఘటన కోయం బత్తూరులో జరిగింది. వివరాల్లోకి వెళితే.. కొన్నేళ్ల క్రితం అస్సాంకు చెందిన బిదాన్ (33) కోయంబత్తూరుకు వచ్చి అత్తిపాళయంలోని ఓ రెసిడెన్షియల్ భవన సముదాయంలో ప్లంబర్గా పనిచేస్తున్నా డు.

అతని భార్య జిండి, కుమార్తె అసోంలో ఉండగా బిదాన్ ఒంటరిగా కోయంబత్తూ రులో ఉంటున్నాడు. ఈ క్రమంలో అతడికి ఓ స్థానిక యువతితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం భార్యకు తెలియడంతో కోయంబత్తూరు వచ్చి నిలదీసింది. ఈ క్రమంలో డిసెంబర్ 22న భర్తతో కలిసి పనికివెళ్లగా బిదాన్ ఓ మహిళతో రెడ్ హ్యాండెడ్ గాదొరికిపోయాడు. అదే రోజు రాత్రి బిదాన్ ఫుల్లుగా మద్యం తాగి ఇంట్లో నిద్రపోతున్న సమ యంలో కత్తితో అతని మర్మాంగాన్ని కోసేసి బయట పడేసింది. బాధితుడి కేకల తో చుట్టుపక్కల వారు వచ్చి అతన్ని ఆస్ప త్రికి తరలించారు. అతని పరిస్థితి విష మంగా ఉందని వైద్యులు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# నాంపల్లి కోర్టుకు మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కూడా..

## 'కరోనా' కేసులో విచారణకు హాజరు

## ఫిబ్రవరి 5కు వాయిదా వేసిన న్యాయస్థానం



కరోనా కాలంలో నమోదైన కేసుకు సంబం ధించి మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహా ఇతర నేతలు ఇవాళ నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కేసు విచారణలో భాగంగా కోర్టు క్రాస్ ఎగ్జామినే షన్ నిర్వహించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేసింది. విచారణ అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. 2020లో కరోనా సమయంలో నిబంధనలను ఉల్లంఘించామనే ఆరోపణలతో అప్పటి ప్రభుత్వం తమపై తప్పుడు కేసులు బనాయించిందని ఆరోపించారు. కరోనా చికి త్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని, సామాన్య ప్రజలపై చికిత్స భారం తగ్గించాలని డిమాండ్ చేసినందుకే తమపై అక్రమ కేసులు పెట్టారని పేర్కొన్నారు. కరోనా నిబంధనలను పూర్తిగా పాటించామని, శాంతియుతంగా నిర సన వ్యక్తం చేశామని తమ న్యాయవాదులు కోర్టుకు స్పష్టంగా వివరించారని మంత్రి తెలిపారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మ కం ఉందని, తప్పకుండా న్యాయం జరుగుతుం దన్న విశ్వాసం ఉందని మంత్రి సీతక్క తె లిపారు.

మంత్రి సీతక్కతో పాటు ఇతర నేతల తరఫున సీనియర్ న్యాయవాదులు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, కూర్మ నరేందర్, ఎస్.ఎస్. రావు కోర్టులో వాదనలు వినిపించారు.

# సీఐకి సైబర్ మోసగాళ్లబురిడీ

## రూ.39.37 లక్షలు పోగొట్టుకున్న పోలీస్

## రాచకొండ సైబర్ క్రైం పీఎస్ లో ఫిర్యాదు

రాచకొండ పోలీసు కమిషనరేటకు చెందిన ఓ ఇన్స్పెక్టర్ తన వాట్సాప్ కు వచ్చిన లింక్ను క్లిక్ చేయడంతో రూ.39.37 లక్షలు పోగొట్టుకున్నాడు. సైబర్ నేరగాళ్లు ఇన్స్పెక్టర్ కు స్టాక్ ట్రేడింగ్ లో పెట్టుబడులకు భారీగా ఆర్టిఫిషియల్ లాభాలు వచ్చాయని బురిడీ కొట్టించారు. పోలీసు వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సీఐకి నవంబర్ 24న వాట్సాప్ కాల్ వచ్చింది. ఆ కాల్లో మాట్లాడిన గుర్తు తెలియని వ్యక్తి ఆన్లైన్ ట్రేడింగ్ గురించి వివరించి సీఐని స్పెషల్ ట్రైనింగ్ ప్రోగ్రాం-దేవా ఏ టీం 13 పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూపులో చేర్చాడు. అందులో అప్పటికే 98 మంది సభ్యులు ఉన్నా రు. గ్రూపులో చేరిన ఇన్స్పెక్టర్ 3 రోజుల పాటు అన్నీ గమనించాడు. అందులో చాలా మంది మీరు ఇచ్చిన సలహాలతో పెట్టిన పెట్టుబడులు రెట్టింపయ్యాయని, తాము ధనవంతులం అయ్యామని మెసేజ్లు పెట్టగా సీఐ నమ్మాడు. దీంతో ముందుగా రూ.50 వేల నుంచి పెట్టుబడిగా పెట్టి యూజర్ ఐడీ, పాస్వర్డ్ తో ప్రత్యేక పేజీని తీసుకున్నాడు. అలా దశల వారీగా పెట్టుబడులు పెట్టుకుంటూ వెళ్ళి మొత్తం రూ.39.37 లక్షలను గుర్తు తెలియని వ్యక్తులు సూచిం చిన బ్యాంక్ ఖాతాల్లో వేశాడు. అతనికి కేటాయించిన పేజీ లో భారీగా లాభాలు ఉండడంతో సీఐ ఖుషీ అయ్యాడు. వాటిని విత్ డ్రా చేసేందుకు ప్రయత్నించగా ఆ ఆప్షన్ను తీసేశారు. దీంతో మోసపో యానని గుర్తించిన సీఐ.. నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేశాడు. ఆ తర్వాత రాచకొండ సైబర్ క్రైం పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారం భించారు. నెల రోజుల్లోనే రాచకొండ కమిషనరేట్ కు చెందిన ఇద్దరు సీఐలు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవడం కలవరం రేపుతోంది.


# 2199 ఏసీబీ కేసుల్లో 273 మంది అరెస్టు

## 115 కేసుల్లో ప్రాసిక్యూషన్‌కు ప్రభుత్వ అనుమతి

హైదరాబాద్, : తెలంగాణలో అవినీతి నిరోధక శాఖాధికారులు ఈ ఏడాది 199 కేసులు నమోదు చేసి 273 మందిని అరెస్టు చేశారు. ఇందులో 157 ట్రాప్ కేసులకు సంబంధించి 224 మంది అరెస్టు అయ్యారని, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు కాగా, మిగిలిన వారు ప్రైవేటు వ్యక్తులని ఏసీబీ వార్షిక నివేదికలో డీజీ చారుసిన్హా పేర్కొన్నారు. ఆదాయానికి మించి ఆస్తుల కేసులు 15, ప్రభుత్వ ఉద్యోగుల నేరపూరిత ప్రవర్తనకు సంబంధించి 26 కేసులు నమోదు చేశామని ఆమె తెలిపారు. అవినీతి ఫిర్యాదులకు సంబంధించి 26 తనిఖీలు నిర్వహించామని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీవో ఆఫీసులు, సాంఘిక సంక్షేమ హస్టళ్లలో 54 అకస్మిక తనిఖీలు నిర్వహించామని వివరించారు. ఈ ఏడాది 115 కేసుల్లో ప్రాసిక్యూషన్ కు ప్రభుత్వ అనుమతులు లభించడంతో చార్జీషీట్లు దాఖలు చేశామని, ఇంకా చాలా కేసుల్లో ప్రాసిక్యూషన్ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. 158 ట్రాప్ కేసులకు సంబంధించి రూ.57,17,500 స్వాధీనం చేసుకోగా ఇందులో రూ.35,89,500లు ఫిర్యాదు దారులకు తిరిగి ఇచ్చేశామని వివరించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు 15 నమోదు కాగా, రిజిస్టర్డ్ డాక్యుమెంట్ విలువల ప్రకారం ఆ ఆస్తుల విలువ రూ.96,13,50,554 కోట్లు ఉందని, అయితే వీటి మార్కెట్ విలువ ఇంతకన్నా ఎక్కువగా ఉంటుందని ఏసీబీ డీజీ చారుసిన్హా తెలిపారు.

# పటేల్ చొరవతోనే భారత్ లో తెలంగాణ విలీనం

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్: సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతోనే తెలంగాణలో మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

కోఠి వివేక్ వర్ధిని కళాశాలలో ఏర్పాటు చేసిన.. ఇంట్రిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్ రీచ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక ఫొటో ప్రదర్శనను కిషన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా దుతూ.. దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ.. తెలంగాణలో 13 నెలలు ఆలస్యమైందన్నారు. వివేక వర్ధిని క్యాంపస్ ఉద్యమాలే స్ఫూర్తితోనే తాను రాజకీయాలకు వచ్చానని తెలిపారు. బీజేపీఅధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ చరి త్రను పాఠ్య పుస్తకాలలో పొందుపరుస్తామని తెలిపారు.

# సినిమాలకు దళపతి గుడ్ బై

## జన నాయగన్ సినిమానే లాస్ట్ టీవీకే అధినేత విజయ్ సంచలన నిర్ణయం పూర్తి సమయం రాజకీయాలకేనని ప్రకటన

టీవీకే పార్టీ అధినేత. దళపతి విజయ్ సినిమాలకు గుడ్ బై చెప్పారు. ప్రస్తుతం చేసిన జన నాయగన్ సినిమానే తన ఆఖరి మూవీ అని సంచలన ప్రకటన చేశారు. ఇంతకాలం ఇండస్ట్రీలో సపోర్ట్ చేసిన, అభి మానించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. ఇక పూర్తి సమయం రాజకీయా లకు కేటాయిస్తానని తెలిపారు. మరో 30 ఏళ్లు నిలబడతా.. అభిమానులకు సేవ చేస్తానని పేర్కొన్నారు. ప్రజల్లో ఉండటానికే సినిమాలకు స్వస్తి చెబుతున్నానని స్పష్టం చేశారు. ఇటీవల 'జననాయగన్' సినిమా ఆడియో విడుదల వేడుక మలేసియా రాజధాని కౌలాలంపూర్లో డిసెంబర్ 27జరిగింది. 'జననాయకన్' ఆడియో లాంచ్ వేదికగా విజయ్ తన రిటైర్మెంట్ ప్రకటించారు. రాజ కీయాల్లోకి ప్రవేశించిన విజయ్ కు ఇదే చివరి చిత్రం కావడంతో అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. హెచ్.వినోద్ దర్శకత్వం వహించిన ఈ సినిమా జనవరి 9న విడుదల కానుంది. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించారు. ఇప్పటికే రాజకీయాల్లో యాక్టీవ్ అయిన



విజయ్.. వచ్చే ఎన్నికల్లో తమిళనాడులో ఒంటరిగా పోటీ చేయబోతు న్నట్లు ప్రకటించారు. దళపతి పూర్తి స్థాయి ఎంట్రీతో తమిళ రాజకీయం వేడెక్కనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..

# సాదాబైనామా అమలుకు ఎందుకు ఇంత సాగదీత

- మొత్తం దరఖాస్తుల్లో 70 శాతం మాత్రమే ఆర్డీఓల లాగిను..
- ఆర్డీఓల ద్వారా అందులో సగం దరఖాస్తులకు మాత్రమే పరిష్కారం
- అందులోనూ 60% పైగా తిరస్కరణ.. కొన్నింటి విషయంలో వేచి చూసే ధోరణి




రాష్ట్రంలో సాదా బైనామాల పరిష్కారంలో ఎందుకు అంత సాగదీత అనే ధోరణి కనిపిస్తోంది. శాస్త్రీయత పేరుతో ఈ దరఖాస్తులను పరిష్కరించేందుకు రూపొందించిన నిబంధనలు అడ్డుగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటి పరిష్కారానికి హైకోర్టు గ్రీన్సిగ్నల్ ఇచ్చి నాలుగు నెలలు గడిచిన తర్వాత కూడా రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కారమైన సాదాబైనామా దరఖాస్తులు ఇంకా వేల సంఖ్యకు చేరలేదు. మొత్తం 9 లక్షలకు పైగా సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా, ఇప్పటి వరకు ఆయా దరఖాస్తులకు నోటీసులు జారీ చేసిన రెవెన్యూ శాఖ, వాటి పరిష్కారానికి మాత్రం కొర్రీలు పెడుతోందనే అభిప్రాయం రైతుల్లో వ్యక్తమవుతోంది.

**ఎక్కువ శాతం తిరస్కరణే** : సాదా బైనా మాల పరిష్కారానికి ఇదే చివరి అవకాశమని రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టంలో వెల్లడించింది. అంటే తెలంగాణలో ఇక ముందు తెల్ల కాగితాల ద్వారా భూముల క్రయ విక్రయ లావాదేవీలు జరగవన్నమాట. అలాంటి పరిస్థితుల్లో చాలా నిశితంగా జరగాల్సిన సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం నెమ్మదించింది. అందులోనూ ఎక్కువ శాతం తిరస్కరణకు గురవు తున్నాయని రెవెన్యూ వర్గాలే చెబుతున్నారు.రెవెన్యూ శాఖ దగ్గర ఉన్న గణాంకాల ప్రకారం 9 లక్షలకు పైగా దరఖాస్తుల్లో 6 లక్షలకు పైగా దరఖాస్తులను తహసీల్దార్లు తమ లాగిన్ల నుంచి ఆర్డీఓలకు బదిలీ చేయగా, వాటిని పరిశీలించిన అనంతరం 2.97 లక్షలను మాత్రమే పరిష్కరించారు. ఇందులోనూ 60 శాతానికి పైగా తిరస్కరించనవేనని గణాంకాలు చెబుతున్నాయి.ఆ మూడు కారణాలు సాదాబైనామా దరఖాస్తులను ఆమోదించేందుకు మూడు ప్రధాన కారణాలు అడ్డంకిగా మారుతున్నాయని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి.

అమ్మిన వారు లేదంటే వారి వారసులు ఇవ్వాల్సిన అఫిడవిట్ ప్రతిబంధకంగా మారుతోంది. ఎప్పుడో దశాబ్దాల క్రితం తెల్ల కాగితం ద్వారా అమ్మిన భూమి తమదేనని, తమ తండ్రి లేదంటే తాత ఈ భూమిని ఫలానా వ్యక్తికి అమ్మారని వారి వారసులు అఫిడవిట్ ఇవ్వాల్సి రావడం చాలా ఇబ్బందిగా మారుతోందనిరైతులు వాపోతున్నారు. అయితే, ఈ అఫిడవిట్ నిబంధనను అవసరమైతే ఎత్తివేస్తామని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కానీ, ఇప్పటివరకు అలాంటి ప్రతిపాదన తమ దగ్గరకు రాలేదని, అసలు ఆ అవసరమే రాలేదని రెవెన్యూ క్షేత్రస్థాయి వర్గాలు చెబుతున్నాయి. అఫిడవిట్లు వచ్చిన వారి దరఖాస్తులు ఆమోదిస్తున్నామని, మిగిలినవి ఆన్లైన్లోనే తిరస్కరిస్తున్నామని, ఇప్పుడు అఫిడవిట్ నిబంధన ఎత్తివేసినా ప్రయోజనం ఉండదని వారంటున్నారు.ఎప్పుడో కొనుగోలు కోసం రాసుకున్న తెల్ల కాగితం లేని వారి దరఖాస్తులను కూడా తిరస్కరిస్తున్నారు. గతంలో సాదా బైనామాలను పరిష్కరించి నప్పుడు రైతు కబ్జాలో ఉన్నారా లేదా? అనే విషయాన్ని పరిశీలించి చుట్టుపక్కల రైతుల స్టేట్మెంట్లు తీసుకునేవారు. దీంతో పాటు కాస్తు కాలంను కూడా చెక్ చేసి అందులో పేరు ఉంటే ఆ దరఖాస్తులను ఆమోదించే వారు. కానీ ఇప్పుడు కచ్చితంగా సేల్డీడ్ (తెల్ల కాగితం) ఉండాల్సిందేననే నిబంధన కారణంగా కూడా చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అఫిడవిట్తోపాటు సేల్డీడ్ లేని చాలా దరఖాస్తులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నట్టు తెలుస్తోంది.కొన్నిచోట్ల మార్కెట్ రేట్కు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు కూడా ఇబ్బందిగా మారుతోందని, ఈ నేపథ్యంలో సాదాబైనామాల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోకపోతే అందివచ్చిన మంచి అవకాశం చేజారిపోతుందని రెవెన్యూ వర్గాలే చెబుతుండడం గమనార్హం.

సాదా బైనామా గణాంకాలివీ

మొత్తం దరఖాస్తులు:9,00,880

నోటీసులిచ్చిన దరఖాస్తులు: 9,00,554

ఇంకా నోటీసులివ్వాల్సింది: 326

తహసీల్దార్ల నుంచి ఆర్డీఓలకు వెళ్లినవి : 6,42,638

ఆర్డీఓలకు వెళ్లిన దరఖాస్తుల్లో పరిష్కారం చేసినవి : 2,97,851 (46%)

ఇంకా పెండింగ్ ఉన్న దరఖాస్తులు: 3,44,787

మొత్తం దరఖాస్తుల పరిధిలోనికి వస్తున్న సర్వే నంబర్స్ : 11,49,316

ఇప్పటివరకు ఆమోదించిన సర్వే నంబర్లు: 118

తిరస్కరించిన సర్వే నంబర్లు: 3,65,341.

# బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం

- **బ్లాక్ 2 శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ‘ఎల్‌వీఎం 3% ఎం 6**
- **అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాం: ఇస్రో చైర్మన్ నారాయణన్**
- **ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు**
- **అంతరిక్షంలో ప్రపంచ సహకారంతో ముందు అడుగు**
- **ప్రధాని మోడీ అభినందనలు..**


భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్%తత%2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్%తత%2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 %తత% ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడిరచారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.



ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి డిసెంబర్ 24న ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3%తత% ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కన బరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3 ఎమ్6ను డిసెంబర్ 24న ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆధార్ - పాన్ ఇంకా లింక్ చేయలేదా? ఇబ్బందులు తప్పవు




సాధారణంగా పాన్ కార్డు అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డుల్లో ఒకటి. అనేక ఆర్థిక అవసరాలకు పాన్ కార్డు తప్పనిసరి కూడా. బ్యాంకు ఖాతా మొదలుకొని ఎక్కువ మొత్తం నగదు బదిలీ చేసేందుకు, ఆదాయ పన్ను దాఖ చేసేందుకు, లోన్ కోసమైనా అన్ని దశల్లో చాలా ముఖ్యమైంది. ఐ అయితే, దేశంలో నకిలీ పాన్ కార్డులను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) పాన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయడాన్ని తప్పనిసరి చేసింది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఆధార్తో పాన్ కార్డును ఖచ్చితంగా లింక్ చేయాలి. ఈ నేపథ్యంలో గతంలో పాన్ కార్డు తీసుకున్న వారు ఆధార్తో అనుసంధానం చేయడానికి ఈ ఏడాది డిసెంబర్ 31 ఐ వరకు గడువు విధించారు. ఆ తేదీలోపు లింక్ ప్రక్రియను పూర్తి చేయకపోతే 2026 జనవరి 1 ఐ నుంచి పాన్ కార్డు పనిచేయబోదని, ఫలితంగా ఆర్థిక పరమైన పన్నుల్లో సమస్యలు ఉ త్పన్నమవుతాయని యని సీబీడీటీ స్పష్టం చేసింది. 2024, అక్టోబర్ 1కు ముందు ఆధార్ ఐడీ ద్వారా పాన్ కార్డు తీసుకున్న వారు పాన్-ఆధార్ అనుసంధానం ప్రక్రియను డిసెంబర్ 31 కంటే ముందుగా పూర్తిచేయాలి. మిగిలిన వారికి 2023లోనే గడువు ముగిసింది. అవి పనిచేయడం ఐ లేదు. వాటి కోసం రూ.1,000 జరిమానాతో ఆధార్తో లింక్ చేసుకోవచ్చు.

**లింక్ చేయకపోతే ఏం జరుగుతుంది ?** డిసెంబర్ 31 గడువులోపు పాన్-ఆధార్ అనుసంధానం చేయడంలో విఫలమైతే.. జనవరి 1 నుంచి పాన్ పనిచేయదు. ఫలితంగా పన్ను రిటర్నుల కోసం దాఖలు చేయడం కుదరదు, వాపస్, ఐ ఇతర ఆర్థిక కార్యకలాపాలలో ఇబ్బందులు ఏర్పడతాయి. బ్యాంక్ లావాదేవీలు, మ్యూచువల్ ఫండ్స్ వంటి పెట్టుబడులపై అధిక టీడీఎస్ వర్తిస్తుంది. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో రూ.50వేలు.. అంతకంటే ఎక్కువ విలువైన నగదు బదిలీ చేయడం వీలవదు. డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసేందుకు కేవైసీ ప్రక్రియను పూర్తిచేయడం కుదరదు. బ్యాంకులు లోన్లు ఇవ్వడానికి కూడా ఐ నిరాకరిస్తాయి. ప్రస్తుత ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం, ఇన్-యాక్టివ్ పాన్ ద్వారా ఆర్బీఐ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి అనుమతి ఉండదు.

**అనుసంధానం ఎలా ?** ఐ ఆదాయపు పన్ను శాఖ పాన్ను ఆధార్ లింక్ చేయడానికి సులభమైన ఆన్లైన్ పద్ధతిని అందిస్తోంది. ఆదాయపు పన్ను అధికారిక పోర్టల్లో పాన్ను ఆధార్ లింక్ చేయడానికి వెబ్సైట్ ఐ ఓపెన్ చేయాలి. హోమ్ పేజీలో 'క్విక్ లింక్స్' కింద 'లింక్ ఆధార్'పై క్లిక్ చేయాలి.పాన్, ఆధార్ నంబర్లను ఆధార్ ఉన్న విధంగానే పేరును ఎంటర్ చేయాలి. తర్వాత ఐ 'వ్యాలిడేట్'పై క్లిక్ చేయాలి. ఆధార్-రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ కు వచ్చిన ఓటీపీ నంబర్ ను ఎంటర్ చేయాలి. గతంలో ముగిసిన గడువు తేదీల తర్వాత లింక్ ప్రక్రియ చేస్తుంటే, ఈ-పే ట్యాక్స్ ఐ ద్వారా రూ.1,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అనంతరం కన్ఫర్మేషన్ మెసేజ్ కనిపిస్తుంది. ఐ పోర్టల్లో స్టేటస్ అప్డేట్ అవడానికి సాధారణంగా 3-5 పని దినాలు పడుతుంది. ఆ తర్వాత, విజయవంతంగా పాన్, ఆధార్ అనుసంధానం జరిగిందని నిర్ధారణ కోసం పోర్టల్లో పాన్-ఆధార్ లింక్ స్టేటస్ ను తనిఖీ చేసుకోవచ్చు.

**స్టేటస్ అప్డేట్ కోసం :** ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత.. స్టేటస్ చెక్ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. ఐ దీనికోసం ఆదాయపు పన్ను అధికారిక వెబ్సైట్లో 'లింక్ ఆధార్ స్టేటస్'పై క్లిక్ చేయాలి. అనంతరం పాన్, ఆధార్ వివరాలను ఎంటర్ చేసి 'లింక్ ఆధార్ స్టేటస్'ను క్లిక్ చేయాలి. అనుసంధానం పూర్తయి ఉంటే, లింక్ అయినట్లు మెసేజ్ కనిపిస్తుంది. లేకుంటే మీ రిక్వెస్ట్ వ్యాలిడేషన్ కోసం పంపినట్లు చూపిస్తుంది.

# తెలంగాణలో తగ్గిన నేరాలు

- గతేడాదితో పోల్చితే 2.33 శాతం తగ్గిన క్రైం రేటు
- వార్షిక నివేదిక-2025 విడుదల చేసిన డీజీపీ శివధర్ రెడ్డి
- ఈసారి 2,28,695 కేసులు నమోదు
- సైబర్ క్రైం సైతం తగ్గుముఖం
- ఫోన్ల రికవరీ లో దేశంలోనే టాప్




తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో ఈ ఏడాది నేరాల సంఖ్య 2.33 శాతం తగ్గిందని వెల్లడించారు. ఇవాళ ఆయన తెలంగాణ పోలీస్ వార్షిక నివేదిక-2025ను ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతేడాది 2.34,158 కేసులు నమోదు ఐతే 2025 లో 2,28,695 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. బీఎన్ఎస్ కేసులు 2024లో 1,69,477 కేసులు నమోదు కాగా ఈసారి 1,67,018 నమోదు అయ్యాయని ఇవి గతేడాదితో పోలిస్తే 1.45 శాతం తగ్గాయని తెలిపారు. నేర నిరూపణ శాతం 3.09 శాతం పెరిగిందని, ఇది గతేడాది 35.63 శాతం ఉంటే ఈ ఏడాది 38.72 శాతం ఉందని పేర్కొన్నారు. వీటిలో నాలుగు కేసుల్లో మరణశిక్ష పడిందని, 216 కేసుల్లో 320 మందికి యావజ్జీవ శిక్ష పడిందని చెప్పారు.

మొత్తం 141 పోక్సో కేసుల్లో ఈ ఏడాది 154 మంది నిందితులకు జీవిత ఖైదు విధించ బడిందని, 3 కేసులో నిందితులకు మరణశిక్ష పడిందని తెలిపారు. 28 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో 53 మంది నిందితులకు జీవిత ఖైదు పడిందని వివరించారు. ఈ ఏడాది పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం తోపాటు, మిస్ వరల్డ్ పోటీలు, ఫుట్బాల్ ఆటగాడు మెస్సీ ప్రోగ్రాం అలాగే వరదలు వంటి విపత్తుల సమయంలో తెలంగాణ పోలీస్ సమర్థ వంతంగా పని చేసిందని డీజీపీ పేర్కొన్నారు.

**509మంది మావోయిస్టుల లొంగుబాటు..** ఈ ఏడాది 509 మంది మావోయిస్టులు లొంగి పోయారని, వీరిలో 23 మంది తెలంగాణకు చెంది. నవారు ఉన్నారని డీజీపీ వెల్లడించారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ 3 శాతం తగ్గిందన్నారు. సైబర్ నేరాలు జాతీయ స్థాయిలో 41 శాతం పెరగగా తెలంగాణలో మాత్రం తగ్గాయని తెలిపారు. ఆర్థిక నేరాలు 21 శాతం తగ్గాయని, ఫోన్ల రికవరీ విషయంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని, రోజుకు సగటున111 ఫోన్లు రికవరీ అవుతున్నా యని వెల్లడించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ ఏడాది వచ్చిన వరదల సమయంలో సమర్థవంతంగా పని చేసి ప్రాణనష్టం లేకుండా చూశారన్నారు. మరోవైపు డ్యూటీ మీట్ అండ్ స్పోర్ట్స్ ఈవెంట్లలో తెలంగాణ పోలీసులు తమ సత్తా. చాటారని డీజీపీ గుర్తు చేశారు. జార్ఖండ్లో నిర్వ హించిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో 18 పతకాలతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు. ప్రపంచ పోలీస్ ఫైర్ గేమ్స్ లోనూ 10 పతకాలతో సత్తా చాటారని పేర్కొన్నారు.

**సైబర్ క్రైమ్ కేసుల్లో 23 శాతం రికవరీ..** ఈ ఏడాది సైబర్ క్రైమ్ కేసుల్లో రికవరీ 23 శాతం పెరిగిందని, రూ.246 కోట్లు రికవరీ చేశామని డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. 24, 498 మంది బాధితులకు రూ.159.65 కోట్లు రిఫండ్ చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హత్యలు 8.76 శాతం తగ్గాయని. లైంగిక దాడులు 13.45శాతం, దోపిడీలు 27 శాతం, దొంగతనాలు 9.1 శాతం తగ్గాయని తెలిపారు. నమ్మక ద్రోహం కేసులు 23 శాతం పెరిగాయని వెల్లడించారు. వరకట్నం కోసం మహిళల హత్యలు 2 శాతం తగ్గాయని, వారి భద్రత కోసం షీటీం లు యాక్టివ్ గా పని చేస్తున్నాయన్నారు.

# రూపాయికి రక్షణ




అవసరమైన చర్యలు చేపడుతూ రక్షణ కవచంలా నిలుస్తున్న ఆర్బీఐ భారత రూపాయి విలువ గత కొన్ని నెలలుగా ఒత్తిడికి లోనవుతోంది. అందుకు అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి. అమెరికా వాణిజ్య సుంకాల పెంపు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ.. వంటివి చాలా కారణాలున్నాయి. ఈ క్రమంలో రూపాయి మరింత నేల చూపులు చూడకుండా ఉండేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బీఐ) చురుకైన చర్యలు చేపట్టింది. ప్రస్తుతం (డిసెంబర్ 2025 నాటికి) భారత రూపాయి విలువ అమెరికన్ డాలర్ తో పోలిస్తే చారిత్రక కనిష్ట స్థాయిలకు చేరుకుంది. ఇటీవలి కాలంలో రూపాయి విలువ రూ.91 మార్కును తాకి స్వల్పంగా పుంజుకుంది. ఈ తీవ్ర ఒడిదుడుకులను అరికట్టడానికి ఆర్ బీఐ తన వద్ద ఉన్న విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఉపయోగించి మార్కెట్లో డాలర్లను విక్రయిస్తోంది.తాజా అధికారిక సమాచారం ప్రకారం, ఐ రూపాయి విలువను కాపాడేందుకు ఆర్బీఐ భారీ స్థాయిలో డాలర్లను విక్రయించింది. అక్టోబర్ నెలలో వికరంగా 11.9 బిలియన్ డాలర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించింది. రూపాయి విలువ రూ.89 మార్కును దాటకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టింది కానీ అంతర్జాతీయ పరిస్థితులు దృష్ట్యా రూపాయి విలువ రూ.91కు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ వరకు ఆర్బీఐ దాదాపు 34.5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2.91 లక్షల కోట్లు) విలువైన డాలర్లను అమ్మి రూపాయి పతనాన్ని అదుకుంది. డిసెంబర్ 12, 2025 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 688.95 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సెప్టెంబర్ 2024లో ఉన్న 704 బిలియన్ డాలర్ల గరిష్ట స్థాయి నుంచి కొంత తగ్గినప్పటికీ, ఇప్పటికీ ఇవి దేశానికి పటిష్టమైన రక్షణ లను కల్పిస్తున్నాయి.

**రూపాయి బలహీనపడటానికి కారణాలు** : ట్రంప్ ప్రభుత్వ సుంకాల పెంపు భారత ఎగుమతులపై ప్రభావం చూపడం రూపాయి. బలహీనతకు ఒక కారణం. ఈ ఏడాది విదేశీ సుదుపరులు భారత మార్కెట్ల నుంచి సుమారు 17 బిలియన్ డాలర్లను వెనక్కి తీసుకోవడం రూపాయిపై ఒత్తిడి పెంచింది. అంతర్జాతీయ మార్కెట్ లో చమురు ధరల పెరుగుదల వల్ల మన దేశం ఎక్కువ డాలర్లను చెల్లించాల్సి రావడం రూపాయి విలువను తగ్గిస్తోంది. ఆరీఐ చర్యల పర్యావసానాలు రూపాయి ఒక్కసారిగా పడిపోతే దిగుమతి చేసుకునే వస్తువుల (పెట్రోల్, ఎలక్ట్రానిక్స్) ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగే అవకశం ఉంది. ఆరీలు జోక్యం వల్ల ఈ ధరలు అదుపులో ఉంటాయి. రూపాయి విలువ మరీ అస్థిరంగా ఉంటే విదేశీ పెట్టుబడిదారులుఆందోళన చెందే ప్రమాదం ఉంటుంది. అరబీఐ నియంత్రణ వారిలో నమ్మకాన్ని పెంచుతుంది...

**ప్రతికూలతలు** : డాలర్లను విక్రయించడం వల్ల దేశ విదేశీ మారక నిల్వలు క్రమంగా తగ్గుతాయి. ఇది భవిష్యత్తులో వచ్చే ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కోవడంలో ఆటంకం కావచ్చు, ఆర్బీఐ డాలర్లను అమ్మడం వల్ల మార్కెట్లో లో నగదు లభ్యత తగ్గుతుంది. దీన్ని సర్దుబాటు చేసేందుకు ఆర్బీఐ ఇటీవల రూ.2.90 లక్షల కోట్ల అక్విడిటీ లభ్యత చర్యలను ప్రకటించింది. భారత రూపాయి ఒడిదుడుకులకు లోనవుతున్నప్పటికీ, ఆర్బీఐ తన వద్ద ఉన్న అపారమైన విదేశీ మారక నిల్వలతో రక్షణ గోడలా నిలుస్తోంది. కేవలం రూపాయి విలువను పెంచడం కంటే, మార్కెట్లో తీవ్రమైన అస్థిరత లేకుండా చూడటమే ఆర్బీఐ ప్రధాన లక్ష్యమని గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు కుదిరితే రూపాయి మళ్లీ పుంజుకునే అవకాశం ఉంది.

# ఐబొమ్మ రవి కేసులో సంచలన విషయాలు..

- **ముగ్గురు ఫ్రెండ్స్ పేర్లతో ఫేక్ ఐడీలు**
- **రూ.13 కోట్ల అక్రమ లావాదేవీల్లో రూ.3 కోట్లు ఫ్రీజ్**
- **12 రోజుల కస్టడీ తరువాత జైలుకు తరలింపు**
- **త్వరలో మరిన్ని అరెస్టులు**



ఐబొమ్మ వెబ్సైట్ కేసులో కీలక నిందితుడు ఇమ్మడి రవిపై సైబర్ క్రైమ్ పోలీసుల కస్టడీ ముగిసింది. 12 రోజుల కస్టడీ సందర్భంగా అనేక సంచలన అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. తన ముగ్గురు స్నేహితుల పేర్లతో నకిలీ గుర్తింపులు (ఫేక్ ఐడెంటిటీ లు) సృష్టించి రవి అక్రమ లావాదేవీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. వెల్లెల ప్రహ్లాద్ కుమార్ తో పాటు అంజయ్య, కాలి ప్రసాద్ పేర్లతో రవి ఫేక్ ఐడీలు క్రియేట్ చేసినట్లు గుర్తించారు. కడప జిల్లాకు చెందిన వెల్లెల ప్రహ్లాద్ 2007లో అమీర్పేట్ లోని ఓ హాస్టల్లో కలిసి ఉన్న సమయంలోనే అతని టెన్త్ మెమో, ఆధార్ కార్డు వివరాలను సేకరించినట్లు సమాచారం.

ఆ వివరాలతో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, బ్యాంక్ ఖాతాలు తెరిచినట్లు పోలీసులు గుర్తించారు. పేర్లు ప్రహ్లాద్వే అయినప్పటికీ ఫొటో మాత్రం రవిదే ఉంచి నకిలీ డాక్యుమెంట్లు సిద్ధం చేసినట్లు తెలిసింది. అలాగే కరీంనగర్ కు చెందిన అంజయ్య పేరుతోనూ, తన టెన్త్ క్లాస్ మేట్ అయిన కాలి ప్రసాద్ ఆధార్ కార్డు ఉపయోగించి మరికొన్ని ఫేక్ ఐడీ లు రూపొందిం చినట్లు సమాచారం. అయితే పాస్పోర్టు మాత్రం తన అసలు పేరు ఇమ్మడి రవితోనే తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ముగ్గురు స్నేహితుల పేర్లతో పలు వెబ్ సైట్లను కొనుగోలు చేసి బినామీ గా నిర్వహించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. హాస్పిటల్ ఇన్, సప్లయర్స్ ఇన్ వంటి వెబ్సైట్లు ప్రారంభించి నప్పటికీ అవి ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో అనంతరం 'ఐబొమ్మ' వెబ్సైట్ను సృష్టించినట్లు సమాచారం. బెంగళూరు నుంచి ప్రహ్లాద్ ను పిలిపించి రవి ముందే విచారించిన పోలీసులు రవి ఎవరో తనకు తెలీదని పోలీసులకు ప్రహ్లాద్ తెలిపినట్లు సమాచారం. తన పేరుతో రవి పాన్, లైసెన్స్ తీసుకున్నట్లు తెలిసిషాక్కు గురయ్యానని ప్రహ్లాద్ తెలిపారు. రవి కస్టడీలో బ్యాంక్ ట్రాన్సాక్షన్ వివరాలతో లక్షల్లో లావాదేవీలు, డొమైన్ కొనుగోలు, కొనుగోలు, ఐ ఐసీమాస్క్ ఎలా చేస్తున్నారు. సర్వర్ లోడ్ కెపాసిటీ ఎంత ఇన్వెస్ట్మెంట్.. ఎవరెవరు సర్వర్ మైంటైన్ చేస్తున్నారు ఇలా అన్నింటి పై పోలీసులు ఆరా తీశారు. త్వరలోనే పైరసీ రాకెట్లో మరిన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంది. మొత్తం రూ.13 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన సైబర్ క్రైమ్ పోలీసులు అందులో రూ.3 కోట్లను ఫ్రీజ్ చేశారు. మిగిలిన రూ.10 కోట్లను విదేశాల్లో ఖర్చు చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. కస్టడీ ముగిసిన అనంతరం ఇమ్మడి రవిని ఉస్మాని యా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి నాంపల్లి కోర్టుకు తరలించారు. అక్కడి నుంచి చంచల్గూడ జైలుకు తరలించారు.

**ఐబొమ్మతో నాకేం సంబంధం లేదు: రవి** : ఇదిలా ఉండగా, కోర్టుకు తరలిస్తున్న సమయంలో మీడియా ప్రశ్నలకు స్పందించిన ఇమ్మడి రవి.. "ఐబొమ్మకు తనకు ఎలాంటి సంబంధం లేదు" అని పేర్కొన్నారు. పోలీసులు కేసు పెడితే సరిపోదని, ఆధారాలు కూడా కావాలంటూ ఎదురు ప్రశ్నలు వేశారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానంలోనే మాట్లాడు తానంటూ మీడియా ప్రశ్నలను తప్పించుకునే ప్రయత్నం చేశారు.

# జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

## మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం అభ్యర్థన





జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.

డిసెంబర్ 30న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడ

బ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరి చేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

**టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం** : జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, డిసెంబర్ 30న సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

# 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయండి

- **ఆస్ట్రేలియా తరహా చట్టం తెచ్చే అవకాశాన్ని పరిశీలించండి**
- **కేంద్రానికి కీలక సూచన చేసిన మద్రాస్ హైకోర్టు**
- **సోషల్ మీడియా దుష్ప్రభావాల పిటిషన్ కొట్టివేత**
- **అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేయాలని ఆదేశం**




ఆస్ట్రేలియాలో చేసినట్లే 16 ఏళ్లలో పు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయాలని మద్రాస్ హైకోర్టు కేంద్రా నికి సూచించింది. ఈ విషయమై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని తెలిపింది.

ఇలాంటి చట్టం వచ్చే వర కు సోషల్ మీడియా ప్రభావంపై అవేర్నెస్ క్యాంపెయిన్ను అన్ని మా ర్గాల్లో చేపట్టాలని, ఈ ప్రభావానికి లోనవుతున్నవారికి ఈ అవగాహన కార్యక్రమాలు చేరాలనీ అధికారులను ఆదేశించింది. డిసెంబర్ 10వ తేదీన 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేసిన ఆస్ట్రేలియా.. ఇలాంటి నిర్ణయం తీసుకున్న తొలి దేశంగా నిలిచింది. ఆ బాటలోనే నడి చేందుకు పలుదేశాలు ఆసక్తి చూపు తున్నాయి. ఈ నేపథ్యంలోనే మద్రాస్ హైకోర్టులో జస్టిస్ జి. జయచంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్తో కూడిన మధురై బెంచ్ కీలక సూచన చేసింది. సోషల్ మీడియా చెడు ప్రభావాలపై వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని కొట్టేసిన కోర్టు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలని సూ చించింది. సోషల్ మీడియాలో పో ర్నోగ్రఫీ కంటెంట్ చాలా సులభంగా టీనేజర్లకు దొరుకుతోందంటూ ఈ పిల్ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తల్లి దండ్రులకు పేరెంటల్ విండో సేవలు అందుబాటులోకి తెచ్చేలా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లకు కేంద్రం ద్వారా ఆదేశాలిప్పించాలని సదరు పిటిషనర్ డిమాండ్ చేశారు. ఈ సమయంలోనే ఆస్ట్రేలియా తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని కూడా ప్రస్తావించారు. ఈ పిటిషన్ విన్న ధర్మాసనం.. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ రైట్స్, తమి ళనాడు కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సంస్థలకు ఈ విషయంలో అవేర్నెస్ కల్పించాల్సిన బాధ్యత ఉందని అభిప్రాయపడింది.

# ఎకానమీకి కలిసొచ్చిన 2025

- నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా
- రికార్డ్ కనిష్టాలకు తగ్గిన ద్రవ్యోల్బణం, పెరిగిన పన్ను వసూళ్లు
- వాణిజ్య ఒప్పందాల్లో జోరు
- ద్రవ్యోల్బణం 0.25 శాతానికి




2025లో రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. అక్టోబర్లో సీపీఐ 0.25శాతానికి పడిపోయింది. కూరగాయలు, ధాన్యాలు, పప్పుల సప్లయ్ పెరగడంతో, వీటి ధరలు దిగొచ్చాయి. జీఎస్టి తగ్గింపు కూడా ద్రవ్యోల్బణం తగ్గడానికి కారణమయ్యింది. ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్ లో మైనస్ 5.02శాతానికి చేరింది. ఫుడ్, ఫ్యూయల్ను తీసేశాక కొలిచే కోర్ ఇనఫ్లేషన్ మాత్రం 4.3-4.5 శాతం వద్ద ఉంది. గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ మిశ్రమంగా ఉన్నా, భారత ఎకానమీ మాత్రం 2025లో దూసుకుపోయింది. అమెరికా సుంకాలు పెరిగినప్పటికీ, రిటైల్ ద్రవ్యోల్బ ణం రికార్డ్ కనిష్టాలకు దిగొచ్చింది. పన్ను వసూళ్లు పెరగడంతో ఆర్థిక లోటు కొంత తగ్గింది. యునైటెడ్ కింగ్ డమ్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఈఎఫ్టీఏ), న్యూజిలాండ్, ఒమాన్లతో కొత్త వాణిజ్య ఒప్పందాలు కుదిరాయి.

**4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ..** ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం, భారత జీడీపీ 4.187 ట్రిలియన్ డాలర్లకి చేరి జపాన్ ను అధిగమించింది. నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్య వస్థగా ఎదిగింది. దేశీయంగా డిమాండ్ పెరగడం, పెట్టుబడులు వస్తుండడం, ప్రభుత్వ సంస్కరణలతో జీడీపీ పెరుగుతోంది.

**కొనసాగిన వృద్ధి..** అమెరికా సుంకాల ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ 6.6శాతం వృద్ధి అంచనాలతో ముందుకుసాగింది. జులై-సెప్టెంబర్ క్వార్టర్లో జీడీపీ 8.2శాతం పెరిగింది. పండుగల డిమాండ్, వినియోగం పెరగడం తోపాటు ప్రొడక్షన్ ఊపందుకోవడం కలిసొచ్చింది.

డైరెక్ట్ ట్యాక్స్ వసూళ్లు 8 శాతం అప్ నెట్ డైరెక్ట్ ట్యాక్స్ వసూళ్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో రూ.17.04 లక్షల కోట్లకు చేరాయి. కిందటేడాది ఇదేటైమ్లో వచ్చిన రూ.15.78 లక్షల కోట్లతో పోలిస్తే 8 శాతం వృద్ధి నమోదైంది. ఖర్చులు ఎక్కువైనా, ఆదాయం పెరగడంతో ఆర్థిక లోటు కొద్దిగా తగ్గింది. దీంతో వ్యవస్థలో ఆర్థిక కార్యకలాపాలు పెరిగాయి.

**వాణిజ్య ఒప్పందాలు..** యూకేతో 2025 జులైలో సమగ్ర వాణిజ్య ఒప్పం దాన్ని ఇండియా కుదుర్చుకుంది. ఈ దేశానికి వెళ్లే భారత ఎగుమతులపై జీరో టారిఫ్ పడనుంది. ఈఎఫ్టీఏ (స్విట్జర్లాండ్, నార్వే, ఐస్లాండ్, లిచ్టెన్స్టై న్)తో అక్టోబర్ లో వాణిజ్య ఒప్పందాన్ని ఇండియా కుదుర్చుకుంది. రానున్న 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఈ దేశాల నుంచి వస్తాయని అంచనా. న్యూజిలాండ్ టారిఫ్లను తగ్గించుకో వడం, వాణిజ్యం, పెట్టుబడులు పెంచుకో వడానికి ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్టీఏ)ని, ఒమాన్తో కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్ట నర్షిప్ అగ్రిమెంట్ (సీఈపీఏ) ని ఇండియా కుదుర్చుకుంది.

**రూపాయి పతనం..** అమెరికా సుంకాల కారణంగా 2025లో రూపాయి విలువ డాలర్ తో పోలిస్తే 4-5శాతం పతనమైంది. జన వరిలో 86.23 నుంచి డిసెంబర్లో 91కి పడింది. ఇది 2022 తర్వాత అత్యంత బలహీన ప్రదర్శన.

**గ్లోబల్ అంచనాలు..** వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్, ఓఈసీడీ, ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ వంటి సంస్థలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండియా జీడీపీ వృద్ధి రేటు 6.2 శాతం నుంచి 6.7 శాతం మధ్య ఉంటుందని అంచనా వేశాయి.

# సర్కారు భవనాల్లోకి అద్దె ‘బడులు’!

- 155 గవర్నమెంట్ స్కూళ్లు కిరాయి ఇండ్లలోనే
- అందులో 105 హైదరాబాద్ జిల్లాలోనే
- జనవరి నెలాఖరుకల్లా షిఫ్ట్ చేయాలని డైరెక్టరేట్ ఆదేశం



రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న గవర్నమెంట్ స్కూళ్లను తక్షణం ఖాళీ చేయించేందుకు స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు సిద్ధమయ్యారు. ఏళ్ల తరబడి కిరాయి భవనాల్లో నడుస్తున్న బడులకు చెక్ పెడుతూ.. జనవరి నెలాఖరుకల్లా వాటిని ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆదేశాలు జారీ చేసింది. దీనికి అనుగుణంగా ప్రత్యామ్నాయ భవనాలను సిద్ధం చేయాలని ఆయా డీఈఓలకు స్పష్టం చేసింది.

రాష్ట్రంలోని 16 జిల్లాల్లో మొత్తం 155 గవర్నమెంట్ స్కూళ్లు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇందులో సింహభాగం రాజధానిలోనే ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలోనే అత్యధికం గా 105 పాఠశాలలు కిరాయి భవనాల్లో నడుస్తుండగా.. మిగిలిన 15 జిల్లాల్లో 50 స్కూళ్లు ఉన్నాయి. ఇప్పటికే జనవరి 31 లోగా అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీ చేసి, ఖాళీగా ఉన్న సర్కారు భవనాల్లోకి షిఫ్ట్ కావాలని సర్కారు ఆదేశించింది. దీనికి అనుగుణంగానే స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. ఆయా బడులను దగ్గరలోని సర్కారు భవనాల్లోకి లేదా దగ్గర్లోని బడుల్లో ఖాళీగా గదులు ఉంటే వాటిలో షిఫ్ట్ చేసే యోచనలో జిల్లా అధికారులున్నారు. దీని ద్వారా ప్రభుత్వంపై అద్దె భారం బాగా తగ్గనున్నది.

**లోకల్ బాడీ స్కూళ్లు మరో వంద ?** కేవలం గవర్నమెంట్ స్కూళ్లలోనే కాకుండా.. జిల్లా పరిషత్, మండల పరిషత్ పరిధిలోని లోకల్ బాడీ స్కూళ్లు కూడా కొన్ని జిల్లాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు చెప్తున్నారు. సుమారు 75 నుంచి వంద వరకూ ఉండే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అయితే, అవి జిల్లా పరిషత్ ఆధీనంలో ఉండటంతో వాటి వి వరాలను విద్యా శాఖ అధికారులు సేకరిస్తున్నారు. వాటిని కూడా సొంత భవనాల్లోకి లేదా ప్రత్యామ్నాయ సర్కారు స్థలాల్లోకి మార్చే యోచనలో ఉన్నారు.

**డైరెక్టరేట్లోకి గురుకుల సొసైటీ..** ప్రస్తుతం నాంపల్లిలో తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ సొసైటీ (టీఆర్ఐఎస్) ప్రధాన కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతోంది. సర్కారు ఆదేశంతో దీన్ని సైఫాబాద్లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ కాంప్లెక్స్ లోకి మార్చాలని యోచిస్తున్నారు. ఒకే ప్రాంగణంలో విద్యా శాఖ విభాగాలు ఉంటే పర్యవేక్షణ సులభమవడంతో పాటు అద్దె కూడా ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# ఎయిమ్స్ మోడల్లో టిమ్స్ !

- టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఢిల్లీ ఎయిమ్స్ తరహా వైద్య సేవలకు ప్రభుత్వం కసరత్తు
- ఎయిమ్స్ లో స్టడీ కోసం త్వరలో ఢిల్లీకి మెడికల్ ఆఫీసర్ల టీమ్
- క్రౌడ్ మేనేజ్మెంట్, పేషెంట్ కేర్, ఎమర్జెన్సీ సేవలపై ఫోకస్
- ఇప్పటికే సిటీలోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో శానిటేషన్పై స్టడీ
- త్వరలోనే అందుబాటులోకి రానున్న సనత్ నగర్ టిమ్స్




హైదరాబాద్ నలువైపులా రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టీమ్స్) హాస్పిటల్స్ నిర్వహణపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఎల్బీనగర్, సనత్ నగర్, అల్వాల్లో నిర్మిస్తున్న టిమ్స్ తోపాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కసరత్తు చేస్తున్నది. ఈ హాస్పిటల్స్ లో కార్పొరేట్ స్థాయి వసతులు, ఎయిమ్స్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా హాస్పిటల్స్ మేనేజ్ మెంట్ పై స్టడీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధి కారుల టీమ్ త్వరలో ఢిల్లీకి వెళ్లనుంది. దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ హాస్పిటల్ అయిన ఢిల్లీ ఎయిమ్స్ ను సందర్శించి.. అక్కడి పేషెంట్ కేర్, క్రౌడ్ మేజేజ్ మెంట్, ఎమర్జెన్సీ వైద్య సేవలను అధికారులు పరిశీలించనున్నారు. కాగా, ఇప్పటికే టిమ్స్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. సనత్ నగర్ టిమ్స్ ను త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు పనులను స్పీడప్ చేశారు.

**క్రౌడ్ను మేనేజ్ చేస్తూ.. మెరుగైన వైద్య సేవలు** : ఢిల్లీ ఎయిమ్స్ లో సుమారు 2,400 బెడ్స్ ఉన్నాయి. 42 స్పెషాలిటీ సేవలు అందుతున్నాయి. రోజుకు సుమారు 15 వేల ఓపీలు నమోదవుతున్నది. ఇంత రద్దీ ఉన్నప్పటి కీ.. ప్రజలకు ఎలాంటి ఆటంకం లేకుండా అక్కడ వైద్య సేవలు అందిస్తున్నారు. టిమ్స్ ప్రభుత్వ హాస్పిటల్స్ కాబట్టి ఇక్కడ పేషంట్స్ తాకిడి ఎక్కువగా ఉంటుంది. వేలాదిగా పచ్చే జనాన్ని కంట్రోల్ చేస్తూనే.. క్వాలిటీ వైద్యం ఎలా అందించాలి? క్యూలైన్ల పద్ధతి, సెక్యూరిటీ గార్డుల మోహరింపు ఎలా ఉంది? ఓపీ మేనేజ్మెంట్ అవుట్ పేషెంట్ విభాగానికి వచ్చే వారికి టోకెన్ సిస్టమ్, వెయిటింగ్ హాల్స్, డాక్టర్ల వద్దకు పంపించే విధానం ఎలా ఉందో పరిశీలించనున్నారు. వార్డుల్లో చేరిన పే షెంట్లకు నర్సింగ్ సేవలు, డాక్టర్ల రౌండ్స్, అటెండర్లను కంట్రల్ చేసే విధానాన్ని పరిశీలించనున్నారు. ప్రమా దాలు జరిగినప్పుడు వచ్చే ఎమర్జెన్సీ కేసులను ఎలా హ్యాండిల్ చేస్తున్నారు? గోల్డెన్ అవర్ లో ట్రీట్మెంట్ ప్రొసీజర్స్ ఏంటి? అనే అంశాలను పరిశీలించనున్నా రు. స్టడీ ఆధారంగా మన టిమ్స్ లో వాటి ఇంప్లిమెంటే షన్ దిశగా చర్యలు తీసుకోనున్నారు.

**ఇప్పటికే సిటీలో కార్పొరేట్ స్టడీ పూర్తి** నాలుగు టిమ్స్ హాస్పిటల్స్ లో శానిటేషన్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్లాన్ తో వెళ్తున్నది. ఇప్పటికే హైదరాబాద్ లోని యశోద, అపోలో, ఏఐజీ వంటి వాటివి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సందర్శించారు. అక్కడ ప్రధానంగా శానిటేషన్, సెక్యూరిటీ, హౌస్ కీపింగ్ వ్యవస్థలను స్టడీ చేశారు. ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నరు? వాళ్ల జీతాలు? షిఫ్టులు వివరాలు తెలుసుకున్నారు. ఆ స్టడీ పూర్తికావడంతో.. ఇప్పుడు అతిపెద్ద ప్రభుత్వ హాస్పిటల్ నిర్వహణను చూసేందుకు అధికారుల టీమ్ ఢిల్లీకి వెళ్తున్నరు. ఎయిమ్స్ సందర్శన ముగిశాక.. కార్పొరేట్ హాస్పిటల్స్ లో శానిటేషన్ మోడల్, ఎయిమ్స్ పేషెంట్ కేర్ మోడల్ రెండింటినీ కలిపి ఒక రిపోర్టును ప్రభుత్వానికి అందజేయనున్నారు. దీని ఆధారంగానే రాబోయే టిమ్స్ హాస్పిటల్స్ లో స్టాఫ్ రిక్రూట్మెంట్, మేనేజ్ మెంట్ విధివిధానాలు ఖరారు కానున్నాయి

# ఉన్నత చదువుల కోసం కెనడాకే మొగ్గు

- మన దేశం నుంచి విదేశాలకు ఏటా12 లక్షల మంది స్టూడెంట్లు
- వీరిలో కెనడాకే 4.5 లక్షల మంది
- ఆ తర్వాత స్థానాల్లో యూఎస్, యూకే, జర్మనీ




విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళుతున్న యువత ఎక్కువగా కెనడాకే మొగ్గు చూపుతున్నారు. తమ ఫస్ట్ ఛాయిస్ గా కెనడాను ఎంచుకుంటున్నారు. గతంలో అమెరికా మొదటి ప్లేస్ లో ఉండగా డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్ అయినప్పటి నుంచి అక్కడి పరిస్థితులు అనుకూలంగా లేకపోవటంతో ఫస్ట్ ప్లేస్ లోకి కెనడా వచ్చింది. ఆ తరువాత బ్రిటన్, ఆస్ట్రేలియా, జర్మనీ, యుఏఈ, రష్యా దేశాలకు మన స్టూడెంట్లు ఎక్కువగా వెళుతున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించిన లెక్కలు చెబుతు న్నాయి. కెనడాలోని కాలేజీలు, యూనివర్సి టీల్లో ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ ఫీజు, మంచి కోర్సులు, పోస్ట్ గ్రాడ్యు యేషన్ వర్క్ పర్మిట్ (పీజీడ బ్ల్యూపీ) అవకాశం ఉండటంతో ఎక్కువ మంది భారతీయులు కెనడాకు వెళుతున్నారు. కెనడాలో స్టడీ పూర్తయిన తరువాత 3 సంవత్సరాల వరకు వర్క్ పర్మిట్. ఆ తర్వాత ఎక్స్ ప్రెస్ ఎంట్రీ ద్వారా పీఆర్ పొందే అవకాశం ఉంటుంది. ఐటీ, నర్సింగ్, ఇంజనీరింగ్, హాస్పిటాలిటీ రంగాల్లో డిమాండ్ బాగా ఉండటంతోపాటు ఫ్రెషర్ లకు మంచి జీతాలు వస్తుండటంతో ఎక్కువ మంది ఆ దేశానికే వెళుతున్నారని కన్సల్టెన్సీల నిర్వాహకులు చెప్తున్నారు.

**ఏటా 12 లక్షల మంది విద్యార్థులు** : భారత్ నుంచి ఉన్నత విద్య కోసం ఏటా విదేశాలకు వెళ్లే స్టూడెంట్ల సంఖ్య 12 లక్షల వరకు ఉందని విదేశాంగ శాఖ అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇందులో సుమారు 40% (4,27,000) మంది కెనడాకు వెళ్లారు. ఇండియన్ స్టూడెంట్ల విషయంలో 2020 నుంచి ఇప్పటివరకు కెనడాయే నంబర్ వన్ ప్లేస్ లో ఉంది. ఆ తరువాత అమెరికాకు 3.37 లక్షలు, బ్రిటన్ కు 1,85,000, ఆస్ట్రేలియాకు 1.22,000 మంది మన స్టూడెంట్లు వెళుతున్నట్లు ఈ లెక్కలు వెల్లడించాయి.

**2016 నుంచి పెరిగిన డిమాండ్ :** ఇండియా నుంచి 2016 లో ఉన్నత చదవుల కోసం అత్యధిక మంది అమెరికా వెళ్లగా, కెనడా రెండో ప్లేస్ లో ఉంది. తర్వాత 2020 నుంచి ఈ ఏడాది వరకు కెనడా మొదటి ప్లేస్ లో కొనసాగుతోంది. అయితే, కెనడా ప్రభుత్వం కొత్త కోటా సిస్టమ్ ప్రకారం వీసాల సంఖ్యను తగ్గించింది. దీంతో కొందరు యూత్ ఇప్పుడు ఆస్ట్రేలియా, యూకే, జర్మనీ, ఐర్లాండ్ వైపు మళ్లుతున్నారు. అయినా భారతీయులు ఇప్పటికీ కెనడాలో అతిపెద్ద ఇమ్మిగ్రెంట్ గ్రూప్గానే ఉన్నారు. 2025 నాటికి కూడా కెనడాకు ఇండియానే అతిపె ద్ద ఇమ్మిగ్రెంట్ సోర్స్ కంట్రీగా ఉంది. అమెరికాలో హెచ్ 1బీ వీసా లాటరీ, లాంగ్ వెయిట్ టైమ్స్ (గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాలు), ఆస్ట్రేలియాలో కూడా కఠినమైన పాయింట్స్ సిస్టమ్ ఉండటంతో ఓపెన్ పాయింట్ బేస్ట్ సిస్టమ్ ఉన్న కెనడా వైపే

ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. అమెరికా, బ్రిటన్ కంటే కెనడాలో తక్కువ ఫీజు ఉండటంతో పాటు పార్ట్ టైమ్ జాబ్ చేసుకునేందుకు, స్కాలర్ షిప్ కు అవకాశం ఉంది. కెనడాలో బటీ, హెల్త్కేర్, ఇంజనీరింగ్ రంగాల్లో డిమాండ్ ఎక్కువ ఉందని, భారతీయ నిపుణులకు ఏడాదికి రూ.30 లక్షల వేతనం ఉంటుందని కన్సల్టెన్సీల నిర్వాహకులు చెబుతున్నారు.

**అమెరికా, ఆస్ట్రేలియాకు తగ్గుతున్న డిమాండ్** : ఉన్నత చదువుల కోసం అమెరికా, ఆస్ట్రేలియాకు వెళ్లే భారతీయుల సంఖ్య తగ్గుతోంది. ఇది ప్రధానంగా వీసా పాలసీలు, ఇమ్మిగ్రేషన్ నియంత్రణలు, ఆర్థిక కారణాల వల్ల జరుగుతోంది. అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ప్రభుత్వ ఇమ్మిగ్రేషన్ పాలసీల ప్రభావం వీటిపై ఎక్కువగా ఉంది. వీసా ఇంటర్వ్యూలు సస్పెండ్ చేయడం, సోషల్ మీడియా స్క్రూటినీ, హెచ్ 1బీ వీసా ఫీజును పెంచడం ప్రధాన కారణా లుగా ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ బ్యాక్ లాగ్స్, సోషల్ మీడియా ప్రొఫైల్స్ పబ్లిక్ చేయాల్సి రావడం తో ఈ ఏడాది అమెరికా వెళ్లిన ఇండియన్ స్టూడెంట్ల సంఖ్య 44 శాతం తగ్గింది. ఇక ఆస్ట్రేలియాలో స్టూడెంట్ వీసాలు గత ఏడాది 38 శాతం తగ్గగా, ఇండియన్ స్టూడెంట్ల సంఖ్య 13 శాతం తగ్గింది.

**కెనడాలో సిటిజన్ షిప్ చాలా ఈజీ** : అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్ దేశాలతో పోలిస్తే కెనడాలో పర్మినెంట్ రెసిడెంట్ హోదా పొందటం చాలా సులభం. 2 ఏళ్లు చదువు పూర్తయితే 3 ఏళ్లు వర్క్ పర్మిట్ ఇస్తారు. తరువాత పర్మినెంట్ రెసిడెంట్ (పీఆర్)గా 5 ఏళ్లు చాన్స్ ఇస్తారు. అక్కడ సిటిజన్ షిప్ పొందటం చాలా ఈజీ. ఇతర దేశాలతో పోలిస్తే కెనడా యూనివర్సిటీల్లో ఫీజులు కూడా తక్కువగా ఉన్నాయి. కెనడాలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు యూబీ సీ(ది యూనివర్సిటీ ఆఫ్ బ్రిటీష్ కొలంబియా).. కంప్యూటర్ కోర్సులకు బీసీఐటీ (బ్రిటీష్ కొలంబియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) టాప్ యూనివర్సిటీలుగా ఉన్నాయి. ఇవి ఇండి యాలోని ఐఐటీలు, ఐఐఎంలతో సమానంగా ఉంటాయి. కెనడా యూనివర్సిటీలో సీటు వస్తే స్కాలర్ షిప్ తో పాటు పార్ట్ టైమ్ జాబ్స్ కు ఎక్కువ అవకాశాలు ఉంటాయి.ఇక కంపెనీలు సైతం వివిధ ప్రాజెక్టుల కోసం కెనడాలో వర్క్ చేసేందుకు ఇండియన్లను తీసుకువస్తున్నాయి.. రాఘువేంద్ర, కెనడాలో చదువుతున్న హైదరాబాద్ వనస్థలిపురం స్టూడెంట్.

# పాలమూరు జిల్లాలో దారుణం

## మానసిక దివ్యాంగురాలిపై లైంగికదాడి
## కోతి కరవడంతో విషయం వెలుగులోకి..



పాలమూరు జిల్లాలో మరో దారుణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మానసిక దివ్యాంగురాలిపై లైంగికదాడి జరగ్గా.. ఆమెకు కోతి కరిచాక ఆస్పత్రికి తీసుకెళ్లడంతో విషయం బయటపడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భూత్పూర్ మండలంలోని గ్రామానికి చెందిన మానసిక ది వ్యాంగురాలిని అదే గ్రామానికి చెందిన పరమేశ్ బెదిరించి పలుమా ర్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇటీ వల ఆమెకు కోతి కరవడంతో కు టుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకె ళ్లారు. వైద్యులు ఆమెకు వైద్య పరీక్ష లు నిర్వహించి గర్భం దాల్చినట్లు నిర్ధారించారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మానసిక దివ్యాంగురాలిని నిలదీయగా.. పరమేశ్ అనే వ్యక్తి బెదిరించి పలు మార్లు అత్యాచారానికి పాల్పడినట్లుపేర్కొంది. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పరిహారంపై 'పంచాయితీ'!** మానసిక దివ్యాంగురాలిని వివాహం చేసుకోవాలని లేదా రూ.15 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని బంధువులు డిమాండ్ చేసినట్లు తెలిసింది. అయితే తనకు వివాహ మైనందున వివాహం చేసుకోలేనని, పరిహారం ఇస్తానని పరమేశ్ అంగీక రించినట్లు సమాచారం. కాగా, పెద్దలు కలగజేసుకొని రూ.9 లక్షలు పరిహారం ఇచ్చేటట్లు ఒప్పందం కుదిర్చినట్లు చర్చ జరుగుతున్నది. అయితే సమస్య ఎంతకు తీరకపో వడంతో ఈ పంచాయితీ డిసెంబర్ 25న పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది.

# హైడ్రా చెరువుల వద్ద 'కైట్ ఫెస్టివల్'

- **జనవరి 11 నుంచి 13 వరకు వేడుకలు**
- **ప్రముఖులు, క్రీడాకారులను ఆహ్వానించండి**
- **హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

వచ్చే సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ నగరంలో పునరుద్ధరించిన చెరువుల వద్ద జనవరి 11, 12, 13వ తేదీల్లో పతంగుల పండగ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా కమిషనర్రంగనాథ్ కు ఆదే శించారు. డిసెంబర్ 25న ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ ప్రక్రియను ప్రజల ముందుకు మరింతగా తీసుకపోవడానికి సంక్రాంతి పండగ సందర్భంగా జరిగే కైట్ ఫెస్టివల్ను ఉపయోగించు కోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైడ్రా పున రుద్ధరించిన చెరువు ప్రాంతం ఏ విధంగా ఉండేదో ప్రజలకు తెలుస్తుం దని, హైడ్రా కార్యక్రమాల పట్ల మరింత అవగాహన కలుగుతుందని, అపోహాలు తొలుగుతాయని తెలిపారు. హైడ్రాపై జరుగుతున్న తప్పుడు ప్రచారానికి చెక్పెట్టొచ్చనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహించా లని నిర్ణయించారు. పర్యాటక శాఖతో కలిసి ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించాలని రేవంత్ రెడ్డి హైడ్రా కమిషనరు రంగనాథ్ కు సూచించారు. హైటెక్ సిటీ సమీపంలోని తుమ్మిడికుంటలో ఐటీ ప్రముఖులు, ఉద్యోగులను కైట్ ఫెస్టివల్ కు ఆహ్వానించాలని, కూకట్ పల్లి నల్లచెరువు చెరువు వద్ద సినీ ప్రముఖులు, రాజేంద్రనగర్ బురుకుద్దీన్ చెరువు వద్ద క్రీడాకారులతో పతంగుల పండగ నిర్వహించాలని కోరారు.



# బెట్టింగ్ కు మరో యువకుడు బలి

## లక్ష పోగొట్టుకుని సూసైడ్


ఆన్ లైన్ బెట్టింగ్ లో లక్ష రూపాయలను పోగొట్టుకోవడంతో మనస్తాపానికి గురైన స్టూడెంట్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన వాస్పూరి విక్రమ్ (20) నారాయణగూడ లోని బీజేఆర్ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతడు ఇంటి నుంచి సుమారు లక్ష రూపాయలను తీసుకుని ఫన్ ఇన్ ఎక్స్చేంజ్ అనే ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లో పెట్టుబడి పెట్టి ఆ మొత్తం డబ్బులను కోల్పోయాడు. డబ్బుల గురించి తల్లిదండ్రులు ప్రశ్నిస్తారనే భయంతో డిసెంబర్ 23న సాయంత్రం పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు అతడిని వెంటనే చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమం లోనే అక్కడ చేర్చగా డిసెంబర్ 25న ఉదయం చికిత్స పొందుతూ విక్రమ్ మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ ఘటనపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జీసీ లింక్పై ఏపీ కుట్రలు!

- ఇచ్చంపల్లి నుంచి లింక్ చేయొద్దని కేంద్రం ముందు వాదన
- పోలవరం- నల్లమలసాగర్ లింక్ ద్వారా నీటిని తీసుకెళ్లాలని ప్రతిపాదన
- పోలవరం ప్రాజెక్ట్ స్కోప్ ఎట్ల మారుస్తరని మన అధికారుల ఆగ్రహం
- విభజన చట్టం ప్రకారం మార్చడానికి అవకాశమే లేదని స్పష్టీకరణ
- ఢిల్లీలో ఎన్ డబ్ల్యూడీఏ మీటింగ్ లో ఘాటు వాదనలు

గోదావరి–కావేరి లింక్పైనా ఏపీ కుట్రలు ఆపడం లేదు. ఇప్పటికే జాతీయ ప్రాజెక్ట్ హోదా ఉన్న పోలవరం ప్రాజెక్ట్ స్కోప్ను మార్చేస్తున్న పొరుగు రాష్ట్రం.. పోలవరం–నల్లమలసాగర్ లింక్ రూపంలో ప్రాజెక్టును ముందుకేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా ఇచ్చంపల్లి నుంచి గోదావరి–కావేరి లింక్ (జీసీ లింక్)ను చేపట్టవద్దని కేంద్రం ముందు అడ్డంగా వాదించింది. ప్రస్తుతం ఏపీ చేపడుతున్న పోలవరం – నల్లమలసా గర్ ద్వారానే గోదావరి–కావేరి లింకు చేపట్టాలని వితండవాదం చేసింది. ఎలాగూ మహానది గోదావరి కావేరి లింక్ చేస్తున్నారు కాబట్టి.. ఇచ్చంపల్లి నుంచి లింక్ చేయాలనుకున్న ప్రతిపాదనను విరమించుకోవాలని కేంద్రాన్ని కోరింది. డిసెంబర్ 23న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్పాటిల్ నేతృత్వం లో నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఎన్ డబ్ల్యూడీఏ) 39వ యాన్యువల్ జనరల్ మీటింగ్, 24వ ఇంటర్ లింకింగ్ స్పెషల్ కమిటీ మీటింగ్ ను కలిపి నిర్వహించారు. ఈ మీటింగ్ క్కు తెలంగాణతో పాటు ఏపీ, నదుల అనుసంధానంలో భాగమైన రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ అధికారులు.. పోలవరం నుంచి గోదావరి– కావేరిని లింక్ చేసుకుంటే మేలని చెప్పారు. ఎలాగూ తాము ఆ ప్రాజెక్టు చేపడుతున్నాం కనుక.. బనకచర్ల వరకు నీటిని తీసుకెళ్లి అక్కడి నుంచి సోమశిలకు, అటు నుంచి కావేరికి నీటిని తరలించాలని వాదించినట్టు తెలిసింది. తద్వారా ఆ ప్రాజెక్ట్ ఖర్చునూ కేంద్రం నుంచే తీసుకోవడంతో పాటు.. తెలంగాణకు దక్కా ల్సిన నీటి వాటానూ దోచుకెళ్లే ఎత్తుగడలకు పొరుగు రాష్ట్రం తెరలేపింది. అయితే, ఏపీకి మన అధికారులు దీటుగానే బదులిచ్చారు.

**పోలవరం స్కోప్ ఎట్ల మారుస్తరు..** ఏపీ అడ్డగోలు వాదనలకు తెలంగాణ అధికారులు గట్టిగానే సమాధానమిచ్చారు. పోలవరం నుంచి గోదావరి–కావేరి లింక్ ఎట్లా చేపడతారని ఏపీ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పోలవరం కేంద్రం నిర్మిస్తున్న ప్రాజెక్ట్ అని, విభజన చట్టం ప్రకారం ఆ ప్రాజెక్టు స్కోప్ను మార్చే వీలే లేదని తేల్చి చెప్పారు. పోలవరం నుంచి తీసుకెళ్తే జీసీ లింక్ నేషనల్ పర్ స్పెక్టివ్ ఎలా




అవుతుందని కేంద్రాన్ని నిలదీశారు. అది కేవలం ఏపీ, తమిళనాడు వ్యవహారం మాత్రమే అవుతుందని, అందులో తెలంగాణ, చత్తీస్ గఢ్,ఒడిశాలు భాగం కాకుండా పోతాయని, అలాంట ప్పుడు అది జాతీయ స్థాయి ప్రాజెక్ట్ కాబోదని స్పష్టం చేశారు. మరోవైపు విభజనచట్టంలో పోలవరం ప్రా జెక్ట్ వాస్తవ స్కోప్ ప్రకారమే ప్రస్తుతం నిర్మించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు. దానిని విస్తరించేందుకు గానీ, కెపాసిటీని పెంచు కునేందుకుగానీ అవకాశం లేదని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నుంచి తీసుకెళ్తే 1980 లో జరిగిన చారిత్రక ఒప్పందాలన్నింటినీ తుంగలోకి తొక్కినట్టేనని, వాటన్నింటినీ మార్చాలని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇవన్నీ చేయాలంటే ఏవో రెండు రాష్ట్రాలు అనుకుంటే కాదని, తెలంగాణ సహా సభ్య రాష్ట్రాలను సంప్రదించాలని తేల్చి చెప్పారు. మరోవైపు ఇప్పటికే జీసీ లింక్ కు సంబంధించి మునుపు చెప్పిన అభిప్రాయాలను మరోసారి కేంద్రం ముందు పెట్టారు. తరలించే 148 టీఎంసీల్లో సగం వాటా ఇవ్వడంతో పాటు.. ఇచ్చంపల్లి నుంచి 200 టీఎంసీలు తరలించుకునేందుకు అవకాశం ఇవ్వా లని కోరారు. తెలంగాణ తరపున ఇంటర్ స్టేట్ సీఈ ప్రసాద్, గోదావరి డిప్యూటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్య ప్రసాద్ తదితరులు వాదనలు వినిపించారు.

# కొత్త పంచాయతీలకు కొత్త ఖాతాలు తెరవాలి

## మాన్యువల్ పేమెంట్లకు చాన్స్ లేదు

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన



కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ (ఎస్ఎ ఫ్రీ) సర్దుబాటు కోసం కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్లు బ్యాంక్ ఖాతాలు తెరవాలని పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన సూచించారు.

స్థానిక గ్రామీణ సంస్థలకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ల విడుదల, వినియోగం విషయంలో ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఈ నిధుల వినియోగంలో ఇకపై మాన్యువల్ చెల్లింపుల కు బదులు అన్ని పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్ (పీఎఫ్ఎంఎస్), ఈగ్రామ్ స్వరాజ్ పోర్టల్ ద్వారానే జరపాల్సి ఉంటుందని, అన్ని లావాదేవీలు డిజిటల్ ఫ్లోను పాటించాల్సి ఉంటుందని డిసెంబర్ 23న జడ్పీ సీఈవోలు, డీపీవోలకు పీఆర్ఆర్డీ డైరెక్టర్ సృజన తెలిపారు. "ఖాతాల తెరిచేందుకు గ్రామసభ, సర్వసభ్య సమావేశాల్లో తీర్మానం చేయాలి. రాష్ట్రమ్యాచింగ్ గ్రాంట్ల కోసం ప్రత్యేకంగా ఓ బ్యాంక్ ఖాతా ఉండాలి. ఇతర పథకాల నిధులను (ఉపాధి హామీ, ఇతర పథకాలు) వీటితో కలపకూడదు"అని ఆమె చెప్పారు. కాగా, కొత్త బ్యాంక్ అకౌంట్లు తెరి చేందుకు ఇచ్చిన ఆదేశాల్లో ఉపసర్పంచ్ స్థానంలో పొరబాటున పంచాయతీ కార్యదర్శి అని వచ్చింద న్నారు. అందువల్ల ఈ విషయాన్ని గ్రహించి సవరణ కు ఆదేశాలు ఇచ్చామే తప్ప ఉపసర్పంచ్ చెక్ పవర్ తీసేయలేదని క్లారిటీ ఇచ్చారు.

# ఈ ఏడాది 4 కొత్త ఆస్పత్రులు ప్రారంభం

## వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్, : కొత్తసంవత్సరంలో నాలుగు కొత్త మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. గుండె, కిడ్నీ జబ్బులు, కేన్సర్ వంటి మొండి వ్యాధులకు సైతం పేదలు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం పొందేలా ఈ ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈమేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. బోధనాస్పత్రుల్లో అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చి వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామన్నారు. 2026లో రాష్ట్ర వ్యాప్తంగా వందకుపైగా క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ట్రామా కేర్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# కొత్త ఫీజులా.. పాతవా?

## ఇంజినీరింగ్ ఫీజులపై ఇంకా తొలగని అయోమయం
## ఈ ఏడాది పాత ఫీజులే ఉంటాయని ఇప్పటికే సర్కారు ఉత్తర్వులు

హైకోర్టు ఆదేశాలతో మళ్లీ కొత్త ప్రపోజల్స్ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల పంచాయితీ ఇంకా కొలిక్కి రాలేదు.

ఈ అకాడమిక్ ఇయర్ 2025-26 నుంచి కొత్త ఫీజులు అమల్లోకి వస్తాయా, లేక పాత వాటినే కంటిన్యూ చేస్తారా? అన్న విషయంలో స్టూడెంట్స్, పేరెంట్స్లో అయోమయం నెలకొంది. వాస్తవానికి ఈ ఏడాది పాత ఫీజులనే కొనసాగిస్తామని ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది. కానీ, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో న్యాయస్థానం ఆదేశాల మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో కొత్త ఫీజుల ఖరారుపై అధి కారులు కసరత్తు పూర్తి చేశారు. తెలంగాణ అడ్మిష న్స్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ ఇప్పటికే కొత్త ఫీజుల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపింది. ఆ ఫైల్ ప్రస్తుతం సర్కారు వద్ద పెండింగ్లో ఉంది. ఈ ఏడాది ఇంజినీరింగ్ కాలేజీల్లో 2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాలకు కొత్త ఫీజులను టీఏఎస్ఆర్సీ ఖరారు చేయాల్సి ఉంది. దీనికి అనుగుణంగానే కాలేజీల ఆదాయ వ్యయాలకు అనుగుణంగా 157 ప్రైవేటు కాలేజీల్లో ఫీజులను ప్రాథమికంగా ఫైనల్ చేసింది. అయితే ముందుగా పంపిన ప్రతిపాదనల్లో భారీగా ఫీజులు పెంచడంపై సర్కారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే ఈ విద్యా సంవత్సరంపాత ఫీజులే ఉంటాయని ఏకంగా ప్రభుత్వం జీఓ రిలీజ్ చేసింది. దీనిపై కొందరు కోర్టుకు పోవడంతో మళ్లీ కొత్త ఫీజుల ప్రతిపాదనలు రెడీ చేసింది. దీంతో టీఎఎస్ఆర్సీ మళ్లీ కాలేజీలతో సమావేశా లు పెట్టి, కాలేజీల ఆదాయవ్యయాలు, అకాడమిక్ అంశాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను ఫైనల్ చేసి ప్రభుత్వానికి పంపింది. కాగా, గత బ్లాక్ పీరియడ్తో పోలిస్తే ఈసారి ఫీజులు స్వల్పంగానే పెరిగే అవకాశం ఉందని, మరీ భారీగా ఉండక పోవచ్చని ఆఫీసర్లు చెప్తున్నారు. దాదాపు నెలన్నర క్రితం కొత్త ఫీజుల కోసం టీఏఎస్ఆర్సీ సర్కారుకు ప్రతిపాదనలు పంపించగా.. ఇప్పటికీ అధికారికం గా జీఓ బయటకు రాలేదు.

**జీఓ వస్తేనే క్లారిటీ..** ఫీజుల ఫైల్ ప్రభుత్వం వద్ద ఉన్నప్పటికీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోడ్ తో జీఓ విడుదలకు బ్రేక్ పడింది. జీఓ జారీ చేసేందుకు అనుమతి ఇవ్వాలని విద్యా శాఖ ఇప్పటికే ఎన్నికల కమిషన్ (ఈసీ) ని కోరినట్టు ప్రచారం జరిగింది. ఆ తర్వాత లోకల్ బాడీ ఎన్నికలు జరిగాయి. దీంతో కొత్త జీఓ రాకపోవడంతో ఈ ఏడాది ఏ ఫీజులు ఉంటాయనే ఆందోళన అటు పేరెంట్స్, ఇటు స్టూడెంట్లలో కొనసాగుతోంది. ఇప్పటికే మేనేజ్ మెంట్లు మాత్రం.. ఫీజులు భారీగా పెరుగుతాయని ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జీఓ రిలీజ్ చేసి, ఈ ఫీజుల గందరగోళానికి తెరదించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర వేడుకల జోష్

## డిసెంబరులో మొత్తంగా రూ.5,102 కోట్ల విక్రయాలు
## 2024 డిసెంబరుతో పోలిస్తే రూ.1,300 కోట్లు అదనం

హైదరాబాద్, : రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కు ఇచ్చింది. రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ. 1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి.

డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి. అర్ధరాత్రి 12గంటల వరకు మద్యం దుకాణాలు, ఒంటి గంట వరకు బార్లు తెరిచి ఉంచేందుకు ఎక్సైజ్‌శాఖ అనుమతి ఇవ్వడంతో అమ్మకాలు మరింత భారీగా నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో తగ్గిన గృహహింస.. పెరిగిన పోక్సో

- **రాచకొండ కమిషనరేట్ పరిధిలో 15.41 శాతం పెరిగిన నేరాలు**
- **విజిబుల్ పోలీసింగ్తో 15 శాతం దొంగతనాలు డౌన్**
- **తగ్గిన సైబర్ నేరాలు, రూ.40 కోట్లు రిఫండ్**
- **వార్షిక నేర నివేదికలో వెల్లడి**



రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈసారి గృహహింస కేసులు తగ్గిగా పోక్సో కేసులు పెరిగాయి. గృహహింస కేసులు నిరుడు 1,222 నమోదు కాగా.. ఈసారి 782 కేసులు రికార్డయ్యాయి. అదే సమయంలో పిల్లలపై వేధింపులు, పోక్సో కేసులు పెరిగాయి. హత్యలు, అత్యాచారాలు స్వల్పంగా తగ్గినప్పటికీ మొత్తంగా చూస్తే గత ఏడాది కన్నా 15.41% కేసులు ఎక్కువ నమోదయ్యాయి. గత ఏడాది మొత్తం 28,626 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 33,040కు పెరిగాయి. 2024తో పోలిస్తే సైబర్ నేరాలు తగ్గాయి. గతేడాది 4,618 సైబర్ కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది 3734 కేసులు రిపోర్ట్ అయ్యాయి. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన సొమ్ములో రూ.40.10 కోట్లు రిఫండ్ చేశారు. ఈ మేరకు రాచకొండ సీపీ సుధీర్ బాబు సోమవారం 2025 వార్షిక నివేదిక విడుదల చేశారు. నాగోల్లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసినకా ర్యక్రమంలో ఎల్బీ నగర్, మహేశ్వరం, యాదాద్రి భువనగిరి డీసీపీలతో కలిసి సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. ఇటీవలే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్, ఉప్పల్ స్టేడియంలో మెస్సీ ఫుట్బాల్, మిస్ వరల్డ్ టూర్లు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన భారీ ఈవెంట్లకు పటిష్ట బందోబస్తు కల్పించామన్నారు. శివారు ప్రాంతాల్లో లా అండ్ ఆర్డర్, నేరాలను నియంత్రించేందుకు రౌడీషీటర్లపైకఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. రౌడీషీటర్లకు ట్రాఫిక్ విధులు అప్పగించి సామాజిక సేవలకు విని యోగించమన్నారు. సైకిల్ ప్యాట్రోలింగ్, సిటీ ఆర్మ్డ్ ఫోర్స్ గస్తీవంటి విజిబుల్ పోలీసింగ్ ద్వారా చోరీలు, ఇళ్లలో దొంగతనాలను 15% తగ్గించ గలిగామన్నారు. కన్విక్షన్ న్ రేట్లో రేట్లో రాష్ట్రంలో మొదటి స్థానం.ఈ ఏడాది 7,658 కేసుల్లో 5647 కేసులకు శిక్షలు పడ్డాయని, 74 శాతం కన్విక్షన్ రేటు పెరిగిందని సీపీ సుధీర్ బాబు తెలిపారు. కోర్టు తీర్పుల్లో మొత్తం 146 కేసుల్లో ఏడాది నుంచి జీవిత ఖైదీలుపడ్డ కేసులు ఉన్నాయన్నారు. అత్యాచారం కేసులు కొంతమేర

తగ్గినప్పటికీ చిన్నారులపై లైంగిక దాడులకు సింబం ధించిన పోక్సో కేసుల సంఖ్య బాగా పెరిగిందని సీపీ సుధీరా బాబు వెల్లడించారు. ఇందుకు కారణం పోక్సో కేసుల్లో బాధితులు, నిందితులు మైనర్లుగా ఉండడమే అన్నారు. ఇందులోనూ అధిక శాతం స్నేహితులు కాగా.. బంధువులు, ఇంటి చుట్టుపక్కన ఉన్న వారు లైంగిక దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు.ఇక మహిళలు, చిన్నారుల భద్రతకు షీ టీమ్స్, విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలు సహా పబ్లిక్ ప్లేసెస్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై సమగ్ర దర్యాప్తు

గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నామని సీపీ తెలిపారు.
ఎన్డీపీఎస్, ఎక్సైజ్ యాక్ట్ కింద ఈ ఏడాది 912 కేసులు నమోదు కాగా.. ఏడీపీఎస్ కేసుల్లో రాష్ట్రానికి చెందిన 495 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన 173 మంది సహా ఎక్సైజ్ కేసుల్లో 689 మందిని అరెస్టు చేశామని వెల్లడించారు. 2090 కిలోల గంజాయి, 34 కిలోల గంజాయి చాక్లెట్లు, 34 కిలోల హ్యాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మొత్తం రూ. 20 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేశామని వెల్లడించారు.

# జనవరి 1 నుంచి నుమాయిష్ ఎగ్జిబిషన్..
# ఈ సారి ప్రత్యేకతలివే..!



దేశంలోనే అతిపెద్ద ఎగ్జిబిషన్‌గా పేరొందిన నుమాయిష్‌కు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. 2026 కొత్త సంవత్సరం పురస్కరించుకుని జనవరి 1 నుంచి నుమాయిష్ ప్రదర్శనలు ప్రారంభిస్తున్నట్లు హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రకటించింది.

వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఎగ్జిబిషన్‌ను నిర్వహి ంచనున్నట్లు తెలిపింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తయారైన వస్తువులు, కళాకృతులు, చిన్న తరహా పరిశ్రమల్లో తయారైన సామాగ్రిని ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తారు. 85వ నాంపల్లి ఎగ్జిబిషన్ ప్రదర్శన ఏర్పాట్లపై నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వివరాలు వెల్లడించారు.

**45 రోజుల పాటు ఎగ్జిబిషన్..** జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు అల్ ఇండియా ఇండ్రస్టియల్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తారు. 45 రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ జరగనుంది. వివిధ రాష్ట్రాల నుంచి సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల వారు స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేత ఈ ఎగ్జిబిషన్ ప్రారంభం కానుంది. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10:30 గంటల వరకు ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఈ ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫీజు 50 రూపాయలుగా కమిటీ నిర్ణయించింది. 5 ఏళ్ల లోపు ఉన్న వారికి మాత్రం ఎటువంటి ఎంట్రీ ఫీజు ఉండదు. ఇక, స్టాల్స్, సేఫ్టీ, సెక్యూరిటీ, ఫైర్ లాంటి విషయాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. 106 మంది సెక్యూరిటీ సిబ్బంది, 360 మంది వాలంటీర్లు, సీసీ టీవీ, మెటల్ డిటెక్టర్ల ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, ఈ ఎగ్జిబిషన్‌లో 1050 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ శాఖల స్టాళ్లు కూడా ఇందులో ఉంటాయి. ఎగ్జిబిషన్ స్టాళ్ల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని కమిటీ స్పష్టం చేసింది. ఇక, ఎగ్జిబిషన్ సొసైటీ మొత్తం 19 విద్యా వ్యవస్థలను నడుపుతోంది. దాదాపు 80 ఏళ్ల క్రితం ప్రారంభమైన హైదరాబాద్ నుమాయిష్ దేశంలోనే అతి పెద్దది. ప్రతి ఏడాది నుమాయిష్‌కు సందర్శకులు పెద్ద ఎత్తున పెరుగుతున్నారు.

# 17 ఏళ్లుగా విడాకుల కేసు.. రూ. 50 లక్షలు భరణం చెల్లించాలని హైకోర్టు ఆదేశం




దాదాపు 17 ఏళ్ల విడాకుల కేసు వివాదంలో తెలంగాణ హైకోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. భర్త నుంచి విడిపోవాలని కోరిన భార్యకు విడాకులు మంజూరు చేస్తూ ఆమెకు శాశ్వత జీవనాధారంగా రూ. 50 లక్షల భరణం ఇవ్వాలని ఆదేశించింది. భర్త వేధింపుల కారణంగా గత 17 ఏళ్లుగా విడాకుల కోసం పోరాడుతున్న మహిళకు తెలంగాణ హైకోర్టు ఉపశమనం ఇచ్చింది. భర్త నుంచి విముక్తి కల్పిస్తూ డైవర్స్ మంజూరు చేసింది. 2002లో ద్రోణంరాజు శ్రీకాంత్ ఫణితో విజయలక్ష్మికి వివాహం జరిగింది. 2003లో వారికి కుమార్తె పుట్టినా.. కుటుంబ కలహాల కారణంగా విడివిడిగా నివసిస్తున్నారు. ఈ క్రమంలో భర్త నుంచి విడాకులు కోరుతూ 2008లో కోర్టు మెట్లెక్కింది. కాగా, ట్రయల్ కోర్టు ఫిబ్రవరి 2015లో వారికి విడాకులు మంజూరు చేయగా, భార్య ఆ ఉత్తర్వుపై అప్పీల్ చేసింది.ప్రస్తుతం విజయలక్ష్మికి 22 ఏళ్ల కూతురు ఉండగా ఎంబీబీఎస్ చదువుతోంది. బిడ్డకు మెరుగైన జీవితాన్ని ఇవ్వడానికి, దాంపత్య జీవితాన్ని గడపడానికి భర్త తనతో చేరాలని భార్య కాంప్రమైజ్ అయి వాదన చేసింది. అయితే ఇరువర్గాలు ఒకరితో ఒకరు సహకరించుకునే ఉద్దేశ్యం లేదని ఆధారాలు స్పష్టంగా చూపిస్తున్నాయని గమనించిన హైకోర్టు.. వారి పునఃకలయికకు అవకాశం లేదని తేల్చింది. ఈ క్రమంలో విడాకులను నిర్ధారిస్తూ, కుటుంబ కోర్టు కుమార్తెకు శాశ్వత భరణం లేదా భరణం ఇవ్వడంలో విఫలమైందని హైకోర్టు గుర్తించింది.

భరణం కేసులు, ఆస్తి వివాదాలతో సహా అన్ని బకాయి ఉన్న క్లెయిమ్‌లను పరిష్కరించడానికి, భార్యకు ఒకేసారి భర్త రూ. 50 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ మొత్తాన్ని భర్త మూడు నెలల్లోపు చెల్లించాలని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఆరోగ్యశ్రీ కింద అశ్విన్‌కు క్యాన్సర్ చికిత్స

## హుస్నాబాద్‌కు చెందిన రెండేళ్ల బాలుడు అశ్విన్‌కు క్యాన్సర్




హుస్నాబాద్, : 'బుడి బుడి అడుగుల బుడ్డోడికి పెద్ద కష్టం' శీర్షికన ఈ నెల 28 'ఆంధ్రజ్యోతి దినపత్రిక'లో ప్రచురించిన కథనంపై రాజీవ్ ఆరోగ్య శ్రీ అధికారులు స్పందించారు. క్యాన్సర్ బారిన పడిన బాలుడిని ఆరోగ్య శ్రీ పథకం కింద హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో చేర్పించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గోప్యాతండాకు చెందిన లావుడ్య భూపాల్, కళావతి దంపతుల రెండేళ్ల కుమారుడు అశ్విన్ కు క్యాన్సర్ సోకింది. చికిత్సకు రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఆ తల్లిదండ్రులు నిస్సహాయతతో కన్నీరుమున్నీరయ్యారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ సిద్దిపేట జిల్లా మేనేజర్ విజయ్ భాస్కర్, టీమ్ లీడర్ నవీన్ కుమార్, ఆరోగ్య మిత్ర రమేశ్‌లు స్పందించి బాలుడిని లక్డీకాపూల్‌లోని ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రికి తరలించారు. అశ్విన్ ప్రస్తుతం ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాడని, పూర్తి చికిత్స ఆరోగ్య శ్రీ కింద చేయిస్తామని ఆరోగ్య శ్రీ అధికారులు తెలిపారు.

# తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మార్పు?.. మీనాక్షి స్థానంలో మాజీ సీఎం!



తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి భారీ మార్పులు జరగబోతున్నాయా? ప్రస్తుతం రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్‌ను మార్చి.. ఆ స్థానంలో పార్టీలోని ఉద్దండులను పంపాలని ఏఐసీసీ (AICC) యోచిస్తోందా? అంటే దిల్లీ వర్గాల నుంచి 'అవును' అనే సమాధానం వినిపిస్తోంది. కొత్త ఏడాదిలో జరగబోయే ఏఐసీసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణకు కొత్త బాధ్యుడిని నియమించే అవకాశం ఉంది.

**మార్పునకు గల ప్రధాన కారణాలు**

ఈ ఏడాది ఫిబ్రవరిలో బాధ్యతలు చేపట్టిన మీనాక్షి నటరాజన్, పార్టీలో తనదైన ముద్ర వేయాలని ప్రయత్నించినప్పటికీ పలు సవాళ్లు ఆమెను చుట్టుముట్టాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు, పాత కేడర్ మధ్య నెలకొన్న విభేదాలను సర్దుమణిగించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వంలో ఉన్న ముఖ్యనేతలకు, పార్టీ ఇన్‌చార్జికి మధ్య సమన్వయం విషయంలో ప్రొటోకాల్ సమస్యలు తలెత్తుతున్నట్లు సమాచారం. మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించినా.. రాష్ట్ర నేతల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందకపోవడం ఆమె అసంతృప్తికి కారణమైనట్లు తెలుస్తోంది.

**రేసులో ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు** : రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున, ప్రభుత్వం మరియు పార్టీని సమన్వయం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రుల వంటి అనుభవజ్ఞులైన నేతలు అవసరమని హైకమాండ్ భావిస్తోంది. ప్రస్తుతం ముగ్గురు సీనియర్ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ సీఎం అశోక్ గెహ్లాట్‌ను రాజస్థాన్ రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాలకు మళ్లించాలనే ఆలోచనలో హైకమాండ్ ఉంది. అంతేకాకుండా ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ పేరు సైతం ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతం ఆయన పంజాబ్ బాధ్యతల్లో ఉన్నారు. అలాగే ఉత్తరాఖండ్ మాజీ సీఎం హరీశ్ రావత్ అనుభవం కూడా పార్టీకి కలిసి వస్తుందని చర్చ నడుస్తోంది.

**మీనాక్షి నటరాజన్ స్వయంగా తప్పుకోనున్నారా?**

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, నేతల మధ్య కుమ్ములాటల నేపథ్యంలో తానూ ఇక్కడ ఇమడలేనని, తనను ఇతర బాధ్యతలకు మార్చాలని మీనాక్షి స్వయంగా దిల్లీ పెద్దలను కోరినట్లు సమాచారం. ఆమెను మహారాష్ట్ర ఇన్‌చార్జిగా పంపే అవకాశాలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని తిరుగులేని శక్తిగా మార్చాలంటే, క్షేత్రస్థాయి నుంచి పార్టీపై పట్టు ఉన్న గెహ్లాట్ లేదా బఘేల్ వంటి నేతలే సరైన వ్యూహకర్తలని అధిష్ఠానం విశ్వసిస్తోంది. కొత్త ఏడాదిలో ఈ మార్పుపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# రానూపోనూ టికెట్లు బుక్ చేస్తే 10శాతం రాయితీ

## ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ సంక్రాంతి ఆఫర్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ) ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో ఇతర ప్రాంతాలకు టికెట్ బుక్ చేసుకునే సమయంలో తిరుగు ప్రయాణ టికెట్ కూడా బుక్ చేసుకుంటే 10శాతం రాయితీ ప్రకటించింది. ప్రయాణికుల్ని ఆర్టీసీవైపు ఆకర్షించేందుకు ఇప్పటికే పలు మార్గాల్లో టికెట్ ధరలు, ఈవీ బస్సుల్లో రాయితీ ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా పండగవేళ తిరుగు ప్రయాణం



టికెట్ బుక్ చేసుకుంటే రాయితీ అందుబాటులోకి తెచ్చింది.

# సబ్‌మెరైన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాహస ప్రయాణం..



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. సబ్‌మెరైన్‌లో సాహస ప్రయాణం చేశారు. గతంలో రఫేల్ యుద్ధ విమానంలో గగనవిహారం చేసిన ఆమె, ఈసారి సముద్రపు లోతులను చూశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్నాటకలోని కార్వార్ నేవీ బేస్‌కి వెళ్లి అక్కడి నుంచి %।శ్రీఐ% వాఘ్‌షీర్‌లో ప్రయాణించారు.దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. సబ్‌మెరైన్‌లో సాహస ప్రయాణం చేశారు. గతంలో రఫేల్ యుద్ధ విమానంలో గగనవిహారం చేసిన ఆమె, ఈసారి సముద్రపు లోతులను చూశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్నాటకలోని కార్వార్ నేవీ బేస్‌కి వెళ్లి అక్కడి నుంచి INS వాఘ్‌షీర్‌లో ప్రయాణించారు. రాష్ట్రపతి వెంట చీఫ్ ఆఫ్ నేవీ స్టాఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి కూడా ఉన్నారు. ఈ కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. జలాంతర్గామిలో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగా ముర్ము నిలిచారు. గతంలో అబ్దుల్ కలాం సబ్‌మెరైన్‌లో ప్రయాణిస్తే.. ఇప్పుడు ముర్ము INS వాఘ్‌షీర్‌లో పయనించారు.రెండు నెలల క్రితం కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇలాంటి సాహసమే చేశారు. రఫేల్ యుద్ధ విమానంలో ఆమె గగన విహారం చేశారు. హర్యానాలోని అంబాలా వైమానిక స్థావరం నుంచి రఫేల్ ఫైటర్ జెట్‌లో రాష్ట్రపతి ప్రయాణించారు. దీనికి సంబంధించిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఇక, 2023 మే 8న ద్రౌపదీ ముర్ము అసోంలోని తేజ్‌పూర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి సుఖోయ్-30 MKI యుద్ధ విమానంలో విహరించారు.ఈ ప్రయాణం చేసిన రెండో మహిళా రాష్ట్రపతిగా ఆమె గుర్తింపు సాధించారు. అంతకుముందు 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఇదే ఫైటర్‌జెట్‌లో గగనయానం చేశారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా 2006లో పుణె వాయుసేన స్థావరం నుంచి సుఖోయ్-30 యుద్ధ విమానంలో విహరించారు. అటు ఫైటర్ జెట్‌లో గగనతలంలో సాహస ప్రయాణం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఈసారి సబ్‌మెరైన్‌లో సాహసయాత్ర చేశారు.

# తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడిగా సురేష్ బాబు



తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు ఎన్నికయ్యారు. టీఎఫ్‌సీసీ 2025-27 కాలానికి సంబంధించి కార్యవర్గ ఎన్నికలు డిసెంబర్ 28న జరిగాయి. మొత్తం 3,355 మంది సభ్యులున్న ఫిలిం ఛాంబర్లో 1417 మంది నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు, స్టూడియో రంగాల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మన ప్యానెల్, ప్రోగ్రెసివ్ ప్యానెల్ మధ్య జరిగిన ఈ పోటీలో ప్రోగ్రెసివ్ ప్యానెల్ విజయాన్ని అందుకుంది. 48 మంది కార్యవర్గానికి ప్రోగ్రెసివ్ ప్యానెల్లో 31, మన ప్యానెల్లో 17 మంది గెలుపొందారు. ప్రోగ్రెసివ్ ప్యానెల్ మద్దతుతో సురేష్ బాబు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్గా సూర్యదేవర నాగవంశీ, ఛాంబర్ ఛాంబర్ సెక్రటరీగా అశోక్ కుమార్, ట్రెజరర్గా ముత్యాల రామదాసు,ట్రెజరర్గా ముత్యాల రామదాసు ఎంపికయ్యారు. చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రోగ్రెసివ్ ప్యానెల్ కృషి చేస్తుందని నిర్మాతలు సురేష్ బాబు, నాగవంశీ, దామోదర ప్రసాద్, వై రవి శంకర్, రవి కిషోర్ అన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్‌కు గుడ్ న్యూస్..
# జనవరి 1 నుంచి రోడ్ల పైకి మరో 300 బస్సులు



గ్రేటర్లో జనవరి నుంచి మార్చి వరకు దశల వారీగా 300 కొత్త బస్సులను ప్రవేశ పెడతామని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. ఇటీవల ఆర్టీసీ ఒక సర్వే నిర్వహించింది. అందులో మహాలక్ష్మి స్కీమ్ అమలు తర్వాత ఆక్యుపెన్సీ రేషియో105 శాతం పెరిగినట్టు తేలింది.అలాగే, అదనపు బస్సుల అవసరం ఉందని గుర్తించింది. ఇప్పటికే 25 బపోల ద్వారా రోజుకు 3,200 బస్సులను నడుపుతున్న ఆర్టీసీ 5.5 లక్షల మందిని తమ గమ్యస్థానాలకు చేరుస్తోంది. ఇప్పుడు నడుపుతున్న బస్సుల్లో 550 ఎలక్ట్రిక్ బస్సులు, మరో 275 మెట్రో డీలక్స్ బస్సులున్నాయి.తాజాగా రాణిగంజ్పో పరిధిలో 65 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. అలాగే జనవరి నుంచి 150 మెట్రో డీలక్స్ బస్సులు, మహాలక్ష్మి పథకంలో భాగంగా మరో 150 మెట్రో ఎక్స్ ప్రెస్బస్సులను ప్రవేశ పెడుతున్నట్టు అధికారులు తెలిపారు. 'హైదరాబాద్ కనెక్ట్' పేరుతో ప్రత్యేకంగా కొత్త కాలనీలతో పాటు ఇప్పటి వరకూ బస్సు సౌకర్యం లేని ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో బస్సులను నడిపేందుకు ప్రణాళిక రూపొందించింది.

రాష్ట్రానికి పీఎం-ఈబస్ సేవ పథకం కింద 300 విద్యుత్ బస్సులను కేంద్ర పట్టణ, గృహనిర్మాణ మంత్రిత్వశాఖ కేటాయించిందని ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) తెలిపింది.

# కల్వకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా
## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో పార్టీ జెండా ఎగుర వేసి కాంగ్రెస్కల్వకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో పార్టీ జెండా ఎగుర వేసి కాంగ్రెస్పార్టీ జెండా ఎగుర వేసి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.అనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీలో రూ.6.5 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో బాలాజీ సింగ్, ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, ఏఈ షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు గ్రౌండ్స్ ఆఫ్ అరెస్ట్

## ఇకపై పోలీసులు ఎవర్ని అరెస్టు చేసిన.....
## లికిత పూర్వకంగా కారణం తెలపాల్సిందే..! సుప్రీంకోర్టు సంచలన తీర్పు




అరెస్టు అయిన నిందితుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించే దిశగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలనాత్మక తీర్పును వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీవ్ లతో కూడిన ధర్మాసనం.. ఎలాంటి నేరం కింద అరెస్టు చేసినా సరే, ఎలాంటి మినహాయింపులు లేకుండా అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా, నిందితుడికి అర్థమయ్యే భాషలోనే తెలియజేయాలని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని అధికరణం 22(1) ప్రకారం.. అరెస్టు చేసిన వ్యక్తికి అరెస్టు కారణాలు సాధ్యమైనంత త్వరగా తెలియజేయాలనే అంశాన్ని ఈ తీర్పు బలంగా సమర్థించింది. జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ 52 పేజీల తీర్పులో.. “ఇది ఏదో లాంఛనప్రాయంగా పాటించాల్సిన విధానం కాదు. ఇది పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక రక్షణ” అని స్పష్టం చేశారు. ముఖ్యంగా తనను ఎందుకు అరెస్టు చేశారో, తనపై మోపిన నేరారోపణల స్వభావం ఏమిటో నిందితుడికి తెలియాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ జ్ఞానం మాత్రమే నిందితుడు న్యాయ సహాయం కోసం ప్రయత్నించడానికి, తనపై వచ్చిన ఆరోపణలకు తగిన విధంగా ప్రతిస్పందించడానికి వీలు కల్పిస్తుంది.

**రిమాండ్ కు 2 గంటల ముందు గడువు :** సాధారణంగా అరెస్టు సమయంలోనే లిఖితపూర్వక కారణాలు ఇవ్వడం తప్పనిసరి. అయితే ప్రత్యేక పరిస్థితుల కారణంగా అరెస్టు సమయంలో కారణాలు తెలియజేయడం సాధ్యం కాకపోతే.. వాటిని రిమాండ్ కోసం న్యాయమూర్తి ఎదుట నిందితుడిని హాజరు పరచడానికి కనీసం రెండు గంటల ముందుగానైనా లిఖిత పూర్వకంగా అందజేయాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ గడువును పాటించడంలో విఫలం అయితే.. ఆ అరెస్టును, నిందితుడి రిమాండ్ ను చట్ట విరుద్ధ చర్యగా పరిగణించే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఈ తీర్పు ముంబయిలో 2024లో జరిగిన బీఎండబ్ల్యూ హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు మిహిర్ రాజేశ్ షా దాఖలు చేసిన అప్పీలు పై వెలువడింది. తన అరెస్టుకు గల కారణాలను రాతపూర్వకంగా ఇవ్వలేదనే కారణం పై షా తన అరెస్టు చట్ట బద్ధతను సవాలు చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ చారిత్రక తీర్పు అమలు కోసం, దీని ప్రతులను అన్ని హైకోర్టు ల రిజిస్ట్రార్ జనరళ్ల కు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీ ని ధర్మాసనం ఆదేశించింది.

# డాక్టర్లూ.. మీ రాత మార్చుకోండి!

- **మందుల చీటీలు అర్థమయ్యేలా క్యాపిటల్ లెటర్స్ లోనే రాయాలి**
- **మెడికల్ కాలేజీలు, ఇన్స్టిట్యూషన్లకు ఎన్ఎంసీ సీరియస్ ఆర్డర్స్**
- **పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పుతో కేంద్రం కీలక నిర్ణయం**



డాక్టర్ రాసిన మందుల చీటీ ఆ దేవుడికి.. మెడికల్ షాపోడికి తప్ప ఎవరికీ అర్థం కాదు..అనే నానుడికి ఇక చెక్ పడనున్నది. డాక్టర్ల చేతి రాత పై ఎప్పటి నుంచో ఉన్న జోకు లకు, రోగుల పాట్ల కు ముగింపు పలుకుతూ నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) సంచలన నిర్ణయం తీసుకున్నది. ఇకపై డాక్టర్లు మెడికల్ ప్రిస్క్రిప్షన్లను స్పష్టంగా, చద వడానికి వీలుగా, సాధ్యమైనంత వరకు క్యాపిటల్ లెటర్స్ లోనే రాయాలని ఆదేశించింది. అంతేకాదు... ఈ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా ప్రతి మెడికల్ కాలేజీ లోనూ ఒక ప్రత్యేక కమిటీ వేయాలని ఆదేశించింది. ఇటీవల పంజాబ్, హర్యానా హైకోర్టు యోగేష్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా కేసులో కీలక తీర్పుని చ్చింది. మందుల చీటీలు స్పష్టంగా లేకపోవడంతో రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, స్పష్టమైన ప్రిస్క్రిప్షన్ పొందడం రాజ్యాంగంలోని ఆర్టి కల్ 21 ప్రకారం ప్రజల ప్రాథమిక హక్కు అని కోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు ఆదేశాలతో ఎన్ఎంసీ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు (పీజీఎంఈ బీ) దేశంలోని అన్ని మెడికల్ కాలేజీలు, మెడికల్ ఇన్ స్టిట్యూట్లకు సోమవారం సర్క్యులర్ జారీ చేసింది.

**పర్యవేక్షణకు సబ్ కమిటీ** : డాక్టర్లు రాసే చీటీలను మానిటర్ చేయడానికి ప్రతి హాస్పిటల్, కాలేజీలోని 'డ్రగ్స్ అండ్ థెరపిటిక్స్ కమిటీ' (డీటీసీ) కింద ఒక సబ్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఎన్ఎంసీ ఆదేశించింది. ఈకమిటీ హాస్పిటల్ డాక్టర్లు రాసే మందుల చీటీలను రెగ్యులర్గా తనిఖీ చేస్తుంది. రూల్స్ ప్రకారం జనరిక్ పేర్లు రాస్తున్నారా? లేదా? రాత అర్థమవుతుందా? అనేది గమనిస్తుంది. ఈ వివరాలన్నింటినీ రికార్డు చేసి. ఎన్ఎంసీ అడిగినప్పుడు సమర్పిస్తుంది. ఎన్ఎంసీ కేవలం ఆదేశాలతో సరిపెట్టకుండా.... సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు ప్లాన్ చేసింది. ఇకపై మెడికల్ స్టూడెంట్స్ కు కరిక్యులమ్ లో 'మెడికల్ ప్రిస్క్రిప్షన్లలో స్పష్టమైన చేతిరాత ఆవశ్యకత' అనే అంశాన్ని చేర్చాలని నిర్ణయించింది.

**క్యాపిటల్ లెటర్స్ మస్ట్..** ప్రస్తుతం డాక్టర్లు మెడికల్ ప్రిస్క్రిప్షను తమకు ఇష్టం వచ్చినట్లు రాస్తున్నారు. డాక్టర్లు ఇలా అర్థం కాకుండా రాయడం రూల్స్ కు విరుద్ధం. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రెగ్యులేషన్స్ 2002 ప్రకారం.. ప్రతి డాక్టర్ మందులను జనరిక్ పేర్లతోనే రాయాలి. అది కూడా స్పష్టంగా

# తెలంగాణ పోలీస్ శాఖలో భారీ మార్పులు.. మూడు కమిషనరేట్ల పరిధిలో కొత్త జోన్లు ఇవే..

తెలంగాణ పోలీస్ శాఖలో కీలక మార్పులు జరిగాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని మూడు కమిషనరేట్లను 12 జోన్లుగా పునర్విభజించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధి విస్తరించగా, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనూ కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. అసలు ఏమేమి మార్పులు జరిగాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం..ఇటీవల జరిగిన జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో మూడు కమిషనరేట్‌లలో మార్పులు చేశారు. మొత్తం మూడు కమీషనరేట్‌లను 12 జోన్లుగా విభజించారు.

అందులో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆరు జోన్లు, రాచకొండ పరిధిలో మూడు జోన్లు, సైబరాబాద్ పరిధిలో మూడు జోన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న శంషాబాద్ రాజేంద్రనగర్ జోన్లు ఇకపై హైదరాబాద్ కమిషనరేట్‌లో భాగం కానుంది. ఇప్పటివరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లాలో పోలీస్ జిల్లా ఎస్పీగా మార్చారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు అధికారులు చెబుతున్నా.రు షాద్‌నగర్ చేవెళ్ల మహేశ్వరం జోన్‌ను కలుపుతూ నూతన కమిషనరేట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**హైదరాబాద్ కమిషనరేట్‌లో..** : పోలీస్ కమిషనరేట్ల మార్పులో భాగంగా శంషాబాద్ జోన్ కొత్తగా హైదరాబాద్ కమీషనరేట్ పరిధిలో కలిపారు. దీంతోపాటు రాజేంద్రనగర్ జోన్ కూడా ఈ కమిషనరేట్లో కలిపారు. దీంతో గోల్కొండ జోన్, చార్మినార్ జోన్ ఖైరతాబాద్ జోన్, రాజేంద్రనగర్ జోన్, సికింద్రాబాద్ జోన్, శంషాబాద్ జోన్లు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్నాయి. ఇప్పటివరకు ఉన్న ప్రధాన నాలుగు జో తో కలిపి మరో రెండు జోన్లు పెరగడంతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధి మరింత పెరగనుంది.

**సైబరాబాద్ కమిషనరేట్‌లో..** మరోవైపు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో కూడా భారీగా మార్పులు జరిగాయి. ఈ కమిషనరేట్ పరిధిలో శేర్లింగంపల్లి కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లు ఉండగా మొయినాబాద్ నుంచి పటాన్‌చెరు వరకు షేర్ లింగంపల్లి జోన్‌లో కలిపారు. మాదాపూర్‌లో కూకట్‌పల్లి జోన్లో కలిపారు. కుత్బుల్లాపూర్ యధాతథంగా ఉంది.

ఇక రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎల్బీనగర్ మల్కాజ్‌గిరి ఉప్పల్ జోన్‌లు ఉన్నాయి. ఇంతకుముందు ఈ కమిషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి జిల్లా ప్రాంతాలను యాదాద్రి జిల్లా ఎస్పీ పరిధిలోకి మార్చారు. మరోవైపు మహేశ్వరం జోన్ షాద్ నగర్ చేవెళ్ల జోన్లను కలుపుతూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌గా ఏర్పాటు చేసినందుకు కసరత్తు జరుగుతుంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- **పెండింగ్ బిల్లులకు 713 కోట్లు విడుదల**
- **డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారుల చర్యలు**
- **గ్రాట్యుటీ, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, సరెండర్ లీవ్స్‌కు సంబంధించిన బిల్లులు క్లియర్**

హైదరాబాద్, : రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించి రూ.713 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థికశాఖ అధికారులు బుధవారం ఈ బిల్లులను క్లియర్ చేశారు. ఉద్యోగులకు సంబంధించి ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున బిల్లులను క్లియర్ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. జూన్ నెలాఖరులో రూ.183కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం.. ఆగస్టు నుంచి ప్రతి నెలా కనిష్ఠంగా రూ.700కోట్ల మేర నిధులను విడుదల చేస్తూ వస్తోంది. అందులో భాగంగానే డిసెంబరులో రూ.713కోట్లను విడుదలచేసింది. ఉద్యోగుల గ్రాట్యు టీ, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, సరెండర్ లీవ్స్‌కు సంబంధించిన బిల్లులు క్లియర్ అయిన వాటిలో ఉన్నాయి.

# రవీంద్ర భారతిలో ఆటా సందడి.. తెలుగు మూలాలను మర్చిపోవద్దన్న గవర్నర్..




రవీంద్ర భారతిలో ఆటా సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రవాస తెలుగు సంఘమైన ఆట పాత్రను కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు సంస్కృతి, భాషా పరిరక్షణలో ఆటా విశేష కృషి చేస్తోందన్నారు. తెలుగు మూలాలను మర్చిపోవద్దని పిలుపునిచ్చారు.

తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయడంలో ప్రవాస తెలుగు సంఘాల పాత్ర వెలకట్టలేనిదని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశంసించారు. డిసెంబర్ 27న రవీంద్ర భారతి వేదికగా జరిగిన అమెరికా తెలుగు సంఘం సెలబ్రేషన్స్ – 2025 గ్రాండ్ ఫినాలే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడున్నా తమ మూలాలను, మాతృభాషను మర్చిపోవద్దని గవర్నర్ పిలుపునిచ్చారు. విదేశాల్లో స్థిరపడినా భారతీయ వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఆటా చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలుగు సినీ పరిశ్రమకు దశాబ్దాల కాలం పాటు అద్భుతమైన చిత్రాలను అందించిన ప్రముఖ దర్శక దిగ్గజం ఎ.కోదండరాంరెడ్డిని ఆటా జీవన సాఫల్య పురస్కారంతో గవర్నర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్.రామచంద్రరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు పటేల్ రమేశ్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొని ఆటా సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా నాయకత్వంలో జరిగిన ఈ గ్రాండ్ ఫినాలేలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి 'ఎక్సలెన్స్ అవార్డులు' అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు, శాస్త్రీయ నృత్యాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి.అమెరికా తెలుగు సంఘం అనేది 1990లో స్థాపించారు. దీని ప్రధాన ఉద్దేశం ఉత్తర అమెరికాలో నివసిస్తున్న తెలుగు వారిని ఏకం చేయడం, తెలుగు సంస్కృతిని ప్రోత్సహించడం. కేవలం సాంస్కృతిక వేడుకలే కాకుండా ఆటా ద్వారా తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధిలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. అమెరికాలో పుట్టి పెరుగుతున్న తెలుగు పిల్లల కోసం తెలుగు బడి వంటి కార్యక్రమాల ద్వారా భాషా పరిరక్షణకు ఆటా పెద్దపీట వేస్తోంది. ప్రతి రెండు ఏళ్లకొకసారి అమెరికాలో నిర్వహించే ఆటా కన్వెన్షన్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి దృష్టిని ఆకర్షిస్తుంది.

# సామాన్యులకు గుడ్ న్యూస్: త్వరలో తగ్గనున్న కరెంట్ బిల్లులు.. 2026 నుండి కొత్త ధరలు!




భారతదేశంలో సామాన్య ప్రజలకు త్వరలోనే కరెంట్ బిల్లుల భారం తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (CERC) విద్యుత్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజీలు వసూలు చేసే చార్జెస్ సమీక్షిస్తోంది. ప్రస్తుతం మన దేశంలో వేర్వేరు విద్యుత్ ఎక్స్ఛేంజీలలో కరెంట్ ధరలు వేర్వేరుగా ఉన్నాయి. కానీ జనవరి 2026 నుండి అమల్లోకి రానున్న 'మార్కెట్ కప్లింగ్' విధానం ద్వారా అన్ని ఎక్స్ఛేంజీలలో బిడ్లను కలిపి ఒకే ధరను నిర్ణయిస్తారు. దీనివల్ల కరెంట్ ధరలు ఒకే విధంగా ఉండటమే కాకుండా కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. కరెంట్ ట్రేడింగ్ సమయంలో వసూలు ట్రామ్ జాక్షన్ (Transaction Fees) తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రస్తుతం యూనిట్కు 2 పైసలుగా ఉన్న ఈ ఫీజును 1.5 పైసలకు లేదా 1.25 పైసలకు తగ్గించేలా సమీక్ష జరుగుతోంది. దీని ద్వారా కోట్ల యూనిట్ల వ్యాపారం జరిగేటప్పుడు భారీ మొత్తంలో ఆదా అవుతుంది. దీని వల్ల విద్యుత్ వినియోగదారులకు కలిగే ప్రయోజనం ఏంటంటే విద్యుత్ పంపిణీ సంస్థలు (Discoms) తక్కువ ధరకే విద్యుత్తును కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. కంపెనీలకు ఖర్చు తగ్గితే ఆ ప్రయోజనం నేరుగా సామాన్య వినియోగదారులకు చేరుతుంది. అంటే మీ ప్రతినెల కరెంట్ బిల్లు తగ్గుతుంది. ఇంకా ధరలు అందరికీ అందుబాటులో ఉండటం వల్ల విద్యుత్ సప్లయ్ లో నాణ్యత పెరుగుతుంది. గత పదేళ్లలో భారతదేశంలో విద్యుత్ వ్యాపారం 16 రెట్లు పెరిగింది. 2023-24 నాటికి 120 బిలియన్ యూనిట్లను దాటింది. ఇంత పెద్ద మార్కెట్లో పారదర్శకత తీసుకురావడం వల్ల భారీ పరిశ్రమలకే కాకుండా సామాన్య ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ 'వన్ నేషన్ - వన్ ప్రైస్' లాంటి సంస్కరణలు కరెంట్ కష్టాలను తగ్గించడమే కాకుండా ప్రజల జేబుపై భారాన్ని కూడా తగ్గిస్తాయి.


# నిజామాబాద్ సెంట్రల్ జైలులో గంజాయి గుప్పు

హైదరాబాద్, : అత్యంత కట్టుదిట్టమైన నిఘా ఉండే నిజామాబాద్ కేంద్ర కారాగారంలో గంజాయి గుప్పు మంది. జైలు గోడలు దాటి గంజాయి, సిగరెట్లు, ఇతర నిషేధిత పదార్థాలు లోపల ఉన్న ఖైదీల చేతికి అందాయి.

నిషేధిత పదార్థాలు జైల్లోకి ఎలా వచ్చాయనేది విచారించాల్సిన జైలు అధికారులు.. వాటిని ఉపయోగించారన్న కారణంతో ఇద్దరు ఖైదీలను విచక్షణారహితంగా కొట్టారు. ఒకరికి పక్కటెముకలు, మరొకరికి కాలు విరగడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇదే జైలులో గత వారం ఇద్దరు ఖైదీలతో అధికారులు జైలు ఆవరణను పరిశుభ్రం చేయించారు. వారికి ఒక ప్యాకెట్ దొరకగా అందులో కొంత గంజాయి, సిగరెట్లు, ఇతర నిషేధిత పదార్థాలు లభించాయి. గుట్టు చప్పుడు కాకుండా ఆ ఇద్దరు ఖైదీలు వాటిని ఉపయోగించారు. ఖైదీలు గంజాయి తాగారన్న విషయం రెండు రోజుల తర్వాత బయటకు రావడంతో జైలు అధికారులు వారిని విచక్షణారహితంగా కొట్టారు. ఓ ఖైదీకి పక్కటెముకలు, మరో ఖైదీకి కాలు విరిగింది. కేసు విచారణ సందర్భంగా ఇద్దరు ఖైదీలను న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా తమపై జైలు అధికారులు చేసిన దాడి చేసిన విషయాన్ని, గాయాలను వారు న్యాయమూర్తికి విన్నవించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా న్యాయమూర్తి ఆదేశించారు. అయితే, తిరిగి అదే జైలుకు పంపితే అధికారులు ఇబ్బందిపెడతారని, ఆ జైలుకు వెళ్లబోమని ఖైదీలు వేడుకోవడంతో వారిని మరో జైలుకు తరలించారు. ఇంత జరిగినా జైలు అధికారులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా దాచడం మరో కొసమెరుపు. ఆలస్యంగా తెలుసుకున్న ఉన్నతాధికారులు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు.

# ప్రభుత్వ ఉద్యోగుల రోదన వినండి

- రెండేండ్లయినా పీఆర్సీ ఇవ్వలేదు
- ఉద్యోగులకు 6 డీఏలు పెండింగ్
- ఈహెచ్ఎస్ అమలు ఆచూకీ లేదు
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురుచూపు
- పోలీసులకు డీఏలు, సరెండర్స్ పెండింగ్
- ఆరోగ్య భద్రత లక్షకు కుదించారు: హరీశ్ రావు



ప్రభుత్వ ఉద్యోగులకు మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వారి అరణ్య రోదన వినాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు హితవు చెప్పారు. డిసెంబర్ 29 న ఆయన అసెంబ్లీలో జీరో అవర్లో ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసుల సమస్యలపై మాట్లాడారు. 'ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి రథచక్రాల్లాంటి వారు. వాళ్లు సంతోషంగా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రజలకు సజావుగా చేరే అవకాశం ఉంటుంది. అటువంటి ఉద్యోగులు ప్రస్తుతం తీవ్ర మనోవేదనతో ఉన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరు డీఏలు పెండింగ్లో ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చి రెండేండ్ల యినా ఇంత వరకూ పీఆర్సీ ఇవ్వలేదు. తమకు వెంటనే పీఆర్సీ ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు. కాబట్టి, వెంటనే పీఆర్సీ విడుదల చేయాలి. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 43%, 33% పీఆర్సీ ఇచ్చాం' అని హరీశ్రావు పేర్కొన్నారు. ఉద్యోగులకు ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఈహెచ్ఎస్) అమలుకు మేము ఆ రోజు జీవో కూడా ఇచ్చాం. దాన్ని మీరు అమల్లోకి తెస్తామని చెప్పి, మ్యానిఫెస్టోలో పెట్టి కూడా ఈహెచ్ఎస్ స్కీమ్ను అమల్లోకి తేలేదు. దాన్ని కూడా వెంటనే అమల్లోకి తేవాలి. ఉద్యోగుల జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ విడుదల చేయాలి' అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**39 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయారు** : రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక, సకాలంలో వైద్యం అందక చనిపోతున్నారని హరీశ్రావు ఆవేదన వ్యక్తంచేశారు. 39 మంది రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి బెనిఫిట్స్ రాక, వాళ్ల సేవింగ్స్ వారికి ఇవ్వక పోవడం వల్ల వైద్యం కూడా చేయించుకోలేక మరణించారు. బీఆర్ఎస్ హయాంలో 17 వేల మంది రిటైర్ అయితే వారందరికీ మేముసమయానికి డబ్బులు ఇచ్చాం. కానీ, కాంగ్రెస్ హయాంలో నేటికీ అవి విడుదల కావడం లేదు అని హరీశ్రావు పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట నుంచి తాను అసెంబ్లీకి వస్తుంటే ఉదయం రిటైర్డ్ వెటర్నరీ జేడీ డాక్టర్ జగత్కుమార్రెడ్డి తనతో గోడు చెప్పుకున్నారని తెలిపారు. 'ఆ డాక్టర్ అక్టోబర్ 2024లో రిటైర్ అయినా ఇంతవరకు ఒక రూపాయి రాలేదు. అతను హైకోర్టుకు పోయి ఆర్డర్ తెచ్చుకున్నా కూడా పైసల్ రాలేదు. హైకోర్టులో కంటెంప్ట్ వేసినా వాయిదాలు ఆడుగుతూ ప్రభుత్వం వారిని ఇబ్బందులు పెడుతున్నది' అని వాపోయారని హరీశ్ రావు పేర్కొన్నారు. 'రిటైర్డ్ ఉద్యోగులంతా.. తమ పెన్షన్ బెనిఫిట్స్ ఇప్పించాలని కోరుతున్నారు. చావు బతుకుల్లో ఉన్నటువంటి తమను కాపాడాలని వేడుకుంటున్నారు. 30-35 ఏండ్ల పాటు ప్రభుత్వానికి సేవ చేసిన రిటైర్డ్ ఉద్యోగులను ఈ రకంగా వేధించడం ప్రభుత్వానికి తగదు' అని హరీశ్ రావు మండిపడ్డారు.

# కాల్పుల విరమణలో ఎవరి జోక్యం లేదు

## చైనా ప్రకటనపై భారత విదేశాంగ శాఖ స్పష్టం



భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి చైనా మధ్యవర్తిత్వం వహించదన్న ప్రకటనపై భారత విదేశాంగశాఖ స్పందించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంపై ఎవరి జోక్యం లేదని స్పష్టం చేసింది. ఇది రెండు దేశాల డీజీఎంవో ల మధ్య జరిగిన బైలెటరల్ చర్చలలో తీసుకున్న నిర్ణయ మని కుండ బద్దలు కొట్టింది. ఇందులో ఇతర వ్యక్తుల ప్రమేయం లేదని పేర్కొంది. కాగా చైనా విదేశాంగ మంత్రి వాంగు యి ఇరుదేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో తామే కీలక పాత్ర వహించామ ని నిన్న ప్రకటించారు. మరోవైపు ఇటీవలే ఈ కాల్పుల విరమణ ఒప్పందంలో భారతీయ సంతతి వ్యక్తి రికీ గిల్ ప్రముఖ పాత్రవహించా దాని అమెరికా ప్రభుత్వం అయన్ను అవార్డుతో సత్కరించింది.

# యూట్యూబర్ అన్వేష్ పైన కేసు

- **దేవతలపై 'నా అన్వేషణ' వివాదాస్పద వ్యాఖ్యలు**
- **పంజాగుట్ట పీఎస్ సినీ నటి కరాటే కల్యాణి ఫిర్యాదు**
- **దేశద్రోహిగా ప్రకటించాలని హిందూ సంఘాల డిమాండ్**



హైదరాబాద్: యూట్యూబర్ అన్వేష్ పై పం జాగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. దేవీ దేవతలను దూషించినందుకు గానూ సినీనటి, బీజేపీ నాయకురాలు కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అన్వేష్ పై 352,79,299 బీఎన్ఎస్ సెక్షన్ 67 ఐటీ యాక్టప్రకారం కేసు ఫైల్చేశారు. ఇందుకు సంబంధించి పంజాగుట్ట పోలీసులు త్వరలో ఆయనకు నోటీసులు జారీ చేయనున్నారు. ఇక అన్వేష్ వివాదాస్పద కామెంట్స్ పై రాష్ట్రవ్యా ప్తంగా వరుసగా ఫిర్యాదు చేస్తున్నారు. యూ ట్యూబర్ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని ఆరోపిస్తూ ఖమ్మం జిల్లా దానవా యిగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పోలీసు లకు కంప్లైంట్చేశారు. దీనితో 'నా అన్వేషణ'పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీ సేలా ఉన్నాయా అనే అంశంపై విచారణ చే పట్టారు. మరోవైపు విదేశాల్లో ఉన్న అయన్ను భారత దేశానికి రప్పించాలని.. అన్వేషన్ను దేశ ద్రోహిగా ప్రకటించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి.

# రూ:213 కోట్ల, ట్యాక్స్ వసూలు

- 3,994 కేసులు నమోదు, రూ.12.51 కోట్ల పెనాల్టీ
- విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వార్షిక నివేదిక రిలీజ్
- 203 రూట్ చెకింగ్లు, 18,137 వాహనాల తనిఖీ



రాష్ట్రవ్యాప్తంగా 2025 సంవత్సరంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం అక్రమార్కులపై ఉక్కుపాదం మోపింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు నిర్వహించిన ముమ్మర తనిఖీల్లో ఈ విభాగం కళ్లు చెదిరే ఫలితాలను సాధించింది. పన్ను ఎగవేతదారుల ఆట కట్టిస్తూ, ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయాన్ని సమకూర్చడంలో కీలక పాత్ర పోషించింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వార్షిక నివేదికను డీజీ శిఖా గోయల్ వెల్లడించారు.

**రూ.213 కోట్ల పన్ను వసూళ్లు..** 2025 ఏడాదిలో అధికారులు మొత్తం రూ.228.31 కోట్ల పన్ను ఎగవేత ను గుర్తించారు. అత్యంత సమర్థవంతంగా రూ.213.58 కోట్లను వసూలు చేసి ప్రభుత్వానికి జమ చేశారు. విభాగం అప్పగించిన 292 విచారణ లతో పాటు, ఫీల్డ్ యూనిట్లు పాతవి కలిపి మొత్తం 480 విచారణ లను పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. రవాణా, పౌర సరఫరాల విభాగంలో 203 రూట్ తనిఖీల ద్వారా 18,137 వాహనాలను తనిఖీ చేయగా, నిబంధనలు ఉల్లంఘించిన 3,994 వాహనాలపై కేసులు నమోదు చేశారు. వీటి ద్వారా రూ.12.51 కోట్ల జరిమానా వసూలు చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద తనిఖీలు నిర్వహించి రూ.114.95 కోట్ల విలువైన నిత్యావసర వస్తువులను జప్తు చేశారు. ఈ క్రమంలో 53 సెక్షన్ 6ఏ కేసులు, 38 ఐపీసీ కేసులు నమోదయ్యాయి. రైతులను మోస గించే విత్తన మాఫియా, యూరియా పంపిణీలో అక్రమాలు, పత్తి, వరి కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న మోసాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఓవర్ లోడింగ్ వాహనాలపైనా నిరంతర నిఘా ఉంచినట్లు విజిలెన్స్ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు భయం లేకుండా 14432 అనే టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

# చైనా మాంజా అమ్మినా.. వాడినా కఠిన చర్యలు

## ఏసీపీ సుబ్బరామిరెడ్డి



హైదరాబాద్: ప్రాణాంతకంగా మారిన నిషేధిత చైనా మాంజాను తయారు చేసినా, అమ్మకాలు చేసినా, ఎవరైనా వాడినట్లుగా గుర్తించినా ఆయా వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మలక్పేట డివిజన్ ఏసీపీ సుబ్బిరామిరెడ్డి(అఇ్క ఝ్ఖుట్చరుఝజీ ఖ్ఛీఛీఢ) హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చైనా మాంజా(ఇజిజ్బీ ఖ్ఖు) వాడకాన్ని పూర్తిగా నియంత్రించేందుకు ఎన్ ఫోర్స్మెంట్ డ్రైవ్ కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎవరైనా చైనా మాంజాను అమ్ముతున్నట్లుగా గాని, వాడుతున్నట్లుగా గాని గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని ఏసీపీ సూచించారు.

# రవాణాశాఖలో బ్రేకుల్లేని అవినీతి

- ఏసీబీకి పట్టుబడ్డ అధికారులపై శాఖాపరమైన విచారణ ఏదీ?
- అవినీతి కేసుల్లో సస్పెండై.. జైలుకు వెళ్లొచ్చినా తిరిగి దర్జాగా విధుల్లోకి..
- ఆపై కీలక పోస్టింగ్‌లు, పదోన్నతులు
- రవాణా శాఖలో కీలక విభాగాల అధికారుల అక్రమార్జన రోజు లక్షల్లో..
- ప్రైవేటు వ్యక్తులను నియమించుకుని వసూళ్లు.. ఫైళ్లపై 'కోడ్' వేశాకే సంతకం
- రెండేళ్లల్లో 5గురు కమిషనర్ల మార్పుతో కొందరు అధికారుల చేతుల్లో పెత్తనం




హైదరాబాద్, : నిన్న మహబూబ్‌నగర్.. మొన్న ఖమ్మం.. అంతకుముందు వరంగల్, ఇతర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడుల్లో రవాణా శాఖ అధికారులు పట్టుబడుతున్నారు. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నవారు కొందరైతే ప్రైవేటు వ్యక్తుల్ని నియమించుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నవారు మరికొందరు. ఏసీబీ తనిఖీల్లో కళ్లు బైర్లు కమ్మేలా ఆయా అధికారుల అవినీతి సొమ్ము బయటపడుతున్నా ఆ శాఖ ఉన్నతాధికారులు మాత్రం కళ్లు మూసుకుని కనీస విచారణ చేపట్టకపోవడం సందేహాలకు తావిస్తోంది. పైగా వారిని తిరిగి విధుల్లోకి తీసుకుని.. పదోన్నతులు, కీలక స్థానాలు కట్టబెడుతున్నారు. ఏసీబీ కేసులున్నా పదవీ విరమణ తర్వాత పెన్షన్ కూడా నిరాటంకంగా అందుతోంది. ఏదైనా కేసులో అరెస్టైన, ఆరోపణలు ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై శాఖాపరంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. కోర్టులో ఆ కేసు వీగిపోయినా శాఖాపరమైన విచారణలో ఆ ఉద్యోగి తప్పు చేసినట్లు తేలితే చర్యలు తీసుకుంటారు. అన్ని విభాగాల్లో ఇదే పద్ధతి అవలంబిస్తున్నా రవాణా శాఖలో మాత్రం భిన్నమైన పరిస్థితి ఉంది. శాఖాపరమైన విచారణ లేకపోగా అవినీతి కేసులో జైలుకెళ్లిన అధికారి కొద్ది నెలల్లోనే తిరిగి కీలక పోస్టింగు సంపాదించుకుంటున్నారు. తమను ఎవరూ ఏం చేయలేరన్నట్లు మరింత అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రస్తుతం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ)గా పనిచేస్తున్న అధికారి అసిస్టెంట్ ఎంవీఐగా ఉన్నప్పుడు ఏసీబీకి పట్టుబడ్డారు. ఆ తర్వాత ఎలాంటి విచారణ లేకుండా తిరిగి విధుల్లో చేరి ఎంవీఐగా పదోన్నతి పొందారు. సూర్యాపేటలో పనిచేస్తుండగా మరో రెండుసార్లు ఏసీబీ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం కీలకమైన చోట ఎంవీఐగా కొనసాగుతున్నారు. తిరుమలగిరి ఆర్టీవో అవినీతి కేసులో ఏసీబీకి పట్టుబడినా ఎలాంటి విచారణ లేకుండా తిరిగి విధుల్లో చేరారు. అత్యంత కీలకమైన ప్రాంతంలోని ఓ ఎంటీవోపై మూడు ఏసీబీ కేసులు ఉన్నా కనీస విచారణ లేకుండా కొనసాగుతున్నారు. అవినీతి కేసులో పట్టుబడ్డ ఓ క్లర్క్.. శాఖాపరమైన విచారణ లేకుండా తిరిగి విధుల్లో చేరి సీనియర్ క్లర్క్‌గా పొందారు. ఇలా చెప్పుకుంటూపోతే రవాణా శాఖలో పదుల సంఖ్యలో అధికారులు, సిబ్బందిపై అవినీతి ఆరోపణలు ఉన్నా తిరిగి పోస్టింగ్‌లు, పదోన్నతులు పొందుతున్నారు.

**'కోడ్'లతో రోజూ లక్షల్లో సంపాదన!**

రవాణా శాఖలో కీలక విభాగాల్లో పనిచేసేవారు, ప్రత్యేకించి ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ అధికారులు కొందరి అక్రమ సంపాదన రోజుకు లక్షల్లో ఉంటోంది. సాయంత్రం ఆఫీస్ నుంచి ఇంటికి అక్రమార్జనను మూటగట్టుకుని వెళ్తున్నారు. ఇటీవల ఖమ్మం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి అధికారిపై ఏసీబీ కేసు సమయంలో ఈ విషయం బహిర్గతమైంది. ఏసీబీ అధికారులు ఆర్టీవో కార్యాలయంపై దాడికి ముందే ఏజెంట్ల కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. వందల సంఖ్యలో వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్‌సీ కార్డులు, ఆఫీస్ రికార్డులు ఏజెంట్ల వద్ద ఉండటాన్ని

గుర్తించారు. ఫైళ్లు నేరుగా అధికారి వద్దకు కాకుండా అతను నియమించుకున్న ప్రైవేటు వ్యక్తి వద్దకు వెళుతున్నాయి. అక్కడ 'కోడ్' వేసిన తర్వాతే అధికారి టేబుల్‌పైకి వస్తున్నాయి. ప్రతి రోజూ ఏజెంట్ల వద్ద నుంచి సుమారు రూ. 1.50 లక్షలు వసూలు చేసి అధికారికి అప్పగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఒక్క ఖమ్మంలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అదే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.

అనతికాలంలోనే రవాణా శాఖ అధికారులు భారీగా సొమ్ము వెనకేసుకుంటున్నారు. తాజాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పట్టుబడ్డ మహబూబ్‌నగర్ డీటీసీ ఆస్తులు రూ. 200 కోట్లు ఉంటాయని అంచనా. ఆయన బ్యాంకు బ్యాలెన్స్ రూ. 1.37 కోట్లు, కేజీ బంగారం, 31 ఎకరాల వ్యవసాయ భూమి, 10 ఎకరాల వాణిజ్య భూమి, లహరి హోటల్‌లో 50 శాతం వాటా ఉన్నట్లు తేలింది. ఏసీబీ లోతైన విచారణలో బినామీ పేర్లతో కూడబెట్టిన ఆస్తుల వివరాలు బహిర్గతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**రెండేళ్లలో ఐదుగురు కమిషనర్లు** : ఉన్నతాధికారుల అజమాయిషీలోపం కూడా అవినీతి అధికారులకు అవకాశంగా మారింది. రవాణా శాఖలో రెండేళ్లలో ఐదుగురు కమిషనర్లు మారారు. జ్యోతి బుద్ధప్రసాద్, ఇలంబర్తి, సురేంద్ర మోహన్ , రఘునందన్ , తిరిగి ఇప్పుడు ఇలంబర్తి మళ్లీ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఐదుగురిలో సురేంద్ర మోహన్ ఒక్కరే ఎక్కువకాలం కొనసాగారు. రఘునందన్ కేవలం నెలన్నర రోజులు మాత్రమే ఉన్నారు. ఎప్పటికప్పుడు కమిషనర్లు మారుతుండటం, వారికి శాఖపై పూర్తి పట్టులేకపోవడం కూడా అవినీతి అధికారులకు కలిసి వచ్చే అంశంగా మారింది. మరోవైపు కమిషనర్లకు పట్టులేకపోవడంతో కొందరు అధికారుల చేతుల్లోనే అధికారం కేంద్రీకృతమైందనే ఆరోపణలు వస్తున్నాయి. వారి కనుసన్నల్లోనే పోస్టింగ్‌లు, పదోన్నతులు జరుగుతున్నాయని సమాచారం.

# భూత్పూర్, పరిగి, మాల్‌లో బహిరంగ సభలు

## 'పాలమూరు' ప్రాజెక్టుపై బీఆర్‌ఎస్ పోరు బాట



హైదరాబాద్, : పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ముందుకు సాగకపోవడాన్ని నిరసిస్తూ.. ప్రజల మద్దతుతో పోరాటం సాగించేందుకు బీఆర్‌ఎస్ సిద్ధమవుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని భూత్పూర్, వికారాబాద్ జిల్లాలోని పరిగి, నల్లగొండ జిల్లాలోని మాల్‌లో త్వరలో భారీ బహిరంగ సభల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. పాలమూరు ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల మధ్య ఎండగడతామని, ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే మూడు చోట్ల భారీ బహిరంగ సభలను చేపట్టాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత ఒక్కో చోట 10 రోజుల వ్యత్యాసంతో ఈ సభలు నిర్వహించేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. కాగా, బీఆర్‌ఎ?సఎల్పీ ఉప నేతలుగా ఎంపికైన హరీశ్‌రావు, సబిత, మండలి ఉప నేతలుగా ఎంపికైన ఎమ్మెల్సీలు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివా?సరెడ్డి, మండలి విప్‌గా నియమితులైన దేశపతి శ్రీనివాస్ బుధవారం పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ జలదోపిడీకి దారులు వేసిందే బీఆర్ఎస్

- నీటి హక్కుల్లో రాజీ పడింది ఆ పార్టీయే
- రెండేళ్లుగా న్యాయమైన నీటి వాటా కోసం పోరాడుతున్నాం
- కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే పెండింగ్‌లో సాగునీటి ప్రాజెక్టులు: ఉత్తమ్



హైదరాబాద్, : కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ ప్రయోజనాలను బీఆర్ఎస్ ఏపీ తాకట్టుపెట్టిందని, అధికారంలో ఉన్నన్ని రోజులు ఆ రాష్ట్రం కోసం తప్పతెలంగాణ ప్రయోజనాల కోసం చేసిందేమీ లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ఏపీ జలదోపిడీకి దారులు పరిచింది బీఆర్ఎస్ పార్టీ అని ఆక్షేపించారు. నల్లగొండ జిల్లా చండూరు మండలం అంగడిపేటలో మీడియాతో మాట్లాడారు. 2016 సెప్టెంబరులో తొలి అపెక్స్ కౌన్సిల్ (కేంద్ర జలశక్తి శాఖ మంత్రి, తెలుగు రాష్ట్రాల సీఎంల) సమావేశంలో తెలుగు రాష్ట్రాల్లో కృష్ణా జలాలపై ఇరు రాష్ట్రాలు వెయ్యి టీఎంసీలతో ప్రాజెక్టులు కట్టుకుంటున్నాయని, ఏటా గోదావరిలో 3 వేల టీఎంసీల జలాలు వెళుతున్నాయని అప్పటి సీఎం కేసీఆర్ గుర్తు చేశారని ఆక్షేపించారు. ఆ నీటిని వినియోగించుకోవడానికి తెలుగు రాష్ట్రాలు ప్రయత్నం చేయాలని కేసీఆర్ ప్రతిపాదించారని తెలిపారు. ఆ తర్వాత 2018 మార్చి 29వ తేదీన జీవో 230ను జారీ చేసిందన్నారు. గోదావరి జలాలను ప్రకాశం బ్యారేజీకి తరలించి... అక్కడి నుంచి పెద్ద గంజాం కొమ్మనూరు ద్వారా గుండ్ల కమ్మ రిజర్వాయర్‌లో వేయడం.. అక్కడి నుంచి పెన్నా నదికి చెందిన సంగం బ్యారేజీలో వేసే పథకానికి డీపీఆర్ సిద్ధం చేయడానికి ఏపీ జీవో జారీ చేసిందని తెలిపారు.

ఆ తర్వాత గోదావరి జలాలను పెన్నాకు తరలించే తొలిదశకు రూ.6020.15 కోట్లతో 2018 జూన్ 13వ తేదీన జీవోనెం.51ను జారీ చేసిందని, దీనిపై అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏ రోజూ తప్పుపట్టడం కానీ, నిరసన తెలుపడం కానీ చేయలేదని మండిపడ్డారు. గోదావరి -పెన్నా అనుసంధానంలో భాగంగా 2019 జనవరి 1వ తేదీన రూ.2281.29 కోట్లతో ఏపీ ప్యాకేజీ-1కు ఒప్పందం చేసుకుందని, ఇందులో రూ.467.87 కోట్లు, ఆ తర్వాత ప్యాకేజీ-2 కింద 2018 నవంబరు 24న రూ.2655.89 కోట్లతో ఒప్పందం చేసుకుంటే.. రూ.551.54 కోట్ల పనులు ఏపీ చేసిందన్నారు. ఈ రెండు ప్యాకేజీలు పల్నాడు డ్రౌట్ మిటిగేషన్ పథకం కింద చూపించి చేపట్టారన్నారు. నాగార్జునసాగర్ కుడి కాలువ 80కి.మీ వద్ద 73 టీఎంసీల వరద జలాలను తరలించడానికి ఈ పథకాన్ని ప్రతిపాదించారని గుర్తు చేశారు. ఇక 2019 జూన్ 28, ఆగస్టు 2, సెప్టెంబరు 23న ఏపీ సీఎం జగన్‌తో పాటు కేసీఆర్ సమావేశమై.. గోదావరి, కృష్ణా జలాలను పెన్నానదులకు మళ్లించే అంశంపై చర్చలు చేయలేదా? అని నిలదీశారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో పడ్డాయని ఆరోపించారు. పదేళ్ల పాలనలో పాలమూరు, నల్లగొండ జిల్లాల ప్రాజెక్టులపై పూర్తి నిర్లక్ష్య వైఖరి కొనసాగించడంతోనే పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల పనులు పూర్తికాలేదని ఆరోపించారు. ఏపీతో రెండేళ్లుగా న్యాయపరమైన నీటివాటా కోసం తమ ప్రభుత్వం పోరాడుతోందన్నారు.

# యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు

## పాఠశాలల్లో దశల వారీగా కంప్యూటర్ ల్యాబ్స్
## ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి : ఏపీలోని యువతకు నూతన నైపుణ్యాల కోసం త్వరలో క్వాంటం టెక్నాలజీ కోర్సులను కూడా అందించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు టెక్ విద్యార్థులు క్వాంటం, ఏఐ రంగాల్లో అవకాశాలు అంది పుచ్చుకునేలా వారికి శిక్షణ ఇప్పించడంతో పాటు పాఠశాల స్థాయి నుంచే క్వాంటం టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో డిజిటల్ పద్దతుల ద్వారా విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను ఐఐటీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా తయారు చేసిన యాక్షన్ ప్లాన్ ను ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఏపీలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలి. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ప్రైవేట్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకూ క్వాంటం టెక్నాలజీ పట్ల అవగాహన ఉండాలి. 7, 8, 9 తరగతులు చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఇందుకోసం పాఠశాలల్లో దశల వారీగా కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయండి. దీని కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. 2026 జనవరి నెలాఖరులో స్టూడెంట్స్ పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తాం. ఆ సమ్మిట్లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆలోచన కలిగించేందుకు ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఉపకరిస్తాయి. అలాగే క్వాంటంలో స్కిల్స్ అప్ గ్రేడ్ చేసుకోవడం కోసం కేంద్రం చేపడుతున్న నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్ హ్యాన్స్ డ్ లెర్నింగ్ వేదికను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. 2026 జనవరి నెలాఖరులోగా క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాలు కల్పించేలా పాఠ్యాంశాల రూపకల్పన జరగాలి. వివిధ ఐఐటీలు క్వాంటం విషయంలో చేస్తోన్న అధ్యయనాలను కూడా పరిశీలించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఈ సమావేశంలో ట్రూ 5జీ సేవల విస్తరణపై బీఎస్ఎన్ఎల్ అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిగాచీ ఎండీని అరెస్ట్ చేశాం

- **పరారీలో మరో ఐదుగురు నిందితులు**
- **పేలుడు తర్వాత కనిపించకుండా పోయిన 8 మంది కార్మికులు మృతి**
- **దుర్ఘటనకు ఒకరిదే బాధ్యత అని చెప్పలేం**
- **హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం, దర్యాప్తు అధికారులు**



హైదరాబాద్, : దాదాపు 60 మందికి పైగా కార్మికుల ప్రాణాలను బలిగొన్న పాశమైలారం సిగాచీ ఇండస్ట్రీస్ భారీ పేలుడు ఘటనకు సంబంధించి.. ఆ కంపెనీ ఎండీ, సీఈవో అమిత్‌రాజ్ సిన్హాను అరెస్ట్ చేశామని రాష్ట్ర ప్రభుత్వం, దర్యాప్తు అధికారులు హైకోర్టుకు తెలియజేశారు. మరో ఐదుగురు నిందితులు కనిపించకుండాపోయారని.. వారిని సైతం అరెస్ట్ చేస్తామని, పూర్తి వివరాలతో దిగువ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేస్తామని పేర్కొన్నారు. పేలుడు అనంతరం.. కనిపించకుండాపోయిన ఎనిమిది మంది సైతం మృతిచెందినట్లు గుర్తించామని న్యాయస్థానానికి వెల్లడించారు. సిగాచీ పేలుడుపై దర్యాప్తు నత్తనకడన సాగుతోందని.. ఆ దుర్ఘటనలో చనిపోయినవారి కుటుంబాలకు పరిహారం చెల్లించడం లేదని పేర్కొంటూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపల బాబురావు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. సిగాచీ పేలుడుకు సంబంధించి అప్పటివరకూ ఎలాంటి అరెస్టులూ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. పరిశ్రమల విభాగంతోపాటు, ఇతర అన్ని శాఖల బాధ్యత ఎంతో తేల్చాలని ఆదేశాలు జారీచేసింది. బుధవారం ఈ పిటిషన్ మరోసారి.. చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. విచారణకు దర్యాప్తు అధికారుల బృందం సభ్యులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, దర్యాప్తు అధికారుల తరఫున ఏఏజీ తేరా రజినీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ కేసులో 300 మంది సాక్షులను విచారించామని తెలిపారు. చట్టప్రకారం నియంత్రణ సంస్థలు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులందరినీ విచారించినట్లు పేర్కొన్నారు.

దర్యాప్తు దాదాపు పూర్తికావచ్చిందని.. పూర్తి వివరాలతో ట్రయల్ కోర్టు ఎదుట చార్జిషీట్ దాఖలు చేస్తామని తెలిపారు. కనిపించకుండాపోయిన ఎనిమిది మంది కార్మికులు మృతిచెందినట్లు గుర్తించామని.. వారి కుటుంబాలకు కూడా పూర్తి పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ దుర్ఘటనకు ప్రత్యేకంగా ఫలానా వ్యక్తే కారణం అని చెప్పలేమని పేర్కొన్నారు. సిగాచీ పరిశ్రమ తరఫు సీనియర్ న్యాయవాది ఎస్ నిరంజన్ రెడ్డి వాదిస్తూ.. పేలుడులో చనిపోయిన బాధిత కార్మికుల కుటుంబాలకు పరిశ్రమ తరఫున రూ.42 లక్షల చొప్పున చెల్లించామని తెలిపారు. ప్రకటించిన రూ.కోటి పరిహారంలో మిగతా రూ.58 లక్షలను.. చట్టప్రకారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అయితే ఇది ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్‌మెంట్ కాదని స్పష్టం చేశారు. కంపెనీ ఎండీని పోలీసులు అరెస్ట్ చేశారని.. ఈ వ్యాజ్యానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ ప్రభావం ట్రయల్ కోర్టుపై ఉండే అవకాశం ఉందని, కంపెనీ ఎండీకి బెయిల్ వచ్చే అవకాశాలు తగ్గిపోతాయని తెలిపారు. కాబట్టి ఈ వ్యాజ్యం ప్రభావం లేకుండా స్వతంత్రంగా బెయిల్‌పై విచారణ చేపట్టేలా దిగువ కోర్టుకు ఆదేశాలు జారీచేయాలని కోరారు. పరారీలో ఉన్న నిందితుల తరఫున, ఇప్పటికే అరెస్ట్ అయిన ఎండీ తరఫున బెయిల్ పిటిషన్‌లు దాఖలు చేస్తామని తెలిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వసుధా నాగరాజ్ వాదిస్తూ.. సిగాచీ కంపెనీ స్వయంగా ఇస్తానన్న రూ.కోటి పరిహారం పూర్తిగా ఇవ్వలేదని.. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. వాదనలూ విన్న ధర్మాసనం.. దర్యాప్తులో, బాధిత కుటుంబాలకు పరిహారం విషయంలో పురోగతి ఉన్నందున తదుపరి వివరాలు తెలియజేయాలని పేర్కొంటూ విచారణను 29కి వాయిదా వేసింది. పిల్ ప్రొసీడింగ్స్ ప్రభావం ట్రయల్ కోర్టుపై ఉండదని.. కేసులో మెరిట్ ఆధారంగా ట్రయల్ కోర్టు నిర్ణయం తీసుకుంటుందని స్పష్టంచేసింది.

# నకిలీ మందుల మాఫియాపై ఉక్కుపాదం

- 2025లో రాష్ట్రంలోని 28,816చోట్ల ఔషధ నియంత్రణ విభాగం తనిఖీలు
- 27 సంస్థల ఉత్పత్తి అనుమతులు రద్దు
- 217 మందికి శిక్ష.. 140 మందిపై కేసు
- డీసీఏ వార్షిక నివేదికలో వెల్లడి



హైదరాబాద్, : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోన్న నకిలీ మందుల మాఫియాపై తెలంగాణ ఔషధ నియంత్రణ విభాగం(డీసీఏ) 2025లో ఉక్కుపాదం మోపింది. ఆ విభాగం బుధవారం విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా 2025లో 28,816చోట్ల తనిఖీలు చేపట్టి, రూ.139 కోట్ల విలువైన అక్రమ మందులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆరు భారీ నకిలీ మందుల రాకెట్ల గుట్టు రట్టు చేసి.. 5,278 మందిపై చర్యలు తీసుకున్నారు. వారిలో 217 మందికి కోర్టుల్లో శిక్షలు పడ్డాయి. అలాగే.. ఇతర రాష్ట్రాల నుంచి హైదరాబాద్ మీదుగా సాగుతున్న అంతరాష్ట్ర నెట్‌వర్క్‌లను డీసీఏ అధికారులు పట్టుకున్నారు.

డీసీఏ చరిత్రలోనే తొలిసారిగా నకిలీ మందుల కేసుల్లో నలుగురు డీలర్లను అరెస్టు చేసి జైలుకు పంపారు. డీసీఏ ఈ ఏడాది సేకరించిన 4,801 నమూనాలను విశ్లేషించగా, అందులో 84 రకాల మందులు నాణ్యత లేనివి అని తేలింది. దీంతో వాటిని తయారుచేస్తున్నకంపెనీలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. నిబంధనలు ఉల్లఘించిన 34 యూనిట్లకు స్టాప్ ప్రొడక్షన్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే 27 కంపెనీల ప్రొడక్టు లైసెన్స్‌లను, 16 సంస్థల లైసెన్స్‌లను రద్దు చేశారు. 18 రకాల ఔషధాల ఉత్పత్తిని నిలిపివేశారు. 59 సంస్థలకు హెచ్చరిక లేఖలు పంపారు. ఎక్సైజ్ శాఖతో కలిసి జరిపిన దాడుల్లో భారీగా ఆల్ప్రాజోలం ట్యాబ్లెట్స్(1.2 లక్షలు), కోడీన్ సిరప్‌లను పట్టుకున్నారు. బాడీ బిల్డింగ్ పేరుతో జిమ్‌లలో విక్రయిస్తున్న మెఫంటర్‌మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను పెద్దమొత్తంలో సీజ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాపార ప్రకటనలపై కూడా దృష్టి సారించి.. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ కింద అత్యధికంగా 140 కేసులను నమోదు చేశారు. లైసెన్స్‌లు లేకుండా ఔషధాలు విక్రయిస్తున్న 38 దుకాణాలను మూసివేయించారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

రుద్రంగి, : యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసా ధనకు కృషి చేయాలని ఏఎస్పీ రుత్విక్ సాయి అన్నారు. రుద్రంగి మండలం దేగవత్‌తాండా గ్రామంలో ప్రజలు, యువకులతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, గంజాయి, డ్రంకెన్ డ్రైవ్ చట్టాలపైన అవగాహన కల్పిం చారు. అనంతరం యువకులకు వాలీబాల్ కిట్లను అంద జేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రుత్విక్ సాయి మాట్లా డుతూ విజుబుల్ పోలీసింగ్‌లో బాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ ప్రజలకు సైబర్‌నేరాలు, ట్రాఫిక్ నియ మాలు, బెట్టింగ్ యాప్స్ వంటటి అంశాలపై అవగాహ న కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీరోజు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగేల చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వ ర్లు, ఎస్సై శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.